RNI TELTEL/2024/89620


# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 43, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, శుక్రవారం - 15 - మే - 2026 , వెల రూ.5/-










# ఖర్చు తగ్గించుకోవడానికి ఈవీ వాహనాలను ప్రవేశపెట్టాలి

## నల్లగొండ, యాదగిరిగుట్ట మధ్య టెంపుల్ కారిడార్

- పట్టణాభివృద్ధికి 'మెగా' నిర్ణయాలు
- ఖమ్మం, వరంగల్, కరీంనగర్‌కు 'ఔటర్ రింగ్ రోడ్డు'
- మెగా గ్రోత్ కారిడార్‌పై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష
- భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని పట్టణ కేంద్రంగా అభివృద్ధికి బాటలు వేసేలా కీలక నిర్ణయాలు



హైదరాబాద్: ప్రధాన నగరాలు, పట్టణ ప్రాంతాలను వృద్ధి కేంద్రాలుగా మార్చడంలో భాగంగా మెగా గ్రోత్ కారిడార్ ప్రణాళికపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులతో సమీక్షించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని పట్టణ కేంద్రంగా అభివృద్ధికి బాటలు వేసేలా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఖమ్మం, వరంగల్, కరీంనగర్ కార్పొరేషన్లకు ఔటర్ రింగ్ రోడ్డు మిగతా.. 2లో




## స్త్రీ నిధిలో జరుగుతున్న అక్రమాలపై స్పందించాలి మంత్రి సీతక్కకు టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత విజ్ఞప్తి


- స్త్రీనిధిలో అక్రమాలకు కేంద్ర బిందువైన ఎండీపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి
- సంస్థను తన గుప్పెట్లో పెట్టుకోవడానికి ఎక్స్ అఫీషియో ఛైర్మన్ పదవిని కొట్టేయడానికి స్కెచ్ వేశాడని ఆరోపణ

హైదరాబాద్: మంత్రి సీతక్కకు తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక విజ్ఞప్తి చేశారు. ఆమె శాఖలో జరుగుతున్న అక్రమాలపై స్పందించాలని కోరారు. స్త్రీనిధిలో అక్రమాలకు

## ఇంధన పొదుపు... కాన్వాయ్ వదిలేసి బైక్ పై ప్రయాణించిన మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్



మహారాష్ట్ర: మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ గురువారం అందరినీ ఆశ్చర్యపరిచారు. ఆయన తన అధికారిక నివాసం నుంచి విధాన్ భవన్‌కు బైక్‌పై ప్రయాణించారు. ఇంధనాన్ని ఆదా చేయాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు, ఫడ్నవీస్ ఈ విధంగా తన వంతు సందేశాన్ని ప్రజలకు ఇచ్చారు. శాసనమండలి సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యేందుకు, ఫడ్నవీస్ బీజేపీ నేత, మంత్రి ఆశీష్ షెలార్‌తో కలిసి మిగతా.. 2లో




## తెలుగు రాష్ట్రాల్లో.. మూడో దశ 'ఎస్ఐఆర్'కు ఈసీ ప్రకటన

- తెలుగు రాష్ట్రాలతో కలిపి దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్
- ఫేజ్-3 ప్రక్రియ కోసం 3.94 లక్షలకుపైగా బూత్‌స్థాయి అధికారుల్ని నియమించింది
- ఏపీలో జులై 21 నుంచి సెప్టెంబర్ 18 వరకు ఓటర్ల ముసాయిదా జాబితా

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో.. మూడో దశ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)కు ఎన్నికల సంఘం ప్రకటన జారీ చేసింది. మిగతా.. 2లో

## లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణ

### రెండేళ్లలో రూ. 84 వేలకోట్లు!




- రాష్ట్ర చరిత్రలోనే అత్యంత వేగవంతమైన విస్తరణ
- తెలంగాణలో 2016 నుంచి జీవశాస్త్ర రంగం దాదాపు మూడు రెట్లు

## ఏపీలో విస్తరణకు ఉబెర్ రెడీ... చంద్రబాబు, లోకేష్‌తో సంస్థ సీఈవో భేటీ

- విశాఖపట్నంలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను విస్తరించనున్నట్లు వెల్లడి
- ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయిన ఉబెర్ గ్లోబల్ సీఈఓ దారా ఖోస్రోషాహి
- భారత్‌లోని కార్యకలాపాలకు ఏపీని టాలెంట్ హబ్‌గా గుర్తించిన ఉబెర్
- అమరావతి క్వాంటం టెక్నాలజీపై ఆసక్తి.. అధునాతన లాజిస్టిక్స్ కోసం వినియోగం
- టెక్నాలజీ, మొబిలిటీ, ఆవిష్కరణలపై మంత్రి లోకేష్‌తోనూ విస్తృత చర్చలు



అమరావతి: ప్రముఖ రైడ్-హెయిలింగ్ సంస్థ ఉబెర్, ఆంధ్రప్రదేశ్‌లో తమ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు ప్రణాళికలు రచిస్తోంది. మిగతా.. 2లో

# నీట్ పరీక్ష రద్దుపై రేవంత్ రెడ్డి స్పందన

- పేపర్ లీక్ తో నీట్ పరీక్ష రద్దు
- పారదర్శకమైన విచారణ జరపాలన్న రేవంత్ రెడ్డి
- పోటీ పరీక్షలు విద్యార్థుల జీవితాలను నాశనం చేయకూడదని వ్యాఖ్య



హైదరాబాద్: నీట్ యూజీ 2026 పరీక్ష రద్దు, పేపర్ లీక్ అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. దేశవ్యాప్తంగా సుమారు 22.79 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో మిగతా.. 2లో

## టెన్షన్ మధ్యే భారత్‌కు వంటగ్యాస్.. హర్మూజ్ జలసంధిని దాటిన రెండు ఎల్‌పీజీ నౌకలు




అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతల నడుమ భారత్‌కు ఇంధన నౌకలు

హర్మూజ్ జలసంధిని విజయవంతంగా దాటిన రెండు వంటగ్యాస్ నౌకలు

ఒక నౌక గుజరాత్‌లోని కాండ్లాకు.. మరొకటి మంగళూరుకు ప్రయాణం









## ఆ యూనిఫాం కనిపిస్తే ప్రజలకు ధైర్యం: ఎన్డీఆర్ఎఫ్‌పై అమిత్ షా ప్రశంసలు

- ఎన్డీఆర్ఎఫ్‌కు దక్కిన ప్రతిష్ఠాత్మక 'ప్రెసిడెంట్స్ కలర్' పురస్కారం
- ఘజియాబాద్‌లో జరిగిన వేడుకలో పాల్గొన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా
- 20 ఏళ్లలో 140 కోట్ల మంది ప్రజల నమ్మకాన్ని ఎన్డీఆర్ఎఫ్ గెలుచుకుందని ప్రశంస
- ఆపత్కాలంలో ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని చూస్తే ప్రజలకు ధైర్యం వస్తుందని వ్యాఖ్య

# 'నా దేశం - నా బాధ్యత"

## వారంలో ఒక రోజు 'నో వెహికిల్ డే'...

- "నా దేశం - నా బాధ్యత" పేరుతో ఏపీలో పొదుపు చర్యలు ప్రారంభించిన ప్రభుత్వం
- మంత్రులు, ఎమ్మెల్యేలు కాన్వాయ్‌లు, విదేశీ పర్యటనలు తగ్గించుకోవాలని సీఎం ఆదేశం
- బంగారం కొనుగోళ్లు తగ్గించి, స్వదేశీ పర్యాటకాన్ని ప్రోత్సహించాలని ప్రజలకు విజ్ఞప్తి
- రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని, ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టాలని పిలుపు
- ఇది భయపెట్టడానికి కాదు, సంక్షోభాన్ని ఎదుర్కొనే ముందుజాగ్రత్త చర్య అని స్పష్టీకరణ




అమరావవతి: ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు, ఆర్థిక సంక్షోభాల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. "నా దేశం - నా బాధ్యత" అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా భారీ పొదుపు చర్యలకు శ్రీకారం చుట్టింది. ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..

# ఖర్చు తగ్గించుకోవడానికి ఈవీ వాహనాలను ప్రవేశపెట్టాలి

మొదటి పేజీ తరువాయి

ఖమ్మం, వరంగల్, కరీంనగర్ కార్పొరేషన్లకు ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. ఇందుకు అవసరమైన ఎస్టిమేట్లు డిజైన్ చేయాలని సీఎం ఆదేశించారు. రాబోయే ఎయిర్‌పోర్టులను దృష్టిలో ఉంచుకొని రోడ్లు నిర్మించాలన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంలో సాంకేతికతను వినియోగించుకోవాలని సీఎం తెలిపారు. ఎంసీఆర్ హెచ్ఆర్డీ బోధి పెవిలియన్‌లో జరిగిన ఈ సమావేశంలో సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ డాక్టర్ టి.కె.శ్రీదేవి, డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ దేవేందర్‌రెడ్డి, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

**ఈవీలే లీజుకు తీసుకోవాలి..**

ఖర్చు తగ్గించుకోవడానికి ఈవీ వాహనాలను ప్రవేశపెట్టాలని, లీజుకు తీసుకునే వాహనాలు కూడా ఈవీలే ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ప్రతి చోట ప్రత్యామ్నాయ విద్యుత్ ఉత్పత్తి అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీల్లో సోలార్ ఎనర్జీ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని, పట్టణ కేంద్రంగా డెవలప్‌మెంట్ ప్లానింగ్ ఉండాలన్నారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్స్, వేస్ట్ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు అర్బన్ ప్లానింగ్‌లో తప్పనిసరిగా ఉండాలని అధికారులను ఆదేశించారు.

**టెంపుల్ కారిడార్..**

నల్లగొండ, యాదగిరిగుట్ట మధ్య టెంపుల్ కారిడార్ ఏర్పాటు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఆదిలాబాద్, నాగోబా, బాసర, కడెం ప్రాజెక్టులను కలుపుతూ టూరిజం కారిడార్ ఏర్పాటు చేయాలన్నారు. కృష్ణా పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని అలంపూర్ జోగులాంబ ఆలయాన్ని అభివృద్ధి చేయాలని చెప్పారు. మహబూబ్‌నగర్, భూత్పూర్, జడ్చర్లను కలిపి కారిడార్ ఏర్పాటు చేయాలని సూచించారు. కొత్తగూడెం, పాల్వంచ, సుజాతనగర్ కలిపి కారిడార్ ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశించారు. వరంగల్, కరీంనగర్, ఖమ్మం కారిడార్ భవిష్యత్ తెలంగాణకు చాలా కీలకం అని సీఎం అన్నారు. ఎయిర్‌పోర్ట్ రాకతో ఈ ప్రాంతం రూపు రేఖలు మారనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణ

హైదరాబాద్: గత రెండేళ్లలో రూ.84,000 కోట్లకు పైగా పెట్టుబడుల మద్దతుతో, తెలంగాణ జీవ శాస్త్రాల పర్యావరణ వ్యవస్థ సుమారు 145 బిలియన్ డాలర్ల విలువను చేరుకోవడం ద్వారా ఒక చారిత్రాత్మక మైలురాయిని సాధించింది. ఇది రాష్ట్ర చరిత్రలోనే అత్యంత వేగవంతమైన విస్తరణగా నిలిచింది. పరిశ్రమలు, వాణిజ్య శాఖల మంత్రి డి. శ్రీధర్ బాబు అధ్యక్షతన జరిగిన తెలంగాణ లైఫ్ సైన్సెస్ ఫౌండేషన్ (టీఎల్ఎస్ఎఫ్) 7వ బోర్డు సమావేశంలో ఈ పరివర్తనాత్మక ప్రగతిని ప్రముఖంగా ప్రస్తావించారు. టీఎల్ఎస్ఎఫ్ సీఈఓ శక్తి ఎం. నాగప్పన్, తన దశాబ్ద కాల పదవీకాలంలో ఈ రంగం సాధించిన వృద్ధిపై సవివరంగా ప్రజెంటేషన్ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి మరియు పరిశ్రమలు, వాణిజ్య శాఖల మంత్రి డి. శ్రీధర్ బాబుల శక్తివంతమైన నాయకత్వంలో గడిచిన రెండేళ్లు ఒక కీలక మలుపు అని ఆయన నొక్కి చెప్పారు. తెలంగాణాలో 2016 నుంచి జీవశాస్త్ర రంగం దాదాపు మూడు రెట్లు అభివృద్ధి చెందింది. దీనితో ఫార్మాస్యూటికల్స్, బయోటెక్నాలజీ, మెడికల్ టెక్నాలజీ అండ్ హెల్త్ టెక్ ఆవిష్కరణలలో ప్రపంచంలోని అగ్రశ్రేణి లైఫ్ సైన్సెస్ క్లస్టర్‌లలో ఒకటిగా హైదరాబాద్ నిలిచింది. ఒక విశేషమైన ఘనత ఏమిటంటే, ప్రపంచంలోని అగ్రగామి పది లైఫ్ సైన్సెస్ కంపెనీలలో తొమ్మిదింటికి చెందిన సాంకేతిక, ఆవిష్కరణ కేంద్రాలకు ఇప్పుడు హైదరాబాద్ ఆతిథ్యం ఇస్తోంది. ఈ ఘనత సాధించిన, యునైటెడ్ స్టేట్స్ వెలుపల ఉన్న ఏకైక ప్రాంతం ఇదే. పటిష్టమైన విధాన కార్యాచరణ విధానాలు, వ్యూహాత్మక ప్రపంచ భాగస్వామ్యాలు మరియు లక్షిత సంస్థాగత నిర్మాణం వంటివి దీనికి కీలక చోదకాలుగా ఉన్నాయి. ఇవి తెలంగాణను సమగ్రమైన ప్రపంచ పర్యావరణ వ్యవస్థగా సుస్థిరం చేస్తున్నాయి. ఈ పరివర్తన దశలో అనుకూలమైన పర్యావరణ వ్యవస్థను తీర్చిదిద్ది, విస్తరించడంలో చూపిన నాయకత్వానికి బోర్డు ఏకగ్రీవంగా సీఈఓ శక్తి ఎం. నాగప్పన్‌ను ప్రశంసించింది. ఆయన భవిష్యత్ ప్రయత్నాలకు శుభాకాంక్షలు తెలుపుతూ తమ అభినందనలను నమోదు చేసింది. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం ఆయనను 'సలహాదారు (లైఫ్‌సైన్సెస్)'గా నియమించిందని, అలాగే ఆయన తెలంగాణ లైఫ్‌సైన్సెస్ ఫౌండేషన్ బోర్డులో కొనసాగుతారని బోర్డు పేర్కొంది.

# ఇంధన పొదుపు... కాన్వాయ్ వదిలేసి బైక్ పై ప్రయాణించిన మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్

మొదటి పేజీ తరువాయి

ఫడ్నవీస్ బీజేపీ నేత, మంత్రి ఆశీష్ షెలార్‌తో కలిసి బైక్‌పై వెళ్లారు. దాంతో ఫడ్నవీస్ భద్రతా సిబ్బంది కూడా ఆయనను బైక్ లపై అనుసరించారు. ఈ ప్రయాణంలో ఫడ్నవీస్ రాయల్ ఎన్ ఫీల్డ్ క్లాసిక్ 350 (స్టెల్త్ బ్లాక్ కలర్) బైక్ ను ఉపయోగించారు. ఇదే స్ఫూర్తితో మరో మంత్రి నితేష్ రాణే సచివాలయానికి ఏకంగా నడిచి రావడం విశేషం. ఇంధన పొదుపు కోసం మహారాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పలు కఠిన చర్యలను ప్రకటించింది. ఇందులో భాగంగా మంత్రుల కాన్వాయ్‌లోని వాహనాల సంఖ్యను సగానికి తగ్గించాలని నిర్ణయించారు. అంతేకాకుండా మంత్రులు, ప్రభుత్వ అధికారుల విదేశీ పర్యటనలను పూర్తిగా రద్దు చేశారు. ప్రభుత్వ శాఖలకు కేటాయించిన వాహనాలపైనా సమీక్ష జరుపుతామని స్పష్టం చేశారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా ఇంధన సరఫరాపై తీవ్ర ఒత్తిడి నెలకొంది. ఈ నేపథ్యంలోనే ఇంధనంతో పాటు విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేసేందుకు ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ముడి చమురు, గ్యాస్ దిగుమతుల కోసం భారత్ ఆ ప్రాంతంపైనే ఎక్కువగా ఆధారపడటంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పొదుపు చర్యలకు శ్రీకారం చుట్టాయి.

# డీఏను 58 శాతం నుంచి 60 శాతానికి పెంచిన విజయ్ సర్కార్

తమిళనాడు: తమిళనాడులోని ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు ముఖ్యమంత్రి విజయ్ ప్రభుత్వం గురువారం శుభవార్త అందించింది. వారి కరవు భత్యాన్ని (డీఏ) 2 శాతం పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. దీంతో డీఏ 58 శాతం నుంచి 60 శాతానికి పెరిగింది. ఈ నిర్ణయం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 16 లక్షల మందికి ప్రయోజనం చేకూరనుంది. కేంద్ర ప్రభుత్వం తమ ఉద్యోగులకు డీఏను 58 శాతం నుంచి 60 శాతానికి పెంచిన నేపథ్యంలో, అదే ప్రయోజనాన్ని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కూడా వర్తింపజేస్తున్నట్లు ప్రభుత్వం ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది. ఈ పెంపు 2026 జనవరి 1 నుంచే వర్తిస్తుందని స్పష్టం చేసింది. ఈ డీఏ పెంపు వల్ల రాష్ట్ర ఖజానాపై ఏటా సుమారు రూ.1,230 కోట్ల అదనపు భారం పడనుందని అధికారులు అంచనా వేశారు. అయినప్పటికీ, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. ప్రజా సంక్షేమ పథకాల అమలులో ఉద్యోగుల పాత్ర కీలకమని ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని ప్రభుత్వం ఈ సందర్భంగా గుర్తు చేసింది. ప్రభుత్వ తాజా నిర్ణయంపై ఉద్యోగ సంఘాలు, పెన్షనర్ల సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, జీవన వ్యయాల నుంచి ఇది కొంత ఉపశమనం కలిగిస్తుందని వారు అభిప్రాయపడ్డారు. పెంచిన డీఏ, బకాయిల చెల్లింపునకు సంబంధించి ప్రభుత్వం త్వరలో పూర్తిస్థాయి ఉత్తర్వులు జారీ చేయనుంది.

# నీట్ పరీక్ష రద్దుపై రేవంత్ రెడ్డి స్పందన

హైదరాబాద్: నీట్ యూజీ 2026 పరీక్ష రద్దు, పేపర్ లీక్ అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. దేశవ్యాప్తంగా సుమారు 22.79 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఈ అంశంపై కేంద్రం పారదర్శకమైన విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. పరీక్ష రద్దు నిర్ణయంతో లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, ఇలాంటి ఘటనలు పరీక్షల వ్యవస్థపై ఉన్న విశ్వసనీయతను దెబ్బతీస్తాయని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పేపర్ లీక్ మాఫియాపై ఉక్కుపాదం మోపాలని, విద్యార్థులు మళ్లీ ఇబ్బంది పడకుండా కేంద్ర ప్రభుత్వం తక్షణమే పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి సూచించారు. పోటీ పరీక్షలు అనేవి విద్యార్థుల ప్రతిభకు వేదిక కావాలి తప్ప, వారి జీవితాలను నాశనం చేసే సాధనాలుగా మారకూడదని ఆయన హితవు పలికారు. ఇదే సమయంలో ఆయన రాజకీయంగా కూడా విమర్శలు గుప్పించారు. పరీక్షల నిర్వహణలో వైఫల్యాలు, పేపర్ లీక్ ఘటనల విషయంలో గత ప్రభుత్వ తీరు, ఇప్పుడు కేంద్రంలోని బీజేపీ వైఖరి ఒకేలా ఉందంటూ రేవంత్ రెడ్డి చురకలు అంటించారు.

## రాయలసీమ ఇకపై 'రక్షణ సీమ'...

# ఏఎంసీఏ ప్రాజెక్టుతో ఏపీలో నవ శకం

ఒకప్పుడు రత్నాలకు, ఆ తర్వాత ఉద్యాన పంటలకు నెలవైన రాయలసీమ, ఇప్పుడు దేశ రక్షణ రంగంలో కీలక భూమిక పోషించేందుకు సిద్ధమవుతోంది. స్టెల్త్ యుద్ధ విమానాల తయారీకి కేంద్రంగా నిలవనుంది. 'రతనాల సీమ'గా చరిత్రలో, 'ఉద్యాన సీమ'గా వర్తమానంలో నిలిచిన ఈ ప్రాంతం, భవిష్యత్తులో 'రక్షణ సీమ'గా సరికొత్త అధ్యాయాన్ని లిఖించబోతోంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చొరవతో రక్షణ, డ్రోన్ రంగాల్లో వేల కోట్ల రూపాయల పెట్టుబడులకు రాయలసీమ వేదిక కానుంది. ఇందులో భాగంగా, శుక్రవారం శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఏఎంసీఏ ప్రాజెక్టుకు అంకురార్పణ జరగనుంది

పుట్టపర్తిలో ఏఎంసీఏ ప్రాజెక్టుకు భూమిపూజ

దేశ రక్షణ వ్యవస్థలో గేమ్ ఛేంజర్‌గా భావిస్తున్న అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఏఎంసీఏ) ప్రాజెక్టుకు పుట్టపర్తిలో పునాది రాయి పడనుంది. ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఏడీఏ), డీఆర్‌డీఓ సంయుక్తంగా ఈ ప్రాజెక్టును చేపడుతున్నాయి. సుమారు రూ.15,803 కోట్ల భారీ బడ్జెట్‌తో, 650 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకోనుంది. కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఈ భూమిపూజ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ ప్రాజెక్టులో భాగంగా, భారతదేశపు మొట్టమొదటి 5వ తరం స్టెల్త్ మల్టీ-రోల్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్‌లను అభివృద్ధి చేస్తారు. స్టెల్త్ టెక్నాలజీ, ట్విన్ ఇంజిన్, సూపర్ క్రూయిజ్ వంటి అత్యాధునిక సామర్థ్యాలు ఈ యుద్ధ విమానాల ప్రత్యేకత. కేవలం తయారీనే కాకుండా, వాటి టెస్టింగ్ కూడా పుట్టపర్తిలోనే చేపట్టనున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా 7,500 మందికి ఉద్యోగాలు లభిస్తాయని అంచనా. దీనికి అనుబంధంగా వచ్చే ఇతర పరిశ్రమల ద్వారా మరో రూ.1 లక్ష కోట్ల పెట్టుబడులు ఆకర్షించే అవకాశం ఉందని, దీనికోసం ప్రభుత్వం మరో 400 ఎకరాలు కేటాయించింది.

డ్రోన్ సిటీ, ఇతర ప్రాజెక్టులతో సమగ్ర అభివృద్ధి

పుట్టపర్తి ప్రాజెక్టుతో పాటు, కర్నూలు జిల్లాలో నిర్మిస్తున్న 'డ్రోన్ సిటీ' ద్వారా దేశంలోనే అత్యుత్తమ డ్రోన్ ఎకోసిస్టమ్‌ను ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. రాయలసీమ, ప్రకాశం జిల్లాల పరిధిలో రక్షణ, డ్రోన్ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకెళ్తోంది. ఇందులో భాగంగా ఏఎంసీఏ ప్రాజెక్టుతో పాటు మరో 12 ప్రాజెక్టులకు కూడా శుక్రవారం శంకుస్థాపన జరగనుంది. వీటిలో 4 డిఫెన్స్ ప్రాజెక్టులు కాగా, 8 డ్రోన్ ప్రాజెక్టులు ఉన్నాయి. ఈ 12 ప్రాజెక్టుల ద్వారా అదనంగా రూ.4,145 కోట్ల పెట్టుబడులు, 6,071 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

మరో 12 ప్రాజెక్టుల వివరాలు:

కళ్యాణి స్ట్రాటజిక్ సిస్టమ్స్ లిమిటెడ్: రూ.1430 కోట్ల పెట్టుబడి, 565 మందికి ఉపాధి, భారత్ డైనమిక్స్ లిమిటెడ్: రూ.489 కోట్ల పెట్టుబడి, 500 మందికి ఉపాధి, హెచ్ఎఫ్ సీఎల్: రూ.1040 కోట్ల పెట్టుబడి, 870 మందికి ఉపాధి, ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్: రూ.500 కోట్ల పెట్టుబడి, 2050 మందికి ఉపాధి, అల్గోబాటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్: రూ.34 కోట్ల పెట్టుబడి, 52 మందికి ఉపాధి, డ్రోగో డ్రోన్స్ ప్రైవేట్ లిమిటెడ్: రూ.255 కోట్ల పెట్టుబడి, 850 మందికి ఉపాధి, డ్రోన్ ల్యాబ్ టెక్నాలజీస్: రూ.5 కోట్ల పెట్టుబడి, 14 మందికి ఉపాధి, హెచ్ సి రోబోటిక్స్: రూ.100 కోట్ల పెట్టుబడి, 500 మందికి ఉపాధి, సెన్స్ ఇమేజ్ టెక్నాలజీస్: రూ.68 కోట్ల పెట్టుబడి, 45 మందికి ఉపాధి, ఎయిర్ పేస్ ఇండస్ట్రీస్: రూ.100 కోట్ల పెట్టుబడి, 150 మందికి ఉపాధి, జేడీకే ఫ్లై డ్రోన్ వరల్డ్: రూ.114 కోట్ల పెట్టుబడి, 350 మందికి ఉపాధి, లాట్రిక్ ఎయిరో స్పేస్: రూ.10 కోట్ల పెట్టుబడి, 125 మందికి ఉపాధి, ఈ ప్రాజెక్టులు మడకశిర, దొనకొండ, నెల్లూరు, కర్నూలు డ్రోన్ సిటీల్లో ఏర్పాటవుతాయి.

ముఖ్యమంత్రి పర్యటన షెడ్యూల్... ఉదయం 08:15: క్యాంప్ కార్యాలయం నుంచి బయలుదేరతారు. ఉదయం 09:45: పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకుంటారు. ఉదయం 10:15: రోడ్డు మార్గం ద్వారా భూమిపూజ కార్యక్రమ వేదికకు చేరుకుంటారు. ఉదయం 10:15 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు: ఏఎంసీఏ ప్రాజెక్టుతో పాటు, ఇతర 12 రక్షణ, డ్రోన్ పరిశ్రమల భూమిపూజ కార్యక్రమాల్లో రక్షణ మంత్రితో కలిసి పాల్గొంటారు. మధ్యాహ్నం 02:20: తిరిగి అమరావతిలోని నివాసానికి చేరుకుంటారు. మొత్తం మీద, ఈ భారీ ప్రాజెక్టులతో రాయలసీమ పారిశ్రామిక ముఖచిత్రం పూర్తిగా మారిపోనుంది. సాగునీటి ప్రాజెక్టులతో పాటు ఇలాంటి భారీ పరిశ్రమల ఏర్పాటుతో వెనుకబడిన ప్రాంతమనే ముద్రను చెరిపేసి, 'రక్షణ సీమ'గా సరికొత్త చరిత్రను లిఖించబోతోంది.

## తెలుగు రాష్ట్రాల్లో.. మూడో దశ

# 'ఎస్ఐఆర్'కు ఈసీ ప్రకటన

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో.. మూడో దశ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)కు ఎన్నికల సంఘం ప్రకటన జారీ చేసింది. ఈ ప్రకటనలో తెలుగు రాష్ట్రాలతో కలిపి దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ నిర్వహిస్తున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం గురువారం మధ్యాహ్నం అధికారికంగా ప్రకటించింది. ఫేజ్-3 ప్రక్రియ కోసం 3.94 లక్షలకుపైగా బూత్‌స్థాయి అధికారుల్ని నియమించింది. ఏపీలో జులై 21 నుంచి సెప్టెంబర్ 18 వరకు ఓటర్ల ముసాయిదా జాబితా.. ఏపీలో సెప్టెంబర్ 22న తుది ఓటరు జాబితా ప్రకటించనుంది. అదే విధంగా తెలంగాణలో జులై 31 నుంచి సెప్టెంబర్ 28 వరకు ఓటర్లు ముసాయిదా.. తెలంగాలో అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా విడుదల చేయనుంది. 46,397 మంది బూత్ లెవెల్ ఆఫీసర్స్ నియామకం, 68,868 మంది బూత్ లెవెల్ ఏజెంట్స్, మే 12 నాటికి 4,16,16,061 మంది ఓటర్లు, జూన్ 15 నుంచి జూలై 14 వరకు ఇంటింటికి వెళ్లి ఓట్లు తనిఖీ చేయనున్న బిఎల్ఓలు, జూన్ 14 పోలింగ్ కేంద్రాల రేషన్నలైజేషన్, జులై 21న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల, జూలై 21 నుంచి ఆగస్టు 20 వరకు క్లెయిమ్, అభ్యంతరాల స్వీకరణ, జూలై 21 నుంచి సెప్టెంబర్ 18 వరకు క్లెయిమ్ అభ్యంతరాల పరిష్కారం, సెప్టెంబర్ 22న ఓటర్ల తుది జాబితా విడుదల

తెలంగాణలో ఎస్ఐఆర్ షెడ్యూల్.. 35,985 మంది బూత్ లెవెల్ ఆఫీసర్స్ నియామకం, 25,886 మంది బూత్ లెవెల్ ఏజెంట్స్, మే 12 నాటికి 3,39,20,705 కోట్ల మంది ఓటర్లు , జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటికి వెళ్లి ఓట్లు తనిఖీ చేయనున్న బిఎల్ఓలు, జూన్ 24 పోలింగ్ కేంద్రాల రేషన్నలైజేషన్, జులై 31న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల, జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు క్లెయిమ్, అభ్యంతరాల స్వీకరణ, జూలై 31 నుంచి సెప్టెంబర్ 28 వరకు క్లెయిమ్ అభ్యంతరాల పరిష్కారం

అక్టోబర్ 1న ఓటర్ల తుది జాబితా విడుదల

ఈసీ అధికారిని కలవనున్న కాంగ్రెస్ నేతలు

హైదరాబాద్: తెలంగాణ పీసీసీ చీఫ్, ఎమ్మెల్యేలు , ఎంపీలు శుక్రవారం రాష్ట్ర ఎన్నికల అధికారిని కలవనున్నారు. త్వరలో తెలంగాణలో ఎస్ ఐఆర్ పక్రియ చేపట్టనున్న నేపథ్యంలో తమకు ఉన్న అనుమానాలను తీర్చాలని ఎన్నికల అధికారిని కాంగ్రెస్ నేతలు కోరనున్నారు.

# రిలయన్స్ గ్రూపులో ఆకాశ్ అంబానీకి కీలక పదవి

ఢిల్లీ: జియో ప్లాట్‌ఫామ్స్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఆకాశ్ అంబానీ నియమితులయ్యారు. రిలయన్స్‌కు చెందిన ఈ డిజిటల్ సేవల సంస్థ ఐపీవోకు వెళ్ళనుంది. ఈ నేపథ్యంలో ఆకాశ్ అంబానీని మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించారు. ఏప్రిల్ 9వ తేదీ నుంచి ఈ నియామకం అందుబాటులోకి వచ్చినట్లు కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. ఐదేళ్ల కాలం పాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారని మే 7వ తేదీన సమర్పించిన ఫైలింగ్ లో పేర్కొంది. జియో ప్లాట్‌ఫామ్స్ ఐపీవోకు సన్నద్ధమవుతున్న వేళ ఈ నియామకం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ ఏడాది మే నెలాఖరున లేదా జూన్ నెలలో ఐపీవోకు సంబంధించిన ముసాయిదా పత్రాలను సెబీకి సమర్పించే అవకాశం ఉంది. టెలికం విభాగమైన రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ బోర్డులో 2014 అక్టోబర్ నుంచి ఆకాశ్ అంబానీ సభ్యుడిగా కొనసాగుతున్నారు. 2022 జూన్ నెలలో ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆకాశ్ అంబానీ నేతృత్వంలో జియో 2016లోనే కేవలం ఆరు నెలల వ్యవధిలో 10 కోట్ల మంది సబ్‌స్క్రైబర్లను సొంతం చేసుకుంది. 2026 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.30 వేల కోట్ల నికర లాభాన్ని రూ.1.46 లక్షల కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది.

# ఉత్తర్‌ప్రదేశ్‌లో గాలివాన బీభత్సం.. 54 మంది మృతి

ఉత్తరప్రదేశ్: ఉత్తరప్రదేశ్‌లో నిన్న సాయంత్రం సంభవించిన పెను తుపాను తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. భారీ వర్షం, ధూళి, బలమైన ఈదురు గాలులతో కూడిన ఈ విలయానికి రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మృతుల సంఖ్య 54కి చేరింది. ఈ ప్రకృతి ప్రకోపానికి వందలాది చెట్లు నేలకూలాయి, ఇళ్లు దెబ్బతిన్నాయి, విద్యుత్, కమ్యూనికేషన్ వ్యవస్థలు పూర్తిగా స్తంభించిపోయాయి. అధికారులు సహాయక చర్యలను ముమ్మరం చేశారు. అధికారిక లెక్కల ప్రకారం ప్రయాగ్‌రాజ్‌లో అత్యధికంగా 16 మంది మరణించారు. భదోహీలో 15 మంది, మీర్జాపూర్‌లో 10 మంది, ఫతేపూర్‌లో 9 మంది, హర్దోయిలో ఇద్దరు, కాన్పూర్ దేహత్, కౌశాంబి జిల్లాల్లో ఒక్కొక్కరు చొప్పున ప్రాణాలు కోల్పోయారు. ప్రయాగ్‌రాజ్‌లోని హండియా, ఫూల్‌పూర్, సోరావ్, మేజా ప్రాంతాల్లో నష్టం తీవ్రంగా ఉంది. నగరంలోని పలు ప్రధాన రహదారులపై చెట్లు కూలిపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పవిత్ర త్రివేణి సంగమం వద్ద యాత్రికుల కోసం ఏర్పాటు చేసిన గుడిసెలు సైతం గాలి ధాటికి ధ్వంసమయ్యాయి. భదోహీ జిల్లాలో పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. సాయంత్రం 5 గంటల సమయంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయి, దట్టమైన ధూళి తుపానుతో చీకట్లు అలుముకున్నాయి. బలమైన గాలులకు ఇళ్ల పైకప్పులు, సోలార్ ప్యానెళ్లు కొట్టుకుపోయాయి. సురియావాన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖర్గసేన్‌పూర్ గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన తల్లి, ఆమె ముగ్గురు కుమార్తెలు చెట్టు కూలిన ఘటనలో మరణించడం పెను విషాదాన్ని నింపింది. బుదౌన్ జిల్లాలోనూ తుపాను తీవ్ర నష్టాన్ని కలిగించింది. బిసోలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ గుడిసె గోడ కూలి మౌసమి (10), రజని (9) అనే ఇద్దరు బాలికలు మృతి చెందారు. మరో ఘటనలో, తన తండ్రికి భోజనం తీసుకెళ్తున్న అన్షుల్ శర్మ (22) అనే యువకుడిపై చెట్టు విరిగిపడటంతో అక్కడికక్కడే మరణించాడు. ఓ ట్రక్కు డ్రైవర్ కూడా ఇలాంటి దుర్ఘటనలోనే ప్రాణాలు విడిచాడు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక బృందాలు రంగంలోకి దిగాయి. అయితే, మొబైల్ నెట్‌వర్క్‌లు దెబ్బతినడంతో సహాయక చర్యలకు ఆటంకాలు ఎదురవుతున్నాయని అధికారులు తెలిపారు. నష్టం అంచనా ఇంకా కొనసాగుతుండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దెబ్బతిన్న విద్యుత్, రవాణా వ్యవస్థలను పునరుద్ధరించే పనులు కొనసాగుతున్నాయి.

## ఆ యూనిఫాం కనిపిస్తే ప్రజలకు ధైర్యం

# ఎన్డీఆర్ఎఫ్‌పై అమిత్ షా ప్రశంసలు

ఢిల్లీ: జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్డీఆర్ఎఫ్) తన 20 ఏళ్ల సేవలకు గానూ అత్యున్నత గౌరవాన్ని అందుకుంది. ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో గురువారం జరిగిన ఒక కార్యక్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేతుల మీదుగా ఎన్డీఆర్ఎఫ్ ప్రతిష్ఠాత్మక 'ప్రెసిడెంట్స్ కలర్' పురస్కారాన్ని స్వీకరించింది. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ.. గడిచిన రెండు దశాబ్దాలుగా నిస్వార్థ సేవతో ఎన్డీఆర్ఎఫ్ దేశ ప్రజల నమ్మకాన్ని, విశ్వాసాన్ని చూరగొందని కొనియాడారు. ఈ వేడుకలో భాగంగా అమిత్ షా.. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించి, పరేడ్‌ను సమీక్షించారు. దేశవ్యాప్తంగా విపత్తు ప్రతిస్పందన, సహాయక చర్యలు, మానవతా సేవలో ఆ దళం అందిస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఆర్ఎఫ్ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. "ప్రెసిడెంట్స్ కలర్ పురస్కారం అందుకోవడం ఏ దళానికైనా గర్వకారణం. ఎన్డీఆర్ఎఫ్ తన 20 ఏళ్ల సేవ, ధైర్యం, పరాక్రమం, అంకితభావంతో ఈ గౌరవానికి సంపూర్ణంగా అర్హత సాధించింది. ఈ 20 ఏళ్ల ప్రస్థానం కేవలం విజయాలు, గుర్తింపులకు మాత్రమే పరిమితం కాలేదు. మీ కర్తవ్య దీక్షతో ఈ పురస్కారానికి మీరు న్యాయం చేశారు" అని అమిత్ షా అన్నారు. "ఎక్కడ విపత్తు జరిగినా ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది తమ యూనిఫాంలో అక్కడికి చేరుకోగానే, ప్రజలు ఊపిరి పీల్చుకుంటారు. తమను రక్షిస్తారనే నమ్మకం వారిలో కలుగుతుంది. కేవలం 20 ఏళ్లలోనే ఈ దళం 140 కోట్ల మంది ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంది" అని షా ప్రశంసించారు. ఎన్డీఆర్ఎఫ్ కేవలం మనుషుల ప్రాణాలనే కాకుండా, జంతువులను కూడా రక్షిస్తోందని, ప్రాణ, ఆస్తి నష్టాన్ని కనిష్ఠ స్థాయికి తగ్గించడం తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. విపత్తుల నిర్వహణపై హోం మంత్రిత్వ శాఖ విస్తృతంగా పనిచేస్తోందని, వడగాల్పులు వంటి ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని అమిత్ షా తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 2014 నుంచి విపత్తు నష్టాలను తగ్గించడమే కాకుండా సన్నద్ధత, ప్రతిస్పందన వ్యవస్థలను మెరుగుపరిచేందుకు కృషి జరుగుతోందన్నారు. "విపత్తుల్లో మరణాల సంఖ్యను సున్నాకు చేర్చే లక్ష్యం దిశగా మనం ఇప్పుడు అడుగులు వేయగల స్థితిలో ఉన్నాం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఏదైనా సైనిక లేదా పారామిలటరీ దళం అందించిన అసాధారణ సేవ, అంకితభావానికి గుర్తింపుగా 'నిషాన్' అని పిలిచే ఈ 'ప్రెసిడెంట్స్ కలర్' అవార్డును ప్రదానం చేస్తారు. ఈ చిహ్నాన్ని అధికారులు తమ యూనిఫాం ఎడమ చేతి స్లీవ్‌పై ధరిస్తారు. భవిష్యత్తులోనూ ఎన్డీఆర్ఎఫ్ మరింత శక్తితో దేశ ప్రజలను అన్ని రకాల విపత్తుల నుంచి రక్షిస్తుందన్న నమ్మకాన్ని అమిత్ షా వ్యక్తం చేశారు.

# టెన్షన్ మధ్యే భారత్‌కు వంటగ్యాస్..

ఢిల్లీ: అమెరికా, ఇరాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ, పర్షియన్ గల్ఫ్ నుంచి భారత్‌కు వంటగ్యాస్ (ఎల్‌పీజీ) తీసుకువస్తున్న రెండు నౌకలు వ్యూహాత్మకంగా కీలకమైన హర్మూజ్ జలసంధిని విజయవంతంగా దాటాయి. ఈ పరిణామంతో ప్రపంచంలోని అత్యంత కీలకమైన ఈ సముద్ర వాణిజ్య మార్గంలో ఇంధన రవాణా క్రమంగా పునరుద్ధరణ అవుతున్నట్లు సంకేతాలు వెలువడుతున్నాయి. వివరాల్లోకి వెళితే... 'సిమి' అనే ఎల్‌పీజీ నౌక గురువారం ఒమన్ గల్ఫ్‌లోకి ప్రవేశించింది. ఈ ప్రయాణ సమయంలో తన ట్రాన్స్‌పాండర్‌ను తాత్కాలికంగా స్విచ్ ఆఫ్ చేసినట్లు సమాచారం. ఈ నౌక ఖతార్‌లోని రాస్ లఫాన్ పోర్టు నుంచి గుజరాత్‌లోని కాండ్లాకు వస్తోంది. యూఏఈలోని రువాయిస్ రిఫైనరీ నుంచి వంటగ్యాస్‌తో బయలుదేరిన 'ఎన్వీ సన్‌షైన్' అనే మరో నౌక కూడా ఈ జలసంధిని దాటిన తర్వాత సిగ్నల్స్ నిలిపివేసింది. ఈ నౌక కర్ణాటకలోని మంగళూరు వైపు ప్రయాణిస్తున్నట్లు తెలిసింది. మరోవైపు ఇరాన్‌తో కాల్పుల విరమణ ప్రయత్నాలు 'లైఫ్ సపోర్ట్‌పై' ఉన్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల వ్యాఖ్యానించారు. అమెరికా ప్రతిపాదించిన శాంతి ఒప్పందంపై ఇరాన్ స్పందన 'పూర్తిగా ఆమోదయోగ్యం కాదు' అని తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్‌'లో పేర్కొన్నారు. పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో ఇరాన్ తమ స్పందనను పంపింది. ప్రపంచ ముడిచమురు, ఎల్ఎన్‌జీ రవాణాలో అధిక భాగం హర్మూజ్ జలసంధి నుంచే జరుగుతుంది. ముఖ్యంగా భారత్‌కు అవసరమైన ఇంధన సరఫరాలో ఈ మార్గం చాలా కీలకం.

# ఏపీలో విస్తరణకు ఉబెర్ రెడీ...

అమరావతి: ప్రముఖ రైడ్-హెయిలింగ్ సంస్థ ఉబెర్, ఆంధ్రప్రదేశ్‌లో తమ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఈ మేరకు ఉబెర్ గ్లోబల్ సీఈఓ దారా ఖోస్రోషాహి నేతృత్వంలోని ఉన్నతస్థాయి బృందం, ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమైంది. ఈ భేటీలో రాష్ట్రంలో పెట్టుబడులు, విస్తరణ అవకాశాలపై ఫలప్రదమైన చర్చలు జరిగాయి. సమావేశం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ.. విశాఖపట్నంలోని తమ 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను విస్తరించాలని ఉబెర్ యోచిస్తోందని తెలిపారు. దేశవ్యాప్తంగా తమ కార్యకలాపాలకు అవసరమైన నైపుణ్యాల కోసం ఆంధ్రప్రదేశ్‌ను ఒక బలమైన టాలెంట్ హబ్‌గా ఉబెర్ పరిగణించడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, అమరావతిలో అభివృద్ధి చెందుతున్న క్వాంటం టెక్నాలజీస్ ఎకోసిస్టమ్‌పై ఉబెర్ ఆసక్తి కనబరిచినట్లు సీఎం వెల్లడించారు. ఈ సాంకేతికతను ఉపయోగించుకుని అధునాతన లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ అల్గారిథమ్‌లను అభివృద్ధి చేయాలని కంపెనీ భావిస్తున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న మంత్రి నారా లోకేష్ కూడా స్పందించారు. ఉబెర్ గ్లోబల్ లీడర్‌షిప్ బృందంతో జరిగిన విందు సమావేశంలో టెక్నాలజీ, మొబిలిటీ, ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధి, పట్టణ రవాణా భవిష్యత్తు వంటి అనేక అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు ఆయన తెలిపారు. భవిష్యత్తును తీర్చిదిద్దే గ్లోబల్ లీడర్లతో ఆలోచనలు పంచుకోవడం ఎంతో విలువైనదని లోకేష్ పేర్కొన్నారు. ఈ భేటీతో ఏపీలో టెక్నాలజీ ఆధారిత అభివృద్ధికి మరింత ఊతం లభించనుందని నిపుణులు భావిస్తున్నారు.

# స్త్రీ నిధిలో జరుగుతున్న అక్రమాలపై స్పందించాలి

మొదటి పేజీ తరువాయి

స్త్రీనిధిలో అక్రమాలకు కేంద్ర బిందువైన సంస్థ ఎండీపై చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ మేరకు కవిత 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. మహిళల ఆర్థిక సాధికారతకు తోడ్పాటునివ్వాల్సిన స్త్రీనిధి సంస్థ అక్రమార్కులకు అడ్డంగా మారిందని ఆరోపించారు. సంస్థను తన గుప్పెట్లో పెట్టుకుని అనేక అక్రమాలకు కారకుడైన ఎండీ, ఇప్పుడు దొడ్డిదారిన సంస్థకు ఎక్స్ అఫీషియో ఛైర్మన్ పదవిని కొట్టేయడానికి స్కెచ్ వేశారని ఆరోపించారు. ప్రభుత్వ పెద్దల అండదండలతో ఈ నెల 16వ తేదీన స్త్రీనిధి ఉద్యోగుల సమావేశంలో ఎక్స్ అఫీషియో ఛైర్మన్ పోస్టును తీసుకోవడానికి పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారని పేర్కొన్నారు. సదరు ఎండీ పదవీకాలం ఈ నెల 23వ తేదీతో ముగియనుందని, దీంతో ఆయన సంస్థను ఎలాగైనా తన అధీనంలోనే ఉంచుకోవడానికి ప్రయత్నిస్తున్నాడని మండిపడ్డారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమార్కులను దొడ్డిదారిలో కీలక పోస్టుల కొనసాగించేందుకు ఎంతకైనా దిగజారుతోందని విమర్శించారు. తన శాఖలో జరుగుతున్న అక్రమాలపై మంత్రి సీతక్క స్పందించాలని కోరారు. స్త్రీ నిధిలో అక్రమాలకు కేంద్ర బిందువైన సంస్థ ఎండీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్త్ర నిధిలో నియామకాలు పారదర్శకంగా జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని సూచించారు.

# "నా దేశం - నా బాధ్యత"

మొదటి పేజీ తరువాయి

రాబోయే క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొనేందుకు సమాజం సిద్ధంగా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ ముందుజాగ్రత్త చర్యలు చేపడుతున్నామని స్పష్టం చేశారు. ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల వల్ల ఇంధన దిగుమతులు, విదేశీ మారక ద్రవ్యంపై తీవ్ర ఒత్తిడి పడుతోందని, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులకు ఆటంకాలు ఏర్పడే ప్రమాదం ఉందని మంత్రి వివరించారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, పొదుపు చర్యలు పాటించడం ద్వారా దేశానికి మేలు చేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చినట్లు తెలిపారు.

## ప్రజాప్రతినిధుల నుంచే మార్పు మొదలవ్వాలి..

ఈ పొదుపు చర్యలు తొలుత ప్రజాప్రతినిధులు, అధికారుల నుంచే ప్రారంభం కావాలని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని పార్థసారథి తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు తమ కాన్వాయ్‌లలో వాహనాల సంఖ్యను గణనీయంగా తగ్గించుకోవాలని సూచించారు. అనవసర విదేశీ పర్యటనలను పూర్తిగా రద్దు చేసుకోవాలన్నారు. వీలైతే ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించుకోవాలని, సమీప ప్రాంతాలకు వెళ్లేటప్పుడు కార్లకు బదులుగా నడక లేదా సైకిల్‌ను ఆశ్రయించాలని సీఎం కోరారు. వారానికి ఒక రోజు (శుక్రవారం) 'నో వెహికల్ డే' పాటించాలని, ఆ రోజు వాహనాలు వినియోగించకుండా వర్చువల్ విధానంలో సమావేశాలు నిర్వహించుకోవాలని సూచించారు. అధికారులు కూడా వాహనాలను షేర్ చేసుకోవడం ద్వారా ఇంధనాన్ని ఆదా చేయాలని కోరారు. ప్రభుత్వ శాఖల్లో ఇంధన వినియోగంపై వారానికోసారి సమీక్షించాలని, కొత్తగా కొనుగోలు చేసే వాహనాలు ఎలక్ట్రిక్ (ఈవీ) వాహనాలే అయి ఉండాలని క్యాబినెట్ నిర్ణయించింది.

## ప్రజలకు, రైతులకు కీలక విజ్ఞప్తులు

ప్రజలు కూడా ఈ సంక్షోభ సమయంలో బాధ్యతగా వ్యవహరించాలని మంత్రి కోరారు. విహారయాత్రల కోసం విదేశాలకు వెళ్లే బదులు స్వదేశీ పర్యాటకాన్ని ప్రోత్సహించాలని సూచించారు. బంగారం కొనుగోళ్లపై మోజు తగ్గించుకోవాలని, దీనివల్ల ఏటా వేల కోట్ల డాలర్ల విదేశీ మారక ద్రవ్యం ఆదా అవుతుందని అన్నారు. "స్టెప్ ఫర్ ది నేషన్" పేరుతో నడక, సైకిల్ వాడకాన్ని ప్రోత్సహించేందుకు ప్రచార కార్యక్రమాలు చేపడతామన్నారు. ప్రస్తుత పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. ముఖ్యంగా ఇంధన, వ్యవసాయ రంగాల్లో కీలక మార్పులకు శ్రీకారం చుట్టాలని సీఎం ఆదేశించారన్నారు. శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు 'పీఎం సూర్యఘర్', 'కుసుమ్' వంటి సౌర విద్యుత్ పథకాలను మరింత వేగవంతం చేయాలని ఇంధన శాఖను ఆదేశించినట్లు చెప్పారు. ప్రస్తుతం లక్షల మందికి మాత్రమే చేరిన ఈ పథకాలను విస్తృతం చేసేందుకు అవసరమైన పరికరాల తయారీదారులతో, సప్లై చైన్‌తో చర్చలు జరపాలని సూచించారన్నారు. అలాగే, కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) వంటి ప్రత్యామ్నాయ ఇంధన ప్లాంట్ల ఏర్పాటుకు భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారన్నారు. వ్యవసాయ రంగంలో రసాయనిక ఎరువుల వాడకం విపరీతంగా పెరిగిపోయిందని, ముఖ్యంగా యూరియా వినియోగంలో రైతుల మధ్య చాలా వ్యత్యాసం ఉందని పార్థసారథి ఆందోళన వ్యక్తం చేశారు. కొందరు రైతులు ఎకరానికి రెండు బస్తాలు వాడుతుంటే, మరికొందరు మూడు, నాలుగు బస్తాలు వాడుతున్నారని, ఇది శాస్త్రీయంగా సరైంది కాదన్నారు. అధిక దిగుబడి కోసం కెమికల్స్ వాడకం వల్ల భూసారం దెబ్బతింటోందని, దీన్ని తగ్గించేలా రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖకు సీఎం సూచించారని తెలిపారు. దీనికి ప్రత్యామ్నాయంగా వచ్చిన 'నానో యూరియా' వాడకాన్ని ప్రోత్సహించాలని కోరారు. డ్రోన్ల సహాయంతో నానో యూరియాను పొలం అంతటా సమానంగా చల్లడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని, రైతులు ఈ దిశగా ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు.

## ముందు జాగ్రత్తే కానీ, భయం వద్దు

ఈ చర్యలన్నీ ప్రజలను భయపెట్టడానికి కాదని, కేవలం సంభావ్య సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి సమాజాన్ని సన్నద్ధం చేయడానికేనని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు. "రాబోయే ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి తప్ప, ఆదాయం తగ్గిపోతుందని ఆలోచించకూడదు. దేశ ప్రయోజనాలే ముఖ్యం" అని ఆయన పేర్కొన్నారు. ఇంధన పొదుపు వల్ల రాష్ట్రానికి వచ్చే పన్ను ఆదాయం తగ్గవచ్చనే ప్రశ్నకు ఆయన ఈ విధంగా సమాధానమిచ్చారు. ప్రభుత్వం ఇతర మార్గాల్లో ఆదాయాన్ని పెంచుకోవడానికి ప్రయత్నిస్తోందని, త్వరలోనే రాష్ట్రానికి రూ. 1.5 లక్షల కోట్ల భారీ పెట్టుబడులు రాబోతున్నాయని తెలిపారు. ఈ పొదుపు చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఐఅండ్‌పీఆర్ శాఖ ద్వారా విస్తృత ప్రచారం నిర్వహిస్తామని మంత్రి కొలుసు పార్థసారథి వివరించారు.

# మంత్రి తుమ్మల చిత్రపటానికి పాలాభిషేకం చేసిన స్వరూపరాణి




ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. గురువారం మంత్రి తుమ్మల 40 సంవత్సరాల రాజకీయ ప్రస్తానం తెలుగు ఇరు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రుల వద్ద మంత్రులుగా రాజకీయ ప్రస్తానంలో మచ్చలేని నాయకుడిగా పేరు తెచ్చుకున్న సందర్భంగా పాలాభిషేకం చేసినట్లు ఆమె తెలిపారు. మంత్రి తుమ్మల ఈ రోజుకి 40 సంవత్సరాలు సుదీర్ఘంగా మంత్రి గా పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. తొలుత ఈ సందర్భంగా 53వ డివిజన్లో గల గట్టయ్య సెంటర్లో తుమ్మల చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. అనంతరం గవర్నమెంట్ హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంచడం జరిగింది. 53వ డివిజన్ తరపున ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు బొబ్బరి నరేందర్ స్వరూప రాణి, శ్రీధర్, మల్లికార్జున్, మహేష్, నరసయ్య, నాగేశ్వరరావు, నాగరాజు, మురళి, నాగార్జున, తదితరులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# తక్షణమే సహకార సంఘం ఎన్నికలు నిర్వహించాలి

- రైతుల ధాన్యం కొనుగోలు ఇబ్బందులు తొలగించాలి

- సిపిఐ రైతు సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా



కొణిజర్ల, నేటి శుభోదయ ::: సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించి పాలక మండలిని ఏర్పాటు చేసి సహకార సంఘాలను బలోపేతం చేయాలని కోరుతూ గురువారం కొణిజర్ల తాసిల్దార్ కార్యాలయం ఎదుట తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పిలుపు మేరకు కొణిజర్ల మండల సిపిఐ రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం తాసిల్దార్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు, కొణిజర్ల మండల మాజీ జడ్ పి టి సి దొండపాటి రమేష్, జిల్లా కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాలకు ఎన్నికలు జరగకుండా కాలాన్ని గడిపేస్తూ సహకార సంఘాలను నామినేట్ ద్వారా పాలక మండలి ఏర్పాటు చేయాలని ఆలోచన విధానాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని, రైతుల పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోళ్లు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని తెలిపారు. రైతుల ఇబ్బంది పడుతున్న ప్రభుత్వ పాలకులు అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం దురదృష్టకరమని వారి ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు రెండు లక్షల పైనున్న పంట రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి రెండు లక్షల వరకు రుణాలు ఉన్న రుణాలను మాఫీ చేయటంతో రైతులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని వారి పేర్కొన్నారు. రాష్ట్రంలో పంటల భీమా పథకాన్ని ఏర్పాటు చేసి అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు భరోసా రబీ పంటకు పూర్తిస్థాయిలో ఇవ్వాలని వారు కోరారు. రానున్న ఖరీఫ్ సీజన్లో ముందస్తు ప్రణాళిక ద్వారా వ్యవసాయ సంఘాన్ని బలోపేతం చేసినందుకు ప్రభుత్వాలు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని వారి రైతు సంఘం తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు స్వర్ణ రమేష్, రైతు సంఘం మండల కార్యదర్శి తండు సోమయ్య, చింతల ఆదినారాయణ, కొమ్మినేని నరసింహారావు, అడపా భాస్కరరావు, దడిపిన్ని వెంకటేశ్వర్లు, సీతారాములు, శ్రీను, గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఉపాధ్యక్షుడిగా 'గడ్కోల్ ప్రభాకర్' ఎన్నిక



(నిజామాబాద్ రూరల్ / సిరికొండ. నేటి శుభోదయ ప్రతినిధి):నిజామాబాద్ జిల్లా ఉద్యమ చరిత్రలో మరో మైలురాయిలిద అఖిల భారత ఐక్య రైతు సంఘం జాతీయ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన కామ్రేడ్ ఉప్పల ప్రభాకర్ ఈ సందర్భంగా మాస్ లైన్ ప్రజా పంధా ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘము రాష్ట్ర కార్యదర్శి పిట్ల రామ కృష్ణ గారు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా ఉద్యమ ప్రస్థానంలో చెరగని ముద్ర వేసిన నాయకుడు, ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షులు మరియు మాస్ లైన్ (ప్రజా పందా) రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కామ్రేడ్ ఉప్పల ప్రభాకర్ (గడ్కోల్ ప్రభాకర్) గారు జాతీయ స్థాయి బాధ్యతలకు ఎంపికయ్యారు. ఆయన జాతీయ ఉపాధ్యక్షుడిగా ఎన్నిక కావడం పట్ల ఈ ప్రాంత ప్రజలు మరియు ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేస్తూ విప్లవ శుభాకాంక్షలు తెలుపుతున్నారు.ఐదు దశాబ్దాల పోరాట ప్రస్థానం:ప్రజల మనిషిగా గుర్తింపు: 1977-78 కాలంలో గడ్కోల్ ప్రాంతానికి రైతు కూలీ ఉద్యమ నిర్మాణానికి వచ్చిన ఆయన, అట్టడుగు వర్గాల పక్షాన నిలిచి ప్రజలచే "గడ్కోల్ ప్రభాకర్"గా పిలవబడ్డారు.అక్షరాస్యత - చైతన్యం: దశాబ్దాల కాలం పాటు రాత్రి బడులు నిర్వహిస్తూ, ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యాలకు మరియు పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా గ్రామ గ్రామాన రైతు కూలీ సంఘాలను నిర్మించారు.భూ పోరాటాల సారథి: సుమారు 1500 ఎకరాల భూమికి పట్టాలు సాధించి నిరుపేదలకు అండగా నిలిచారు. ముఖ్యంగా సిరికొండ సర్వే నంబర్ 532 వంటి భూ సమస్యలపై నేటికీ నిరంతర పోరాటం సాగిస్తున్నారు.ఉద్యమ రక్షణ: కమ్మర్పల్లి, ఆర్మూర్, భీంగల్ ప్రాంతాల్లో ఉద్యమానికి విఘాతం కలిగించే శక్తులను అడ్డుకోవడంలో దళ కమాండర్గా ఆయన పోషించిన పాత్ర చిరస్మరణీయం.జాతీయ స్థాయి ఆకాంక్ష:జాతీయ స్థాయిలో విడివిడిగా ఉన్న రైతు సంఘాలను ఏకం చేసి, దేశవ్యాప్త రైతు పోరాటాలకు గడ్కోల్ ప్రభాకర్ గారు సరైన దిశానిర్దేశం చేస్తారని ఈ సందర్భంగా ఆకాంక్షిస్తున్నాం. ఎంత ఎదిగినా ఈ ప్రాంతంపై ఆయనకున్న మమకారం, నిరంతర అన్వేషణ మరువలేనివి.మరోసారి కామ్రేడ్ గడ్కోల్ ప్రభాకర్ గారికి విప్లవ అభినందనలు. తెలిపారు ఈ కార్యక్రమం లో బి. బాజన్న వఇ సర్పంచ్ గడ్కోల్ గారు పిట్ల రమ హుస్సేన్ నగర్ గారు పలువురు పాల్గొన్నారు

# పకృతి సంపదను కాపాడుకుందాం



మంజుల పత్తిపాటి ఖమ్మం, నేటి శుభోదయ ::: పకృతి సంపదను కాపాడుకుందాం అని మంజుల పత్తిపాటి పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా, మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంజుల పత్తిపాటి గురువారం పత్రిక ప్రతినిధులతో మాట్లాడారు. ప్రకృతిని మనిషి స్వార్థంతో నాశనం చేస్తున్న విధానం, భవిష్యత్తులో మరింత భయంకర పరిస్థితులకు దారితీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. "ఎల్ నినో" వంటి ప్రకృతి మార్పులు కేవలం శాస్త్రవేత్తలు చెప్పే పదాలు మాత్రమే కావని, మనిషి చేసిన తప్పుల ఫలితంగా ప్రకృతి ఇస్తున్న హెచ్చరికలని అన్నారు. అడవుల నరికివేత, పెరుగుతున్న కాలుష్యం, పచ్చని పంట పొలాలను వెంచర్లుగా మార్చడం వల్ల ప్రకృతి సమతుల్యత పూర్తిగా దెబ్బతింటోంది.మనం కోసే ప్రతి చెట్టు రేపటి తరానికి తీసేస్తున్న ఒక ఊపిరి, మనం పూడ్చేస్తున్న ప్రతి చెరువు భవిష్యత్తు దాహానికి కారణం. మనం కాలుష్యంతో నింపుతున్న ప్రతి గాలి మన పిల్లల ఆరోగ్యాన్ని కబళిస్తోంది. ఈరోజు ఎండలు తీవ్రరూపం దాల్చి, పల్లెల్లో వృద్ధులు, చిన్నారులు బయటకు రావడానికి కూడా భయ పడుతున్నారు. రైతు వాన కోసం ఎదురుచూస్తే అకాల వర్షాలు పంటలను నేలమట్టం చేస్తున్నాయి. మరోవైపు వరదలు వస్తే పేదవాడి గుడిసె కొట్టుకుపోతోంది. చివరకు బాధపడేది సామాన్యుడే అని అన్నారు. ప్రకృతి మన తల్లి, తల్లిని కాపాడాల్సింది పోయి గాయపరుస్తున్నాం. భూమి ఏడుస్తోంది. ఆ ఏడుపే ఈ ఎండలు, ఈ వరదలు, ఈ తుఫాన్లు. ఇప్పటికైనా ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి దాన్ని సంరక్షించి, ప్రకృతిని కాపాడే దిశగా ముందుకు రావాలి" ఆమె పిలుపునిచ్చారు.

# ఖమ్మం కార్పొరేషన్ లో అంతా నిర్లక్ష్యం

**అధికార బలం - అధికారుల చెలిమి..! ఖమ్మం కార్పొరేషన్ లో జరిగే పనులలో అంతా నాసిరకంఅధికారుల వత్తాసు.. గుత్తేదారుల ఇష్టారాజ్యం..!- ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ కళాశాల ముందు నడుస్తున్న ఫుట్ పాత్ పనులలో అంతా నాసిరకం- మున్సిపల్ కార్పొరేషన్ అంతా అవినీతిమయం- మంత్రి తుమ్మల, ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ ఎ.దృష్టి సారించాలి . ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయుఎంఎల్) పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ బాజీ బాబా**



ఖమ్మం, నేటి శుభోదయ ::: అధికార బలం అధికారుల చెలిమితో గుత్తేదారులు, తమ ఇష్టారాజ్యంగా ఖమ్మం కార్పొరేషన్ లో పనులు కొనసాగిస్తున్నారని, అధికారులకు కమిషన్ లు ఇచ్చి బిల్లులు పొందుతున్నారని, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ బాజీ బాబా విమర్శించారు. ఖమ్మం నగరంలో జరుగుతున్న పలు పనులు నాసిరికంగా జరుగుతున్నాయని, సదరు ఖమ్మం కార్పొరేషన్ డిఈ, ఏఈ ల దృష్టికి పలుమార్లు తీసుకు వెళ్లినా కూడా ఫలితం లేకుండా పోయిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు గుత్తేదారులతో కుమ్మక్కై నాసిరకం పనులు జరిగినా కూడా వారికి త్వరితగతిన బిల్లులు చేయించి వారికి రావలసిన కమిషన్ వారు దండుకుంటున్నారనీ అని ఆయన అన్నారు. నాసిరకం పనులతో ప్రజా ధనం దుర్వినియోగం జరుగుతుందని ఆయన దుయ్యబట్టారు.ఖమ్మం కార్పొరేషన్ అధికారుల పనితీరు ఎలా ఉంది అంటే, సైడ్ డ్రెయిన్ కు వైబ్రేటర్ పెట్టకపోవడం వల్ల పెద్ద ఎత్తున పెచ్చులు, గ్యాప్ లు ఉండటాన్ని గుర్తించి సదరు ప్రదేశంలో నుండి ఫోటోలు అధికారులకు ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ బాజీ బాబా పంపించడంతో, అధికారులు మేల్కొన్నారు.ఖమ్మం నగరంలోని వరద నీటిని బయటకు పంపేందుకు పెద్ద ఎత్తున కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన సైడ్ డ్రైన్ కు ప్లాస్టింగులు చేపించిన చరిత్ర ఖమ్మం కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులకు ఉందని ఆయన అన్నారు.ప్రస్తుతం ఖమ్మం కార్పొరేషన్ ప్రతిష్టాత్మకంగా ఫుట్ పాత్ నిర్మాణాన్ని ఇల్లందు క్రాస్ రోడ్ లో ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ ఎదురుగా పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులలో నాణ్యతకు తిలోదకాలు తొక్కుతూ, గుత్తేదారు ఇష్టారాజ్యంగా తమ పనులను కొనసాగిస్తున్నారు.ఫుట్ పాత్ పనులలో కనీసం ఇసుక వాడటం లేదని అదేమిటి అని అడిగితే అధికారులను అడగండి. అంటూ సమాధానాలు వస్తున్నాయని, కనీసం ఫుట్ పాత్ బిళ్ళల జాయింట్ చేయడానికి కూడా ఇసుక ఎక్కడా కూడా వాడకుండా కోట్ల రూపాయల పనులను చేస్తున్నారని ఆయన అన్నారు. జరుగుతున్న పనులలో నాణ్యత లేదని సదరు ఇంజనీరింగ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సందర్భంలో వారు మళ్లీ అధికార పార్టీ రాజకీయ నాయకుల చేత ఫోన్లు చేయించి, ఫిర్యాదు చేసిన వారిపై ఒత్తిళ్లు తీసుకొస్తున్నారని, నాసిరకం పనులతో బిల్లులు అందించి కాంట్రాక్టర్ల వద్ద నుండి కమిషన్లు దండుకుంటూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ, కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులు తమ ఇష్టారాజ్యంగా ఒంటెద్దు పోకడలు పోతున్నారని ఆయన విమర్శించారు. దీనిపై వెంటనే కమిషనర్ చర్యలు తీసుకోవాలని జరుగుతున్న పనులను పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ పార్టీ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు తెలుపుతామని ఆయన తెలిపారు. కనీసం పరిస్థితిని జరుగుతున్న పనితీరు విధానాన్ని వివరిద్దాం అడుగుదాం అని ఫోన్ చేసినా కూడా సదరు ఖమ్మం కార్పొరేషన్ డిఈ ఫోన్ కూడా ఎత్తే పరిస్థితిలో లేరని ఆయన అన్నారు. దీనిపై ఉన్నత అధికారులు అదేవిధంగా జిల్లా మంత్రి ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.





# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

**: తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిం.- జూన్ 2 నుంచి రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రారంభం.- ధరణి, సాదా బైనామా సమస్యలను భూ భారతి ద్వారా పరిష్కరిస్తాం - ఏదులాపురం మున్సిపాలిటీలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి .పొంగులేటి**




ఖమ్మం, ఏదులాపురం, నేటి శుభోదయ ::: ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి గురువారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదాలతో ప్రజా ప్రభుత్వం మూడో సంవత్సరంలోకి అడుగుపెట్టిందని తెలిపారు. పేద ప్రజలకు అండగా నిలవడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతులు, మహిళలు, నిరుద్యోగ యువత సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజుల్లోనే అధికారులను ప్రజల వద్దకు పంపించి సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కార చర్యలు చేపట్టామని తెలిపారు. రెండేళ్ల పాలన అనంతరం మళ్లీ ప్రజల వద్దకే అధికారులను పంపిస్తూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. పాలేరు నియోజకవర్గంలో ప్రతి మండలాన్ని మూడు క్లస్టర్లుగా, మున్సిపాలిటీని రెండు క్లస్టర్లుగా విభజించి ప్రజాదర్బార్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటివరకు 11 క్లస్టర్ల కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు. ప్రతి దరఖాస్తుపై అధికారులకు పూర్తి జవాబుదారీతనం ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. కొన్ని సమస్యలను ఇక్కడికక్కడే పరిష్కరిస్తామని, మరికొన్ని సమస్యలకు కొంత సమయం పట్టవచ్చని తెలిపారు. అయితే ప్రతి అర్హత గల దరఖాస్తును నిబంధనల ప్రకారం మూడు నెలల్లోగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకున్నామని అన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ, పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మిస్తున్నామని తెలిపారు. గురుకుల పాఠశాలల్లో డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మొటిక్ ఛార్జీలను 200 శాతం పెంచామని చెప్పారు. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తూ, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్కు 500 బోనస్ కూడా అందిస్తున్నామని పేర్కొన్నారు. రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వమిదేనని స్పష్టం చేశారు.గత పదేళ్లలో పేదలకు ఇళ్లు ఇవ్వలేదని, అయితే తమ ప్రభుత్వం తొలి దశలోనే లక్షలాది ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని తెలిపారు. ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా నిధులు జమ చేస్తున్నామని చెప్పారు. జూన్ 2 నుంచి రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రారంభమవుతుందని, అనంతరం మూడవ, నాల్గవ విడత ఇళ్లను కూడా మంజూరు చేస్తామని వెల్లడించారు. ప్రతి అర్హులైన కుటుంబానికి ఇంటి నిర్మాణానికి 5 లక్షల సహాయం రాజకీయాలకు అతీతంగా అందిస్తామని స్పష్టం చేశారు.ప్రజాదర్బార్ కార్యక్రమాల్లో ఎక్కువగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు వస్తున్నాయని, గత ప్రభుత్వం ఇళ్లు నిర్మించకపోవడమే దీనికి కారణమని పేర్కొన్నారు. ప్రభుత్వం నిధులను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తుండటంతో ప్రజల్లో విశ్వాసం పెరిగిందన్నారు.ధరణి కారణంగా ఏర్పడిన భూ సమస్యలను భూ భారతి ద్వారా పరిష్కరిస్తున్నామని తెలిపారు. సాదా బైనామా దరఖాస్తులను కూడా ప్రభుత్వం అర్హత ప్రకారం పరిష్కరిస్తుందని చెప్పారు. త్వరలో పెండింగ్లో ఉన్న సాదా బైనామా భూ సమస్యలను పరిష్కరిస్తామని వెల్లడించారు.నిరుద్యోగ యువతకు తొలి ఏడాదిలోనే 70 వేలకు పైగా ఉద్యోగాలు కల్పించామని మంత్రి తెలిపారు. పారదర్శకంగా పరీక్షలు నిర్వహించి ఎలాంటి లీకులు లేకుండా ప్రతిభావంతులైన అభ్యర్థులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో నిరుద్యోగ యువతకు మరిన్ని శుభవార్తలు అందిస్తామని తెలిపారు. జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఏదులాపురం మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం మున్సిపాలిటీ పరిధిలో తొలి ప్రజాదర్బార్ కార్యక్రమమని తెలిపారు. ఇప్పటివరకు గ్రామాల వారీగా క్లస్టర్ స్థాయిలో ప్రజాదర్బార్ కార్యక్రమాలు నిర్వహించామని, ఆ కార్యక్రమాల ద్వారా సుమారు 16 వేల దరఖాస్తులు స్వీకరించినట్లు వెల్లడించారు.మంత్రి ఆదేశాల మేరకు ప్రతి దరఖాస్తును అత్యంత ప్రాధాన్యంతో పరిశీలిస్తున్నామని, నిబంధనలు, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు జయలక్ష్మి, మమత మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం వచ్చాక తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైందని, ప్రస్తుతం సొంత ఇంట్లో ఆనందంగా జీవిస్తున్నామని తెలిపారు. అలాగే అర్హులైన పేద కుటుంబాలకు రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం వంటి పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. ఈ పథకాల ద్వారా ప్రతి నెల సుమారు 4 వేల రూపాయల వరకు ఆదా అవుతోందని వారు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, మునిసిపల్ కమీషనర్, జిల్లా అధికారులు, వార్డ్ మెంబర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లోకి వలసలు

మునిగేపల్లి సర్పంచ్, ఐదుగురు వార్డు సభ్యుల చేరిక



ఖమ్మం, నేటి శుభోదయ :::పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలంలో అధికార పార్టీలోకి వలసలు ఊపందు కున్నాయి. మునిగేపల్లి సర్పంచ్ గంగా స్రవంతి తన అనుచర వర్గంతో కలిసి గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఖమ్మంలోని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఐదు నెలల క్రితం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి సర్పంచ్‌గా గెలుపొందిన గంగా స్రవంతి, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. సర్పంచ్‌తో పాటు ఆమె వెన్నంటి గెలిచిన ఐదుగురు వార్డు సభ్యులు, గ్రామ ముఖ్య నాయకులు, వివిధ పార్టీలకు చెందిన సుమారు 50 కుటుంబాల వారు మంత్రి సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేస్తామని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# యుపిఎస్ గణేశ్వరం పాఠశాలలో ఘనంగా జయశంకర్ బడి బాట తల్లిదండ్రుల సమావేశం



ఖమ్మం, నేటి శుభోదయ ::: మన గ్రామంలో మన పిల్లల కోసం మెరుగైన విద్య కోసం మనందరం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. గురువారం గ్రామంలో అన్ని వర్గాల ప్రజలతో కలిసి నిర్వహించారు. తదనంతరం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ కే రఫిక్ పాషా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ బి నాగేశ్వరావు మాట్లాడుతూ మీ అందరి కృషి వల్లనే మన పాఠశాల పిల్లలు అందరు చదువుతున్నారు. భవిష్యత్తులో కూడా మన గ్రామంలో పిల్లలందరికీ మండలంలో మన పాఠశాల ఎక్కువ మంది విద్యార్థుల పాఠశాలగాఈ ఉండాలని కోరారు. తదనంతరం ఈ పాఠశాల నుండి గురుకుల పాఠశాలకి ఎంపికై 2019-2020 లో గురుకుల పాఠశాలలో చేరి అక్కడ చదివి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు ఎల్ గోపాల్ రావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. 567మార్కు లు సాధించిన బి మేఘనకు, 537 మార్కులు సాధించిన జోక్ అశ్వినికి, 527 మార్కులు సాధించిన కే నందిని కి, 507 మార్కులు సాధించిన బి శరత్ కు గ్రామ సర్పంచ్ నాగేశ్వరరావు , ఉపాధ్యాయులు ఎల్ గోపాలరావు, ఎస్ కె రెపిక్ భాష, ఎన్ వెంకటేశ్వరరావు, మజార్, ఏ విజయలక్ష్మి లచే ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ముఖ్యంగా అప్పుడు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గురుకుల పరీక్షల కోసం సన్నద్ధం చేసిన మజ్హార్ మేడంకి, విజయలక్ష్మి కి, ఎల్ ఎల్ గోపాల్ రావు కు మేము రుణపడి ఉన్నామని పిల్లల తల్లిదండ్రులైన జోగు ఆదినారాయణ చెప్పడం జరిగింది. అదే విధంగా గ్రామ విద్యా అభిమాని కుర్ర శీను మాట్లాడుతూ మన బడిలో చదువుకుంటూ మనబడిలో స్లీపర్ గా చేస్తున్న లక్ష్మీ కుమారుడు ఎక్కువ మార్కులు రావటం సంతోషమని మనందరం పైకి రావాలని మంచి పేరు రావాలని విజయం కోసం ప్రధాన కారణమని కొర్ర శీను అన్నారు. చివరగా గోపాలరావు మాట్లాడుతూ ఈ పాఠశాల అభివృద్ధి కోసం నేను అనేక రకాలుగా కృషి చేయడం జరిగిందని, పిల్లలకు కావాల్సిన బలపం, పలకలు, టై, బెల్టు, వాటర్ బాటిల్స్, నోటు పుస్తకాలు, బూట్లు, ప్లేట్స్, గ్లాసులు, ఆటల్లో గెలుపొందిన వారికి బహుమతులు దాతల సహకారంతో తెచ్చి ఇవ్వడం జరిగిందని గోపాలరావు అన్నారు. ఏది ఏమైనా మన పాఠశాల మన పిల్లల కోసం మనందరం కష్టపడి పిల్లలకు సంఖ్య పెంచి మండలంలోని మంచి పాఠశాలగా గుర్తింపు తీసుకురావాలని కోరుకుంటూ ఈ సమావేశాన్ని ముగించడం జరిగింది.



## రైతులను ఆగం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**– కాకర్లపల్లి కొనుగోలు కేంద్రంలో సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర ఆగ్రహం**



ఖమ్మం, సత్తుపల్లి, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గురువారం సందర్శించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్ర స్థాయిలో అడిగి తెలుసుకున్నారు. వరి, మొక్కజొన్న కొనుగోళ్లలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఈ సందర్భంగా మండిపడ్డారు. కొనుగోళ్లు ప్రారంభమైన 45 రోజుల తర్వాత ఇప్పుడు మంత్రులు క్షేత్రస్థాయి పర్యటనలు చేయడం ప్రభుత్వం రైతుల పట్ల ఎంత చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందో అర్థమవుతోందన్నారు. కేసీఆర్ హయాంలో కోతలకు ముందే సమీక్షలు నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి గింజ కొనుగోలు చేశారని గుర్తు చేశారు. కరోనా సమయంలో కూడా రైతులను ఆదుకున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు.ప్రభుత్వం కావాలనే కొనుగోళ్లు ఆలస్యం చేయడంతో రైతులు ప్రైవేట్ మిల్లర్లను ఆశ్రయించి ఆంధ్రప్రదేశ్‌లోని మండపేట, పెద్దాపురం ప్రాంతాలకు పచ్చి వడ్లు అమ్ముకోవాల్సిన పరిస్థితి



వచ్చిందన్నారు. మొక్కజొన్న కొనుగోళ్లు చేపట్టకపోవడంతో రైతులు క్వింటాకు రూ.800 వరకు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.హమాలీలు లేక, బస్తాలు లేక, కొనుగోళ్లు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రైతు భరోసా, రైతు బీమా అమలులో కూడా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో రాజకీయ జోక్యం పెరిగిపోయిందని, కాంగ్రెస్ నాయకులు చెప్పిన వారికే బస్తాలు, కొనుగోళ్లు జరుగుతున్నాయని ఆరోపించారు.సత్తుపల్లి డివిజన్‌లో భారీగా ధాన్యం ఉన్నప్పటికీ కొనుగోళ్లు సక్రమంగా జరగడం లేదని, ప్రైవేట్ మిల్లర్లు రైతులను దోచుకుంటున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం తప్పుడు వైఖరిని విడనాడి మిగిలిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాకర్లపల్లి గ్రామ రైతులు, సత్తుపల్లి మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రజా ప్రతినిధుల అభినందన




సత్తుపల్లి , నేటి శుభోదయ ::: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్లపాడు విద్యార్థులు2025-26 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షలలో ప్రతిభ చూపగా మర్లపాడు గ్రామ సర్పంచి ఆంద్రయ్య వారిని సత్కరించారు. వివరాలలోకి వెళితే గత విద్యా సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు మార్చి నెలలో జరిగిన వార్షిక పరీక్షలలో విశేష ప్రతిభను చూపారు.వీరిలో బి.మన్విత 600 మార్కు లకు గాను 553 మార్కులు సాధించి వేంసూరు మండలంలొ ద్వితీయ స్థాయిలో నిలవగా,మండల తృతీయ స్థానాన్ని 551 మార్కులతో పి.రుష్మిత కైవసం చేసుకుంది. తరువాత బి.యశస్విని 524 మార్కులు,కర్రి కీర్తన 514,కర్రి మౌనిక 512 మార్కులు పాఠశాల స్థాయిలో సాధించిన వారిలో ఉన్నారు.వీరికి భీమిరెడ్డి నారాయణ రెడ్డి, సుశీలమ్మ దంపతుల జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు నగదు బహుమతులు అందచేశారు.అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను సమావేశంలో ఘనంగా సత్కరించారు. ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అతిధులు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా పరంగా అందచేస్తున్న ఉచిత సదుపాయాలను వినియోగించుకుని విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీకాంత్,తిరుపతిరావు,ఫకీర్, అనంద కుమార్, కరుణ లతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లోకి వలసలు

**– మునిగేపల్లి సర్పంచ్, ఐదుగురు వార్డు సభ్యుల చేరిక**



ఖమ్మం, నేటి శుభోదయ ::: పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలంలో అధికార పార్టీలోకి వలసలు ఊపందుకున్నాయి. మునిగేపల్లి సర్పంచ్ గంగా స్రవంతి తన అనుచర వర్గంతో కలిసి గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఖమ్మంలోని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది.ఐదు నెలల క్రితం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి సర్పంచ్‌గా గెలుపొందిన గంగా స్రవంతి, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. సర్పంచ్‌తో పాటు ఆమె వెన్నంటి గెలిచిన ఐదుగురు వార్డు సభ్యులు, గ్రామ ముఖ్య నాయకులు, వివిధ పార్టీలకు చెందిన సుమారు 50 కుటుంబాల వారు మంత్రి సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేస్తామని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగా స్రవంతి, గంగా రవి, ఉప సర్పంచ్ గార్లపాటి శంకర్, వార్డు సభ్యులు ముక్క లక్ష్మణ్ , నెల్లూరి వనిజ, అనంతుల రాంబాబు, గుగ్గిళ్ళ వీరబాబు, గ్రామ పెద్దలు రామ బుచ్చయ్య, గంగా శ్రీనివాసరావు, పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ రూరల్ సిరికొండ



(నేటి శుభోదయ ప్రతినిధి )పాఠశాలలో పారాహుషార్ నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని న్యావనంది గ్రామపంచాయతీ పరిధిలోని నారాయణ పల్లి గ్రామంలో గుర్తు తెలియని ఆకతాయిలు విద్య బుద్దులు నేర్పే పాఠశాలలో మద్యం సేవించి తలుపులు కిటికీలు మీటర్ బోర్డు పగలగొట్టినారు రాష్ట్రంలో విద్యా వారోత్సవాలు జరుగుతే ఇక్కడ మాత్రం తాగుబోతుల ఆగడాలు నడుస్తున్నవి సమాజంలో తల ఎత్తుకొని తిరిగేలా చేసే విద్య దేవాలయాన్ని అవమానపరిచిన నిందితులను వెంటనే గుర్తించాలని దీనిమీద జిల్లా విద్యాశాఖ మండల ఈ పోలీసు ఉన్నతాధికారులు ఎమ్మార్వో ఎంపీడీవో అధికారులు తక్షణమే చర్య తీసుకుని నిందితుల్ని పట్టుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు

## భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 14,( నేటి శుభోదయ ),భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామివారిని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రికి దేవస్థానం అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం వేద పండితులు మంత్రికి ఆశీర్వచనం అందజేశారు. స్వామివారి దర్శనం అనంతరం ఆలయ విశిష్టతపై అధికారులు వివరాలు తెలియజేశారు.భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్న మంత్రి రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు సమాచారం. దేవస్థానం అధికారులు, వేద పండితులు, భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## పంది మడుగు గ్రామంలో ఘనంగా చలివేంద్రం ప్రారంభం



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి) :ఈరోజు పంది మడుగు గ్రామ పంచాయతీ ఆవరణలో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తిని తీర్చేందుకు సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో, వారి సహాయ సహకారాలతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గౌరవ పెద్దపల్లి డిసిపి శ్రీ భూక్యా రామ్ రెడ్డి నాయక్ ఖూలా గారి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జె. గోవిందు , కాంగ్రెస్ పార్టీ జిల్లా కోఆర్డినేటర్, స్థానిక సర్పంచ్ మాలోత్ గోవింద్ నాయక్, ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంకటి ఆశిష్, దేశాయ్, మాలోత్ రాములు, మాజీ సర్పంచ్ బాధావత్ రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాలోత్ రవి, గ్రామ ఎణజ సభ్యులు, గ్రామ యువత మరియు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సేవా ట్రస్ట్ అధ్యక్షులు జె. గోవిందు మాట్లాడుతూ సమాజ సేవలో యువత ముందుండాలని, గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, విద్య, ఉపాధి మరియు సేవా కార్యక్రమాల వైపు అడుగులు వేయాలని సూచించారు. డ్రగ్స్ వంటి సామాజిక సమస్యలను నిర్మూలించేందుకు యువత చైతన్యవంతంగా ముందుకు రావాలని ఆయన అభిప్రాయపడ్డారు.గౌరవ డిసిపి శ్రీ భూక్యా రామ్ రెడ్డి నాయక్ ఖూలా మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలకు చల్లని తాగునీరు అందించడం ఎంతో పుణ్యకార్యమని తెలిపారు. అలాగేఎండాకాలంలో శరీరానికి తగినంత నీరు అవసరం. ఆక్సిజన్‌తో కూడిన కుండ నీళ్లు త్రాగడం వల్ల శరీరానికి చల్లదనం లభించడంతో పాటు అనేక ఆరోగ్య సమస్యలు తగ్గుతాయి. అందుకే సహజమైన కుండ నీళ్లు త్రాగే అలవాటు పెంచుకోవాలి.అలాగే శ్రీ ధూమ నాయక్ సేవా ట్రస్ట్ చైర్పర్సన్ శ్రీమతి విజయ రామ్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రజల సేవే పరమోన్నత ధర్మమని పేర్కొన్నారు. ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో చలివేంద్రాల ఏర్పాటు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలు జీ+ సేవా ట్రస్ట్ సహాయం తీసుకొని మరెన్నో సేవలు కొనసాగిస్తామని ఆమె వెల్లడించారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చలివేంద్రం ద్వారా గ్రామ ప్రజలకు మరియు ప్రయాణికులకు తాగునీటి సౌకర్యం కల్పించడం పట్ల గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.

## గోదావరి స్నానాల రేవు వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 14,( నేటి శుభోదయం ), భద్రాచలం పట్టణంలోని పవిత్ర గోదావరి నది స్నానాల రేవు వద్ద విషాదకర ఘటన చోటుచేసుకుంది. హనుమాన్ మాల ధారణలో ఉన్న ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం గోదావరి తీరంలో లభ్యమైంది. మృతుడు సుమారు 30 సంవత్సరాల పైబడిన వయస్సు కలిగి ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు.స్థానికుల కథనం ప్రకారం, సదరు వ్యక్తి గోదావరిలో పుణ్యస్నానం ఆచరిస్తుండగా ఒక్కసారిగా కుప్పకూలినట్లు సమాచారం. స్నానం చేస్తున్న సమయంలో ఫిట్స్ (మూర్ఛ వ్యాధి) రావడం వల్ల మృతి సంభవించి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. అయితే నీటిలో మునిగి మరణించారా లేక అనారోగ్య సమస్యతో ప్రాణాలు కోల్పోయారా అన్నది పోస్టుమార్టం నివేదిక అనంతరం స్పష్టత రానుంది.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు లభించకపోవడంతో అపరిచిత వ్యక్తిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆయన చేతిపై వినాయకుడి పచ్చబొట్టు, గుండెలపై శివయ్య పచ్చబొట్టును పోలీసులు గుర్తించారు. మృతుడి వివరాలు తెలిసిన వారు పోలీసులను సంప్రదించాలని కోరారు. భక్తులు, స్థానికులు, పోలీసు సిబ్బంది ఘటన స్థలంలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**ఘనంగా 'బడిబాట'సిరికొండమండలంలోని గడ్కోల్**




(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి):జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం 'బడిబాట' కార్యక్రమాన్ని ఉత్సాహంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు నేడు సకల వసతులతో నిలబడ్డాయని, విద్యార్థులకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్య అందుతుందని పేర్కొన్నారు.?ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపి ఆర్థికంగా భారం పడకుండా, ప్రభుత్వ బడుల్లో చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సండ్ర లత, ఉప సర్పంచ్ సంపత్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా టీజీఎఫ్‌డీసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 14,( నేటి శుభోదయ ),తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గౌరవ తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య ఆధ్వర్యంలో పాల్వంచ మరియు కొత్తగూడెం టీజీఎఫ్‌డీసీ డివిజన్లలో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. కార్యక్రమంలో భాగంగా కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ నిబద్ధతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆవిర్భావ దినోత్సవ కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి కార్పొరేషన్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నిర్వహించిన రక్తదాన శిబిరంలో సిబ్బంది పాల్గొని రక్తదానం చేశారు. కార్పొరేషన్‌లో సేవలందించి పదవీ విరమణ పొందిన ఉద్యోగులను ప్రత్యేకంగా సన్మానించారు.ఈ సందర్భంగా చైర్మన్ శ్రీ పొదెం వీరయ్య మాట్లాడుతూ, కార్పొరేషన్ సిబ్బంది సమిష్టి కృషి, అంకితభావంతో పనిచేయడం వల్లే సంస్థ లాభాల బాటలో కొనసాగుతూ ప్రజల మన్ననలు పొందుతోందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో కార్పొరేషన్ ముందంజలో కొనసాగుతూ రాష్ట్ర అభివృద్ధికి విశేషంగా దోహదపడుతోందని పేర్కొన్నారు. పాల్వంచ, కొత్తగూడెం డీఎంలు, పాల్వంచ ఎఫ్‌డీఓ, కార్పొరేషన్ వివిధ విభాగాల సిబ్బంది, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## భద్రాచలంలో ఘనంగా "కొసల గ్రాండ్" ఓపెనింగ్


**రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.**

**పాల్గొన్న ఎమ్మెల్యే వెంకటరావు, అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 14,( నేటి శుభోదయ ),భద్రాచలం పట్టణంలోని బ్రిడ్జి సెంటర్, లారీ ఆఫీస్ పక్కన అత్యాధునిక అంగులతో నిర్మించిన "కొసల గ్రాండ్" ఓపెనింగ్ ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని రిబ్బన్ కట్ చేసి కోసల గ్రాండ్ నీ ప్రారంభించారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే వెంకటరావు, అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు, భద్రాచలం సర్పంచ్ పూనం కృష్ణ ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోసల గ్రాండ్ నిర్వహకులు చల్లగుళ్ళ నాగేశ్వరరావు వారికి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు పలువురు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి: ఇర్గిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ నాగన్న కుమారుని వివాహ వేడుకల్లో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొన్నారు. జీ=ఖ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ వివాహ కార్యక్రమంలో వధూవరులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం జర్నలిస్టు షౌకత్ అలీ కోడలు వివాహ వేడుకల్లో కూడా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి తదితరులు ఎమ్మెల్యేతో కలిసి పాల్గొన్నారు.

## కంబాలపల్లిలో విద్యార్థులకు నగదు పురస్కారాలు



మహబూబాబాద్ / నేటి శుభోదయ : జిల్లా పరిషత్ హైస్కూల్ కంబాలపల్లిలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదవ తరగతి పరీక్షల్లో అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థులకు గురువారం ఘనంగా నగదు పురస్కారాలు, మెమెంటోలు అందజేశారు. ఉపాధ్యాయుడు రామసాయం శ్రీధర్ రెడ్డి చొరవతో నూకల కృష్ణారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాత నూకల మహేందర్ రెడ్డి ఈ ప్రోత్సాహక బహుమతులను అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి గిరిజ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాట్లాడిన ఆమె, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక వసతులు, అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. విశిష్ట అతిథిగా హాజరైన దాత నూకల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, కంబాలపల్లి పాఠశాల తన జీవితానికి పునాది వేసిందని, ఈ పాఠశాల అభివృద్ధికి సహకరించడం ఆనందంగా ఉందన్నారు. రాబోయే 25 సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను తమ కుటుంబం ప్రోత్సహిస్తుందని హామీ ఇచ్చారు. పేద విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించి ఉన్నత హోదాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన నిత్యశ్రీకి రూ.10,000, కుమారి ఇందుకు రూ.6,000, జస్వంత్ కుమార్ మరియు సాయి సాయినాథ్‌లకు రూ.4,000 చొప్పున నగదు బహుమతులు అందజేశారు. అలాగే ఇతర ప్రతిభావంతులైన విద్యార్థులకు రూ.2,000 చొప్పున మొత్తం సుమారు రూ.35 వేల నగదు ప్రోత్సాహకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చీరిక వసంత ఉపేందర్ రెడ్డి, చీరిక వేణు రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, ఉపాధ్యాయులు ఉప్పలయ్య, శ్రీనివాసరావు, సతీష్ కుమార్, సోమేశ్వర్, మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, వీరభద్రం, యుగేందర్, ఆవునూరి రవి, గ్రామస్తులు ఏలియా, పొల్లు వెంకటరెడ్డి, చప్పిడి సైదులు, కొంపెల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ సభ్యుల ఐక్యతతో భవన నిర్మాణం

**అభివృద్ధిపైనే ప్రధాన దృష్టి..**

**నిజామాబాద్ కార్పొరేషన్ కు రింగు రోడ్డు అవసరం..**

**కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్..**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 14 నేటి శుభోదయ :ప్రభుత్వంపై ఆధారపడకుండా కాలనీవాసులు ఐక్యతతో కమ్యూనిటీ హాల్ నిర్మించుకోవడం అభినందనీయమని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు.ఓల్డ్ ఎన్జీవోస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన కమ్యూనిటీ భవనాన్ని గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....నగరంలోని అన్ని డివిజన్లలోకెల్లా అత్యధికంగా వ్యాపారులు,మేధావులు,విద్యావంతులు ఎన్జీవోస్ కాలనీలో ఉన్నారన్నారు.అందరి కృషితోనే అద్భుతమైన నిర్మాణం జరిగిందన్నారు.ప్రభుత్వ



సహకారం కూడా ఉండాలని,తన ఎమ్మెల్యే ఫండ్ వచ్చిన తర్వాత తన వంతు సహకారం అందిస్తానన్నారు.తన ట్రస్టు ద్వారా సాయం అందించడం సంతోషంగా ఉందన్నారు.ఇప్పటికే పాత పనులపై అనేకసార్లు మంత్రులు అధికారుల దృష్టికి తీసుకెళ్లానన్నారు.తొందర్లో సీఎం ని కలిసి నగరాభివృద్ధి కోసం లేఖను అందించనున్నట్లు చెప్పారు.ఎలక్షన్ల ముందే రాజకీయమని,తర్వాత అందరినీ కలుపుకొని అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు.ఎంపీ ధర్మపురి అరవింద్ సహకారంతో కేంద్ర నిధులు పుష్కలంగా అందుతున్నాయన్నారు.రాష్ట్రంలో మూడు జిల్లాలకు రింగ్ రోడ్డు కేటాయించారన్నారు.కానీ నిజామాబాద్ కి కేటాయించకపోవడం దురదృష్టకరమని వాపోయారు.రాష్ట్రంలో వరంగల్ తర్వాత అతిపెద్ద నగరం నిజామాబాద్ అని,అయినా మంజూరు చేయలేదన్నారు.అలాగే రాష్ట్రంలో ఒక్క రూపాయి కూడా స్పెషల్ ఫండ్ మంజూరు కానీ నియోజకవర్గశీ నిజామాబాద్ ఒక్కటేనన్నారు.పక్కనే ఉన్న రూరల్ కు అందజేస్తున్నారు కానీ ఇందురుపై వివక్ష చూపుతున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ ఉమారాణి,నూడా చైర్మన్ కేశ వేణు,వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్,కార్పొరేటర్లు జ్యోతి,మురళి,నాగోల్ల లక్ష్మీనారాయణ,పరమేశ్వర్,మఠం పవన్,ప్రవీణ్ గౌడ్,అసోసియేషన్ అధ్యక్షుడు పోతనకర్ లక్ష్మీనారాయణ,ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ,ఉపాధ్యక్షులు వాసు,శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి జీవన శైలి పై ప్రతి ఒక్కరూ ఆత్మ పరిశీలన చేసుకోవాలి

**నేటి సమాజానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచన**



ఖమ్మం, నేటి శుభోదయ ::: (మాధవరావు యెగినాటి , "నేటి శుభోదయ" తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కో ఆర్డినేటర్ ) ::: నా చిన్నపుడు మాది ఉమ్మడి కుటుంబం అని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం ఆయన ను గండుగులపల్లి లో కలిసిన సందర్భంగా మాట్లాడిన మాటలు కొన్ని. ఇంట్లో అందరికీ వంట చేయడం, గేదెలకు పాలు తీయడం ఇలా ఇంటి నిర్వహణ అంతా రోజు ఒక పండుగ వాతావరణం లాగా ఉండేది. ఇంటి పనులు అజమాయిషీ మా నాయనమ్మ చూసుకునేవారు. ఏమి చదువుకున్నదో తెలియదు కానీ ఎవరికీ ఏ ఇబ్బంది లేకుండా చేసుకునేది అని మంత్రి తుమ్మల వివరించారు. సంక్రాంతి పండుగ వస్తుంది అంటే నేతి అరిసెలు చేయడానికి, రెండు నెలల ముందు నుంచి నెయ్యి చేసుకొని దాచుకునే వారు. అప్పుడు నాకు తెలిసి ఇన్ని ఎక్కువ సరుకులు కొనాల్సి వచ్చేది కాదు అని తెలిపారు. కూరగాయలు, పండ్లు అన్ని పండించుకునే వారు. కావలసినవి తయారు చేసుకుంటారు. సంవత్సరానికి ఒకటి రెండు సార్లు ఏలూరు(ఖమ్మం కంటే ఏలూరు దగ్గర) వెళ్లి సరుకులు తీసుకుని వచ్చేవారు. వాటిని సంవత్సరం మొత్తం వాడుకునే వాళ్ళం అని తెలిపారు. రాజకీయాల్లోకి రాకముందు వ్యవసాయం మీద ఎక్కువ సమయం కేటాయించే వాడిని అని చెప్పారు. అనుకోకుండా రాజకీయాల్లోకి రావడంతో ఇంటి భారం, వ్యవసాయం పనులు నా భార్య భ్రమరాంబ చూసుకోవడంతో నేను రాజకీయాలు చేసుకోవడం సులభం అయ్యింది అని తెలిపారు. ఏ రోజు ఇది కావాలి అని ఏనాడూ అడగలేదు. మళ్ళీ ఇప్పుడు వ్యవసాయం బాధ్యతలు చూసుకుంటున్నాను అని తెలిపారు. నాటికీ నేటికీ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ లో చాలా మార్పులు గమనించాను అని తెలిపారు. ఒకటి, రెండు వస్తువులు అంగడిలో కొనుక్కునే దగ్గర నుండి ఈ రోజు ప్రతి వస్తువు కొనుక్కోవలసిన పరిస్థితిలో జీవిస్తున్నాం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఖచ్చితంగా మన జీవన శైలి మార్చుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ అంశంపై ప్రతి ఒక్కరూ ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన అవసరం ఉన్నది అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వివరించారు.

## నర్సింగ్ ఆఫీసర్ కు సేవా సృజన పురస్కారం




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రిలో నర్సింగ్ సూప రింటెండెంట్ గా పని చేస్తున్న ఎ. స్వరూపా రాణికి ప్రతిష్ఠాత్మక సేవా సృజన పురస్కారం (2026) ను అందుకున్నారు.అంతర్జాతీయ నర్సుల దినోత్సవంను పురస్కరించుకుని తెలంగాణ నర్సెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలో స్వరూపరాణికి పురస్కారం అందుకున్నారు.హైద్రాబాద్ లోని రవీంద్రభారతిలో గురువారం జరిగిన కార్యక్రమంలో స్వరూప రాణికి




ప్రధానం చేశారు.వైద్య రంగంలో గర్భిణీ లకు స్వరూప రాణి అందిస్తున్న సేవలు,గర్భిణీలు నార్మల్ డెలివరి కావడానికి ఎక్సర్ సైజ్ లను అంకిత భావంతో కూడిన సేవలు, వృత్తి పట్ల ఆమెకు ఉన్న నిబద్ధతను గుర్తించి అసోసియేషన్ అవార్డ్ ను అందజేసింది.అవర్ సక్సస్,అవర్ ఫ్యూచర్ ఎంపవర్డ్ నర్సెస్ సేవ్ లైఫ్స్ అనే నినాదంతో జరిగిన 50వ వార్షికోత్సవ వేడుకలో స్వరూపరాణి అవార్డ్ ను అందుకోవడం అభినందనీయం.ఈ అవార్డ్ ప్రధానోత్సవంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఆదిలక్ష్మి,కోశాధికారి స్వర్ణలత,ప్రధాన కార్యదర్శి లలిత చేతుల మీదుగా స్వరూపరాణి పురస్కారం అందుకున్నారు.ఈసందర్భంగా ప్రభుత్వ హాస్పిటల్ ఉద్యోగులు స్వరూపరాణికి అభినందలు తెలియజేశారు.

## మహిళ భవనం నిర్మాణ శంకుస్థాపన



(నిజామాబాద్ రూరల్, సిరికొండ, నేటి శుభోదయ ప్రతినిధి )ఈరోజు నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు డాక్టర్ ఆర్ భూపతిరెడ్డి గారి ఆదేశాల మేరకు సిరికొండ మండలం ముసినగర్ గ్రామంలో సుమారు ?10 లక్షల విలువగల మహిళ భవనం (వివో బిల్డింగ్) నిర్మాణ పనులను డిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీ వెల్మ భాస్కర్ రెడ్డి గారు శంకుస్థాపన చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ముసినగర్ గ్రామ సర్పంచ్ పిపావత్ లస్కర్ గారు, నిజామాబాద్ రూరల్ యూత్ అధ్యక్షులు మహేందర్ గారు, గ్రామ శాఖ అధ్యక్షులు ధెగవత్ మోహన్ గారు, కొండాపూర్ గ్రామ సర్పంచ్ నీరేటి మానస శ్రీధర్ గారు, సర్పంచ్ తండా సర్పంచ్ శోభ జీవన్ గారు, గడ్డమీద తండా సర్పంచ్ కేతవత్ రాంసింగ్ గారు, సర్పంచ్ సంతోష్ గారు, మోజిరాం గారు, గడ్కోల్ గ్రామ ఉప సర్పంచ్ సంపత్ రెడ్డి గారు, ఉప సర్పంచ్ ధోని మోహన్ గారు, ఉప సర్పంచ్ లైనా శ్రీకాంత్ గారు, రమేష్ గారు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ బంజారా నాయకులు మాలవత్ సంతోష్ నాయక్ గారు, మాజీ ఎంపీటీసీ నౌశీలాల్ గారు, మాజీ సర్పంచ్ భూసా దేవరాజ్ గారు, ఆకుల జగన్ గారు, సన్నీ గౌడ్ గారు మరియు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బండి భగీరథ్ ను తక్షణమే అరెస్టు చేయాలి

**బండి సంజయ్ ను కేంద్ర మంత్రి వర్గం నుండి బర్తరఫ్ చేయాలి.**

**పిఓడబ్ల్యూ, పివై ఎల్ పిడిఎస్యు, ఐఫ్టియు, ఎఐకెఎంఎస్ నాయకుల డిమాండ్**




మహబూబాబాద్ / నేటి శుభోదయ : మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన కేంద్ర మంత్రి కుమారుడు బండి భగీరథ్ పై కేసు నమోదై వారం రోజులు నడుస్తున్నా ఇంతవరకు అరెస్టు చేయకపోవడం శోచనీయమని, తక్షణమే ఫోక్సో నిందితుడైన బండి భగీరథ్ ను అరెస్టు చేయాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం బయ్యారంలో పిఓడబ్ల్యు, పివైఎల్, పిడిఎస్యు, ఐఎఫ్టీయూ ,ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించి బస్టాండ్ సెంటర్లో ధర్నా చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు మోకాళ్ళ మురళీకృష్ణ, పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి పూకే పద్మ, పివైఎల్ రాష్ట్ర నాయకులు తుడుం వీరభద్రం, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి బోనగిరి మధు, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు ఏపూరి వీరభద్రం ప్రసంగిస్తూ మైనర్ బాలికను ప్రలోభ పెట్టి అఘాయిత్యానికి పాల్పడిన బండి సాయి భగీరథ్ ని ఇంతవరకు అరెస్టు చేయలేదని, ఇదే నేరానికి సామాన్యులు వడిగడితే ఆఘ మేఘాల మీద అరెస్టు చేయడం లేదా ఎన్కౌంటర్ చేయడం లాంటి చర్యలకు పాల్పడే పోలీసు యంత్రాంగం కేంద్రమంత్రి తనయుడి విషయంలో ఎందుకు ఉదాసీనంగా ఉంటుందో తెలియజేయాలని డిమాండ్ చేశారు. తీవ్రమైన అత్యాచార నేరస్తున్ని రక్షించడానికి రాసి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని అందులో భాగంగానే నిరసన వ్యక్తం చేసిన వారిని అరెస్టు చేసి నిర్బంధిస్తున్నారని వారు విమర్శించారు. కేసును మాఫీ చేయడానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ బాధితులను పిలిపించుకొని బెదిరించాడని, తన కుమారుడి రక్షణ కోసం నేరాన్ని మాఫీ చేయడానికి కేంద్ర మంత్రి హోదాలో అధికార దుర్వినియోగానికి పాల్పడిన బండి సంజయ్ ని కేంద్ర మంత్రివర్గం నుండి వెంటనే బర్తరఫ్ చేయాలని వారి డిమాండ్ చేశారు. చట్టం ముందు అందరూ సమానులేనని అధికారంలో ఉన్నటువంటి వారి యెడల పోలీసులు ఉదాసీనంగా వ్యవహరించడం సరికాదని వారన్నారు. బండి భగీరథ్ ని అరెస్టు చేసి చట్ట ప్రకారం శిక్షించాలని, లేనియెడల పెద్ద ఎత్తున ప్రజా ఆందోళనకు పూనుకోవాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు నేతగాని రాకేష్, రామగిరి బిక్షం, భానోత్ నర్సింహ, తోకల వెంకన్న, గుడిబోయిన రమేష్, మేకపోతుల నాగేశ్వరరావు, సజ్జా జలంధర్, మెంగు భగవాన్, కొదుమూరి నాగేశ్వరరావు, మేరుగుమల్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ అవగాహన లేకపోతే నిరక్షరాస్యులే

**- కొనసాగుతున్న విద్యా వారోత్సవాలు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక లో భాగంగా విద్యా వారోత్సవాలలో నాలుగో రోజు నాలుగు విభిన్న కార్యక్రమాలు కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా ఆధ్వర్యంలో జరిగాయి. ఇంగ్లీష్- కంప్యూటర్ సైన్స్ విభాగాలు నిర్వహించిన డిజిటల్ ట్రైనింగ్ ఫర్ ఫ్యాకల్టీ కార్యక్రమంలో చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల కంప్యూటర్ విభాగాధిపతి డా.వి.సుదర్శన్ ముఖ్య వక్తగా పాల్గొని ప్రస్తుత డిజిటల్ యుగంలో వేగవంతంగా మారుతున్న సాంకేతిక మాధ్యమాలను అధ్యాపకులు ఎప్పటికప్పుడు అవగాహన తో ఉండాలని సూచించారు . అనంతరం నూతనంగా కళాశాలకు వచ్చిన ఏఈడిపి కోర్సులైన బి.కాం బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇన్సూరెన్స్, బి.ఎస్.సి హెల్త్ కేర్ కోర్సుల అప్రెంటిస్ షిప్ విధి,విధానాలు కోర్సుల తీరుతెన్నుల గురించి కళాశాల విద్యా కమిషనరేట్ నుంచి వచ్చిన ప్రతినిధులు అధ్యాపకుల సందేహాలను నివృత్తి చేశారు.తరువాత కళాశాల భాగ్య హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరోగ్య అవగాహన సదస్సులో మంచుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ జి.చేతన్ వడదెబ్బ,బి.పీ, షుగర్ క్యాన్సర్ గురించి అవగాహన చైతన్యాన్ని కలుగజేశారు.చివరగా ప్రస్తుతం బోధనా రంగంలో ఉన్న కళాశాల పూర్వ విద్యార్థులైన ఇల్లందు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.వై.చిన్నప్పయ్య ,మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవీంద్రారెడ్డి, నేషనల్ బెస్ట్ టీచర్ జిల్లా పాఠశాల మానిటరింగ్ ఆఫీసర్. పెసర ప్రభాకర్ రెడ్డి . వివిధ కళాశాలల్లో పనిచేస్తున్న డిగ్రీ అధ్యాపకులు పాఠశాల విద్యలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల పాల్గొని తమ అపూర్వ జ్ఞాపకాలను పంచుకున్నారు విద్యా వారోత్సవాల వలన తాము చదువుకున్న కళాశాల లో అడుగులు వేయడం గొప్ప స్ఫూర్తినిస్తుందని పాత మధురాలను పంచుకున్నారు అనంతరం ఘనంగా సన్మానించారు..కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ ఏఎల్ఎన్ శాస్త్రి,డా.సీహెచ్ శ్రీనివాస్,ఐ.క్యూఏసి కోఆర్డినేటర్ డా.ఎం.సునంద, కార్యక్రమాల సమన్వయకర్తలు,డా.జి.వీరన్న , చందా సుధాకర్, డా.ఏ నర్సమ్మ డా.షేక గౌసియా బి.వెంకటేశ్వర్లు, డా.కె.నాగేశ్వరరావు,డా.బి.వేణుమాధవ్, వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉపాధి కల్పనా శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

**నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపు...**

**పాల్వంచలో రేపు మెగా జాబ్ మేళా 120 ఉద్యోగ ఖాళీల భర్తీకి కసరత్తు...**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 14,( నేటి శుభోదయ ), జిల్లాలోని నిరుద్యోగ యువతకు ప్రైవేట్ రంగంలో ఉపాధి కల్పించడమే లక్ష్యంగా జిల్లా ఉపాధి కల్పనా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీన (శనివారం) పాల్వంచలో భారీ జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. పాల్వంచ పట్టణంలోని గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ ప్రాంగణంలో శనివారం ఉదయం 10 గంటల నుండి ఈ ప్రక్రియ ప్రారంభం కానుంది.ప్రముఖ కంపెనీల్లో కొలువులు:ఈ జాబ్ మేళాలో అపోలో ఫార్మసీ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి ప్రముఖ సంస్థలు పాల్గొంటున్నాయి. అపోలో ఫార్మసీ: హైదరాబాద్ లోని సంస్థలో 100 ఫార్మసిస్ట్, అసిస్టెంట్ అప్రెంటిస్ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. అర్హతను బట్టి నెలకు రూ. 12,500 నుండి రూ. 25,000 వరకు జీతం ఉంటుంది. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కొత్తగూడెం బ్రాంచ్ కోసం 20 బిజినెస్ డెవలప్‌మెంట్ యూనిట్ మేనేజర్ పోస్టులను భర్తీ చేయనున్నారు. వీరికి రూ. 17,500 నుండి రూ. 30,000 వరకు వేతనంతో పాటు ఇతర అలవెన్సులు ఉంటాయి.అర్హతలు 19 నుండి 34 ఏళ్ల మధ్య వయస్సు ఉండి, ఎస్ఎస్‌సి నుండి డిగ్రీ, బి.టెక్, ఫార్మసీ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులు. ఆసక్తి గల అభ్యర్థులు తమ వెంట విద్యార్హతలకు సంబంధించిన అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు రెండు సెట్ల జిరాక్స్ కాపీలతో హాజరుకావాలి. జిల్లాలోని అన్ని మండలాల అభ్యర్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అధికారులు కోరారు.మరిన్ని వివరాలకు 7207917714 (అపోలో) లేదా 9866774459 (శ్రీరామ్ ఇన్సూరెన్స్) నంబర్లను సంప్రదించవచ్చనీ జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి కొండపల్లి శ్రీరామ్ అన్నారు

## ధాన్యం కొనుగోళ్లపై కలెక్టర్, ఎస్పీ సంయుక్త పర్యవేక్షణ

**... రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు**



మహబూబాబాద్ / నేటి శుభోదయ : జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహా శబరీష్, అధికారులను ఆదేశించారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర సకాలంలో అందేలా కొనుగోలు కేంద్రాల నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. గురువారం నెల్లికుదురు మండల పరిధిలోని ఆలేరు, లాస్య తండా గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహా శబరీష్, ఐఏఎస్ మరియు జిల్లా ఎస్పీ డా. శబరీష్, కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాలలో ధాన్యం నిల్వలు, తేమ శాతం పరీక్షలు, రైతుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, ధాన్యం తరలింపు ఏర్పాట్లను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు తీసుకొచ్చే ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం రవాణాలో ఆటంకాలు లేకుండా అవసరమైన లారీలను అందుబాటులో ఉంచాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీరు, నీడ తదితర కనీస సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. జిల్లా ఎస్పీ డా. శబరీష్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ తరపున ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా స్థానిక పోలీస్ అధికారులు నిరంతరం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ధాన్యం రవాణా సమయంలో అక్రమాలు, మధ్యవర్తుల జోక్యం జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అనంతరం అధికారులు కొనుగోలు కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. ధాన్యం తూకం, నాణ్యత పరిశీలన ప్రక్రియలను పారదర్శకంగా నిర్వహించి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ తిరుపతి రావు, కేసముద్రం సీఐ సత్యనారాయణ, నెల్లికుదురు ఎస్ఐ రమేష్, పోలీస్ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు, కొనుగోలు కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ జిల్లా అధ్యక్ష,రాష్ట్ర కార్యవర్గ సభ్యుల దరఖాస్తుల స్వీకరణ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 14 నేటి శుభోదయ :గురువారం కాంగ్రెస్ కార్యాలయంలో ఎస్సీ సెల్ జిల్లా అబ్జర్వర్ చుక్కా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్,రాష్ట్ర కార్యవర్గ పదవుల గురించి ఆశావహుల దగ్గరనుండి దరఖాస్తు ఫారాలను తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ తో పాటుగా అర్బన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....దరఖాస్తులు వచ్చిన వాటినుండి అర్హులని మాత్రమే ఎంపిక చేసి రాష్ట్ర కార్యవర్గంలో కానీ,జిల్లా చైర్మన్ గా కాని అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలోని అన్ని నియాజకవర్గాల నుండి దరఖాస్తులు వస్తున్నాయని సరైన వారిని గుర్తించి ఎంపిక చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ జిల్లా చైర్మన్ లింగం,నగర చైర్మన్ వినయ్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు విపుల్ గౌడ్,రాజ్ గగన్,రాజేష్,దేగాం ప్రమోద్,శాంతి,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపూరి భవాని పార్థివదేహానికి నివాళులు అర్పించిన మహేశ్వరం కాంగ్రెస్ నాయకులు



( నేటి శుభోదయ మహేశ్వరం మే 14:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలో ఏపూరి లక్ష్మయ్య కూతురు ఏపూరి భవాని అనారోగ్యంతో మరణించడం జరిగింది ఆమె పార్తివదేవానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్. శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్. మహేశ్వరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగల్ల లాజర్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గదగుటి జంగయ్య ముదిరాజ్. ఆలయ కమిటీ డైరెక్టర్ పోతర్ల తిరుపతయ్య యాదవ్. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం గ్రామ10 వ వార్డు ఇంచార్జ్ కాకి మల్లేష్ ముదిరాజ్. 14వ వార్డు ఇంచార్జ్ పుట్లగారి చందు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏపూరి రాజు. ఏపూరి జంగయ్య. ఏపూరి నరసింహా. తదితరులు నివాళులు అర్పించడం జరిగింది..


## బక్రీద్ పండుగ ప్రశాంతంగా జరుపుకోవాలి మహేశ్వరం సిఐ రాఘవేందర్ రెడ్డి



( నేటి శుభోదయ మహేశ్వరం మే 14:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో... మహేశ్వరం మండల ముస్లిం సంఘాలతో పీస్ మీటింగ్ నిర్వహించారు ఈ సందర్భంగా సిఐ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ... మహేశ్వరం మండల వివిధ గ్రామాల ముస్లిం నాయకులతో సమావేశం నిర్వహించి పండుగ ప్రశాంతంగా జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు ఈ కార్యక్రమంలో మహేశ్వరం స్టేషన్ హౌస్ ఆఫీసర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి. సబ్ ఇన్స్పెక్టర్లు రాఘవేందర్. మరియు ప్రసాద్. అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ . బక్రీద్ పండుగ సందర్భంగా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డ్ రంగారెడ్డి జిల్లా మాజీ చైర్మన్ మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ నియోజకవర్గం అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ సమీర్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా. నాగారం గ్రామ సర్పంచ్ లింగం ముదిరాజ్. నందు పల్లి గ్రామ ఉప సర్పంచ్ ముస్లిం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు మొహమ్మద్ ఎజాస్ . నాగారం గ్రామ పంచాయతీ సభ్యులు మొహమ్మద్ షాబుద్దీన్ ఖాన్ . మొహమ్మద్ నయీమ్ ఖాన్ .మాజీ ఉప సర్పంచ్ మహమ్మద్ లతీఫ్ ఖాన్. బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ మహేశ్వరం మండల అధ్యక్షులు మహమ్మద్ కమల్ ఖాన్. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మహేశ్వరం మండల్ చైర్మన్ మహమ్మద్ ఇర్షాద్. ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అన్వర్ ఖాన్ మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ జలాలుద్దీన్. మహేశ్వరం గ్రామ ముస్లిం పెద్దలు షేక్ ఇబ్రహీం. మహమ్మద్ ఇక్బాల్. మొహమ్మద్ జాంగిర్ ఖురేషి. గట్టుపల్లి ముస్లిం సొసైటీ నాయకులు మొహమ్మద్ ఖయ్యూం. ఉపాధ్యక్షులు మహమ్మద్ మహమూద్. మహమ్మద్ ఉమర్. దుబ్బచర్ల ముస్లిం సొసైటీ సభ్యులు సయ్యద్ రిజ్వాన్. మహమ్మద్ రావుఫ్. అమీర్పేట్ ముస్లిం సొసైటీ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ మిస్కిన్. సభ్యులు వాజిద్. నాగారం గ్రామ ముస్లిం సొసైటీ అధ్యక్షుడు షేక్ ఉస్మాన్. నాయకులు మొహమ్మద్ అంజద్ ఖాన్. మమ్మద్ ముక్తార్ ఖాన్. మహమ్మద్ చాంద్. షేక్ అమిరుద్దీన్. షేక్ ఖాజా. మొహమ్మద్ అన్వర్ ఖాన్. మొహమ్మద్ జాకీర్. నందు పల్లి గ్రామ ముస్లిం సొసైటీ నాయకులు మొహమ్మద్ ఖలీల్. ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఖాజా. మొహమ్మద్ ఆరిఫ్ పాషా. తదితరులు పీస్ మీటింగ్ లో హాజరైన మహేశ్వరం పోలీస్ అధికారులకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ నాయకులు

**దూసకంటి వారి వివాహానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు**



( నేటి శుభోదయ మహేశ్వరం మే 14:) రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం ప్రిన్స్ ప్యాలెస్ కన్వెన్షన్ హాల్లో జరిగిన దూసకంటి వినయ్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగల్ల లాజర్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా. మహేశ్వరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్రెల రాములు ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం గ్రామ 10 వ వార్డు ఇంచార్జ్ కాకి మల్లేష్ ముదిరాజ్. జటావత్ జీవుల నాయక్. దూసకంటి సురేష్ తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు

## నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ నాయకులు



( నేటి శుభోదయ మహేశ్వరం మే 14:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని 1 వ వార్డు లో కనగట్ల వినోద మైసయ్య ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం ఘనంగా చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్. శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్. మహేశ్వరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగల్ల లాజర్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా. మహేశ్వరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్రెల రాములు ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ సమన్వయకర్త ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్. శివగంగ ఆలయ కమిటీ డైరెక్టర్లు పేయ్యల దేవేందర్. కనగట్ల శ్రీశైలం ముదిరాజ్ .కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడగుటి జంగయ్య ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షులు గడగూటి హరికృష్ణ ముదిరాజ్. సేవాదళ్ మండల అధ్యక్షులు శెట్టి అశోక్. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం గ్రామ 10 వ వార్డు ఇంచార్జ్ కాకి మల్లేష్ ముదిరాజ్.14 వ వార్డు ఇంచార్జ్ పుట్లగారి చందు. కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పినమౌని శ్రీకాంత్ ముదిరాజ్. తదితరులు పాల్గొని గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు



## ఎస్సీ జిల్లా అధ్యక్ష,రాష్ట్ర కార్యవర్గ సభ్యుల దరఖాస్తుల స్వీకరణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 14 నేటి శుభోదయ :గురువారం కాంగ్రెస్ కార్యాలయంలో ఎస్సీ సెల్ జిల్లా అబ్జర్వర్ చుక్కా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్,రాష్ట్ర కార్యవర్గ పదవుల గురించి ఆశావహుల దగ్గరనుండి దరఖాస్తు ఫారాలను తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ తో పాటుగా అర్బన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....దరఖాస్తులు వచ్చిన వాటినుండి అర్హులని మాత్రమే ఎంపిక చేసి రాష్ట్ర కార్యవర్గంలో కానీ,జిల్లా చైర్మన్ గా కాని అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలోని అన్ని నియాజకవర్గాల నుండి దరఖాస్తులు వస్తున్నాయని సరైన వారిని గుర్తించి ఎంపిక చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ జిల్లా చైర్మన్ లింగం,నగర చైర్మన్ వినయ్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు విపుల్ గౌడ్,రాజ్ గగన్,రాజేష్,దేగాం ప్రమోద్,శాంతి,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం తనిఖీ చేసిన కలెక్టర్

**గిడ్డంగుల వద్ద అన్ లోడింగ్ ప్రక్రియ పరిశీలన**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 14 నేటి శుభోదయ :మోపాల్ మండలం శ్రీరాంనగర్ తండాలో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం తనిఖీ చేశారు.నిజామాబాద్ రూరల్ మండలం శ్రీనగర్ శివారులోని గోడౌన్ ను సైతం కలెక్టర్ సందర్శించారు.ముందుగా కొనుగోలు కేంద్రంను తనిఖీ చేసి,రైతులకు అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు.మొక్కజొన్న పంట నాణ్యత,తేమ శాతంను స్వయంగా పరిశీలించిన కలెక్టర్,ఎలక్ట్రానిక్ వేయింగ్ మెషీన్ ద్వారా తూకం సరిగా చేస్తున్నారా లేదా అన్నది గమనించారు.ఇప్పటివరకు ఎన్ని క్వింటాళ్ల మొక్కజొన్న కొనుగోలు పూర్తయ్యింది,ఇంకా ఎంత పరిమాణంలో పంట సేకరణ జరగవలసి ఉన్నదని తదితర వివరాలు అడిగి తెలుసుకుని,అధికారులకు సూచనలు చేశారు.రైతులు పంట ఉత్పత్తులు కేంద్రానికి తెచ్చిన వెంటనే నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఉంటే వెంటనే తూకం వేయించాలన్నారు.సేకరించిన పంటను వెంట వెంటనే గోడౌన్లకు తరలించాలని ఆదేశించారు.అకాల వర్షాలు కురిస్తే ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉన్నందున త్వరితగతిన మొక్కజొన్న నిల్వలను గోడౌన్లకు తరలించి జాగ్రత్తగా భద్రపరచాలని ఆదేశించారు.అవసరమైన సంఖ్యలో హమాలీలను సమకూర్చుకుని,మొక్కజొన్న రవాణాలో జాప్యానికి తావులేకుండా సరిపడా లారీలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు.రైతులకు నిర్దిష్ట గడువు లోపు బిల్లుల చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.రైతులకు ఏ దశలోనూ అసౌకర్యం కలగకుండా చూడటం అధికారుల బాధ్యత అని అన్నారు.అనంతరం శ్రీనగర్ లోని గోడౌన్ ను కలెక్టర్ సందర్శించారు.మొక్కజొన్న నిల్వల అన్ లోడింగ్ తీరును,మొక్కజొన్న బస్తాలను భద్రపరుస్తున్న విధానాన్ని పరిశీలించారు.గోడౌన్ లో పూర్తి సామర్థ్యం మేరకు పంటను నిల్వ చేయాలని,పంటకు ఎలాంటి నష్టం కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.కొనుగోలు కేంద్రాలలో నిల్వ ఉన్న స్టాక్‌ను త్వరితగతిన తరలించేందుకు తగినన్ని లారీలు,ఇతర రవాణా వాహనాలను వెంటనే ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను,ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ ను ఆదేశించారు.పూర్తి పారదర్శకంగా,వేగవంతంగా కొనుగోళ్లను పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు,సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.కలెక్టర్ వెంట తహసీల్దార్ రేఖా నాయక్,ఎంపీడీఓ నరేష్,మార్క్ ఫెడ్ సిబ్బంది భాస్కర్ తదితరులు ఉన్నారు.

## భార్యను వేధింపులకు గురిచేసిన భర్త

**ఆత్మహత్యకు ప్రేరేపించిన భర్తపై కేసు నమోదు. కురవి ఎస్సై బి. సతీష్**



కురవి / నేటి శుభోదయ : మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలో వివాహిత ఆత్మహత్య ఘటన కలకలం రేపింది. మృతురాలి తండ్రి మండల వెంకన్న ఫిర్యాదు మేరకు కురవి పోలీసులు కేసు నమోదు చేసినట్లు ఎస్సై సతీష్ తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం, కురవి గ్రామానికి చెందిన గుజ్జుల మధుతో వెంకన్న తన మూడో కుమార్తె రమణకు వివాహం జరిపించాడు. అయితే వివాహం జరిగినప్పటి నుంచి మధు తన భార్య రమణను సరిగా చూసుకోకుండా, ఇతరులతో అక్రమ సంబంధాలు ఉన్నాయంటూ అనుమానాలు వ్యక్తం చేస్తూ తరచూ వేధింపులకు గురిచేసేవాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై గ్రామ పెద్దల సమక్షంలో పలుమార్లు పంచాయతీలు నిర్వహించినప్పటికీ మధు ప్రవర్తనలో మార్పు రాలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. తేదీ 13-05-2026 సాయంత్రం సుమారు 5.30 గంటల సమయంలో మధు, రమణను పొలం దగ్గర నుంచి కొట్టుకుంటూ కర్ణం వాసు బావి వరకు తీసుకెళ్లాడని తెలిపారు. అక్కడ మృతురాలి కాళ్లలో ఉన్న మెట్టెలు, మెడలో ఉన్న పుస్తెల తాడు తీసేసి "ఈ బావిలో దూకి చావరాదే, నేను ఇంకో పెళ్లి చేసుకుంటా" అని బెదిరించి అక్కడే వదిలి వెళ్లిపోయాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన నిండు గర్భిణీ రమణ అక్కడే ఉన్న బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కురవి ఎస్ఐ బి. సతీష్ తెలిపారు.

## మహేశ్వరం మండలంలో మహిళ అదృశ్యం



( నేటి శుభోదయ మహేశ్వరం మే 14:)సంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని మహేశ్వరం గ్రామానికి చెందిన దుగ్గిరాల రాజేష్ (36) తన భార్య అనిత (30) కనిపించకుండా పోయిందని మహేశ్వరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం, కుటుంబంలో డబ్బు విషయంపై జరిగిన గొడవ అనంతరం అనిత ఈ నెల 6వ తేదీ తెల్లవారుజామున 3:30 గంటల సమయంలో ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు తెలిపారు. బంధువులు, పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆమె ఆచూకీ లభించలేదని, మొబైల్ ఫోన్ కూడా స్విచ్ ఆఫ్‌లో ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు: మహేశ్వరం పోలీస్ స్టేషన్: 8712662684 ఇన్‌స్పెక్టర్: 8712662368 ఎస్ఐ ఆఫ్ పోలీస్: 8712662404


## రైతుల శ్రమదానం -- అధికారుల చొరవతో ఆక్రమణల నుంచి చెరువు రక్షణ



సీరోలు / నేటి శుభోదయ : మహబూబాబాద్ జిల్లా సీరోలు మండల కేంద్రంలోని మర్రి కుంట ఆక్రమణల బారిన పడగా, రైతుల ఐక్యతతో పాటు అధికారుల చట్టపరమైన చర్యల వల్ల కుంటకు మళ్లీ పూర్వ వైభవం దక్కింది. కొంతమంది అక్రమార్కులు వెంచర్ పేరుతో కుంట కట్టను తొలగించి ఆక్రమణలకు పాల్పడటంతో, కుంటపై ఆధారపడి జీవిస్తున్న రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రైతులు స్వచ్ఛందంగా శ్రమదానం చేసి మర్రి కుంటను పునరుద్ధరించారు. "కుంట మాది -- నీరు మా హక్కు" అంటూ రైతులు నినదిస్తూ కుంట పరిరక్షణకు ముందుకొచ్చారు. రైతులు మాట్లాడుతూ, ఇది కేవలం ఒక కుంటను కాపాడిన పోరాటం మాత్రమే కాదని, సాగునీరు, తాగునీరు, మూగజీవాలకు జీవనాధారాన్ని రక్షించిన ఉద్యమమని పేర్కొన్నారు. అధికారుల సహకారంతోనే కుంటకు మళ్లీ జీవం వచ్చినట్లు తెలిపారు. రైతుల ఫిర్యాదులపై స్పందించిన అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, ఆక్రమణలను తొలగించేందుకు చర్యలు తీసుకున్నారు. రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని స్పందించిన అధికారులపై గ్రామస్తులు అభినందనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీరోలు మండల తహసీల్దార్ (వీ=ూ), మరిపెడ ఇరిగేషన్ జుజు, ణజుజు, ౹ూజు, పంచాయతీ కార్యదర్శి, ఎ=ూ, సీరోలు ూ×, పోలీసు సిబ్బందికి రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. "అధికారులు అంటే అవినీతి" అనే భావనను తప్పుబట్టే విధంగా ప్రజల కోసం పనిచేశారని కొనియాడారు. అలాగే సీరోలు మండలంలోని ఊర చెరువులు, వాగులు, కుంటలు భవిష్యత్తులో ఆక్రమణలకు గురికాకుండా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, చిన్న, సన్నకారు రైతులను ఆదుకోవాలని మర్రి కుంట రైతులు కోరారు.



## నూతన గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొన్న టిపిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి



( నేటి శుభోదయ మహేశ్వరం మే 14:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల పరిధిలోని మంఖల్ గ్రామం ఏఎంసీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివగళ్ళ యాదయ్య - కమలమ్మ దంపతుల నూతన గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఒ టిపిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి మరియు ఈ కార్యక్రమంలో ఆలయాల కమిటీ చైర్మన్ అల్లే కుమార్,సీనియర్ నాయకులు పుట్టగల్ల జగన్, ఉప్పుగూడ సర్పంచ్ రాజు నాయక్, ఏఎంసీ డైరెక్టర్ విష్ణు వర్ధన్ రెడ్డి, మల్లేష్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మోడీ పాలనలో ఆర్థిక సంక్షోభశీ దిశగా భారత్

**నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు**



డోర్నకల్ / నేటి శుభోదయ : మోడీ తమ పాలన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రజలకు నీతులు వల్లే వేస్తు, ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నాడని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. గురువారం డోర్నకల్ పట్టణ కౌన్సిల్ సమావేశం జన్నె స్వామి అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ భారత్ అని అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నానని గొప్పలు చెప్పుకున్న ప్రధాని మోడీ, నేడు ప్రజలకు బంగారం కొనొద్దు పెట్రోల్ డీజిల్ వాడకం తక్కువ చేయాలి, విదేశీ ప్రయాణాలు తగ్గించాలనే నీతి సూక్తులు వల్లే వేస్తు, తమ 12 సంవత్సరాల పాలన వైఫల్యాలను, దివాళ కోరు విధానాలను కప్పిపుచ్చుకోవడానికి నాటకాలు మొదలుపెట్టాడని తీవ్రంగా విమర్శించారు. ఆర్థిక సంక్షోభం నెలకొన్నప్పుడు పేద, మధ్య తరగతి ప్రజలను భయభ్రాంతులకు గురి చేయకుండా కోటీశ్వరులపై రెండు నుంచి ఐదు శాతం పన్నులు వేయాలని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నా పట్టించుకోకుండా కార్పొరేట్లతో కుమ్మక్కై ఆర్థిక వ్యవస్థను దిగజార్చుతూ డీజిల్, పెట్రోల్ ఇతర వస్తువుల ధరలు భారీగా పెంచడానికి కుయుక్తులు పన్నుతున్నారని అన్నారు. డోర్నకల్ పట్టణ కన్వీనర్ గా ఎల్లవుల నరసింహారావుని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈయన గతంలో పార్టీలో చురుకైన పాత్ర పోషించి, పోస్టల్ డిపార్ట్మెంట్లో ఉద్యోగశీ పొంది పదవీ విరమణ అనంతరం సిపిఐ లో తిరిగి చేరి పట్టణ కార్యదర్శిగా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ పెరుగుదలకు, సమస్యల పరిష్కారానికి ప్రజా ఉద్యమాలు నిర్మిస్తానని, జిల్లా నాయకత్వం తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి తురక రమేష్ సీనియర్ నాయకులు కే ప్రబెష్, కే ప్రభాకర్, ఎస్.కె మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ కుమారున్ని అరెస్ట్ చేయాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**




నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:బండి భగీరథ్ పై ఫోక్సో కేసు నమోదు అయినప్పటికీ రాజకీయ వత్తిడికి పోలీసులు లొంగి అరెస్టు చేయడం లేదని, వెంటనే అరెస్టు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు. గురువారంనాడు సంగారెడ్డి న్యూ బస్టాండ్ వద్ద మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేంద్ర హోమ్ శాఖా సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ ను వెంటనే అరెస్టు చేయాలని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు మాట్లాడుతూ.. భాద్యత కలిగిన స్థానంలో ఉన్న మంత్రి బండి సంజయ్ చట్టంపై గౌరవం ఉంచి తన కొడుకును అప్పగించాలని డిమాండ్ చేశారు. పైగా మంత్రి బండి సంజయ్ బెదిరింపులకు పాల్పడడాన్ని చూస్తే కేసును తారుమారు చేసే ప్రయత్నం జరుగుతుందని అన్నారు.కేంద్ర మంత్రి పదవికి బండి సంజయ్ రాజీనామా చేయాలని అన్నారు.బాధిత కుటుంబం కు న్యాయం చేయాలని ప్రభుత్వం ను కోరారు. ఈ కార్యక్రమం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి సాయిలు, మాణిక్యం, జిల్లా కమిటీ సభ్యులు ఎం యాదగిరి, నాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు..

## పెళ్లి రోజు సందర్భంగా 12 వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమతను ఘనంగా సన్మానించిన మహిళలు



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:సదాశివపేట పట్టణంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి మమత రాజు దంపతుల పెళ్లిరోజు వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. కుటుంబ సభ్యులు, స్నేహితులు, అభిమానుల సమక్షంలో ఆనందోత్సాహాల మధ్య ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా దంపతులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు స్వీకరించారు.పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పులిమామిడి మమత రాజు దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దంపతులు ఇలాగే ఆనందంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.వేడుకల్లో పాల్గొన్న అతిథులకు ప్రత్యేక విందు ఏర్పాటు చేయగా, కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో కొనసాగింది. అభిమానులు పూలమాలలు వేసి దంపతులను సన్మానించారు. ఈ వేడుకలు స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# మక్కజొన్న రైతులకు భరోసా..,

25 కేంద్రాలకు 25 మంది ప్రత్యేక అధికారుల నియామకం

జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్



మహబూబాబాద్ / నేటి శుభోదయ : మక్కజొన్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం పకడ్బందీ చర్యలు తీసుకొని ముందుకు సాగుతుందని, జిల్లాలోని 25 కేంద్రాలకు 25 మంది ప్రత్యేక అధికారులను నియమించి కొనుగోలు చేసిన మక్కలను వెంటవెంటనే రైస్ మిల్లులకు గోదాములకు తరలించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అన్నారు. గురువారం మధ్యాహ్నం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరంలో మార్కెడ్, వ్యవసాయ, సహకార, పౌరసరఫరాలు, పోలీస్, 25 మంది కాక ప్రత్యేక అధికారులు, లారీ కాంట్రాక్టర్స్, అన్ని విభాగాల సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన (25) మక్కల కొనుగోలు కేంద్రాలను 25 మంది జిల్లాస్థాయి సీనియర్ అధికారులు ఎంపీడీవోలు తదితర విభాగాలకు చెందిన ఉన్నతాధికారులను నియమించి క్షేత్రస్థాయిలో వెంట వెంటనే చర్యలు తీసుకొని కొనుగోలు చేసిన మక్కలను సంబంధిత గుర్తించిన మిల్లులు, గోడౌన్స్ లకు తరలించడం జరుగుతుందని, లారీ కాంట్రాక్టర్స్ తోపాటు ఇతర సదుపాయాలు ట్రాక్టర్స్, డీసీఎం తదితర వాహనాల ద్వారా నిరంతరం షిఫ్టులవారీగా రౌండ్ ద క్లాక్ పనిచేయడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే జిల్లాలో 59.202 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తరలించామని తెలిపారు. పోలీస్, రవాణా శాఖ అధికారుల సమన్వయంతో గోదాములలో ఖాళీ ప్రదేశాలను గుర్తించి, స్వాధీనపరచుకొని మక్కలను వెంటవెంటనే షిఫ్ట్ చేయడం జరుగుతుందని అన్నారు. ఈరోజు తాను, జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటన చేశామని, ప్రత్యేక అధికారులు కూడా ప్రతినిత్యం క్షేత్రస్థాయిలో ఉంటూ సమీక్షించుకొని ఎలాంటి ఆటంకాలు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వరి ధాన్యం, మక్క జొన్న కొనుగోళ్ల నిర్వహణపై ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ అధికారి మధుసూదన రాజు, జెడ్పి సీఈవో పురుషోత్తం, ఆర్డీవో కృష్ణవేణి, అన్ని విభాగాల ప్రత్యేక అధికారులు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ విహెచ్ కు శుభాకాంక్షలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మాజీ ఎంపీ, తెలంగాణ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ వి హనుమంతరావు బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో విహెచ్ సన్నిహితులు ఐ ఎన్ టి యు సి ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు, మరో ఆప్త మిత్రుడు క్రికెట్ కోచ్, క్రికెట్ నిర్వాహకుడు మహమ్మద్ మతీన్ లు హైదరాబాద్ సచివాలయం లో పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.

## బిఆర్ఎస్ బలోపేతం చేయడమే లక్ష్యం


... మూడు జిల్లాలకు సభ్యత్వ నమోదు ఇన్‌చార్జ్‌గా సత్యవతి రాథోడ్

... కురవి వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

... పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో పనిచేస్తానన్న మాజీ మంత్రి



మహబూబాబాద్, మే 14 (నేటి శుభోదయ) :భారత రాష్ట్ర సమితి పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసే క్రమంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ కు పార్టీ అధిష్టానం మరోసారి కీలక బాధ్యతలు అప్పగించింది. మహబూబాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల పార్టీ సభ్యత్వ నమోదు ఇన్‌చార్జ్‌గా నియమిస్తూ పార్టీ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని నాయకులు పేర్కొన్నారు. పార్టీ కోసం ఎలాంటి పరిస్థితుల్లోనైనా క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేసే నాయకురాలిగా సత్యవతి రాథోడ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని తెలిపారు. పార్టీ అధినేత కె. చంద్రశేఖర్ రావు తనపై ఉంచిన విశ్వాసానికి నిదర్శనంగానే ఈ కీలక బాధ్యతలు అప్పగించారని ఆమె అన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు, డిజిటల్ సభ్యత్వ ప్రక్రియ, కమిటీల ఏర్పాటు, శిక్షణ కార్యక్రమాలు, కేడర్ సమన్వయం వంటి అంశాల్లో సమర్థవంతంగా పనిచేసి మూడు జిల్లాల్లో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యమని ఆమె వెల్లడించారు. గతంలో స్టీరింగ్ కమిటీ సభ్యురాలు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ, క్యాబినెట్ మంత్రిగా సేవలందించిన సత్యవతి రాథోడ్ పార్టీ నిర్ణయాలకు కట్టుబడి పనిచేసిన నాయకురాలని పార్టీ శ్రేణులు పేర్కొన్నాయి. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ, “పార్టీ అధినేత కేసీఆర్ నాకు దైవసమానులు. ఆయన చూపించిన మార్గదర్శకత్వంలో పార్టీ కోసం మరింత అంకితభావంతో పనిచేస్తాను. పార్టీ అధిష్టానం నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మూడు జిల్లాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం నా ప్రధాన బాధ్యత” అని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్, శంకర్ నాయక్ సమన్వయంతో మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి సత్యవతి రాథోడ్ ఇప్పటికే బలమైన పునాది వేసిన నాయకురాలిగా గుర్తింపు పొందారని నాయకులు పేర్కొన్నారు. ప్రజలతో నిరంతరం మమేకమవుతూ పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ముందుకు తీసుకెళ్తున్న ఆమెకు స్థానిక ప్రజలు, పార్టీ శ్రేణుల నుంచి విశేష ఆదరణ లభిస్తోందన్నారు. ఇదిలా ఉండగా, మూడు జిల్లాల పార్టీ సభ్యత్వ నమోదు ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గురువారం కురవిలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం లో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీ మరింత బలోపేతం కావాలని, రాబోయే రోజుల్లో విజయకేతనం ఎగురవేస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొరవి గ్రామ సర్పంచ్ బాదావత్ లక్ష్మీరాజు నాయక్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఐలి నరహరి, బోడ శ్రీను, బాదే నాగయ్య, నెహ్రూ, ఆలయ మాజీ చైర్మన్ బాదావత్ రాజు నాయక్, కిషోర్ వర్మ, జీవన్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రంలో చివరి ధాన్యం గింజ వరకు మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

: పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

– ధాన్యం కొనుగోళ్ల కోసం 22 వేల కోట్లు కేటాయింపు.

– హమాలీలు, రవాణా సమస్యల పరిష్కారానికి జిల్లా స్థాయిలో ప్రత్యేక చర్యలు

– వచ్చే 15 రోజుల పాటు లారీలు, డీసీఎంలను ధాన్యం రవాణా కోసం వినియోగం.

– ఖమ్మం ఐడీఓసీలో ధాన్యం కొనుగోళ్లపై సమీక్షించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి





ఖమ్మం, నేటి శుభోదయ ::: కొనుగోలు కేంద్రంలో చివరి ధాన్యం గింజ వరకు మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.గురువారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేనీ సాంబ శివరావు, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధాన్యం కొనుగోళ్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 8,575 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ యాసంగి సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 65 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగి సుమారు 140 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చినట్లు చెప్పారు. ఇందులో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.ధాన్యం కొనుగోళ్ల కోసం ప్రభుత్వం 22 వేల కోట్లు సిద్ధంగా ఉంచిందని తెలిపారు.ఇప్పటి వరకు 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతులకు 4 వేల 800 కోట్లు చెల్లించినట్లు వెల్లడించారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం సుమారు 45 వేల కోట్లు ఖర్చు చేస్తోందన్నారు.సాధారణంగా బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల నుంచి హమాలీలు వస్తారని, ప్రస్తుతం అక్కడి పరిస్థితుల కారణంగా హమాలీల కొరత ఏర్పడిందన్నారు. తీవ్ర ఎండల కారణంగా కూడా కొంతమంది హమాలీలు పగటి వేళల్లో పనిచేయలేక పోతున్నారని తెలిపారు. సమస్య పరిష్కారానికి జిల్లా స్థాయిలో ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.రవాణా సమస్య పరిష్కారం కోసం వచ్చే 15 రోజుల పాటు లారీలు, డీసీఎంలను ప్రధానంగా ధాన్యం రవాణాకే వినియోగించా లని నిర్ణయించినట్లు తెలిపారు. ఇసుక, సిమెంట్ తదితర రవాణాపై నియంత్రణ విధించి ధాన్యం తరలింపుకే ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు.ఈసారి పంట దిగుబడి భారీగా పెరగడంతో నిల్వ సమస్య కూడా ఎదురవుతోందన్నారు. అదనపు గోదాములు, నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం తేమ శాతం మించకుండా, శుభ్రమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించారు. క్వింటాల్‌కు ఐదు, ఆరు కిలోల వరకు అక్రమ కటింగ్‌లు చేస్తున్నారనే సమాచారం వస్తోందని, ఇది ఏమాత్రం సహించబోమని హెచ్చరించారు. తాలు, తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం అవసరమైతే ప్రభుత్వం కొంత నష్టాన్ని భరించేందుకైనా సిద్ధంగా ఉందన్నారు. ఈ ప్రభుత్వం కనీస మద్దతు ధరకు అదనంగా 500 రూపాయలు బోనస్ అందించడంతో రైతులు రికార్డు స్థాయిలో వరి సాగు చేశారని తెలిపారు. ధాన్యంతో పాటు మొక్కజొన్న కొనుగోళ్లు కూడా ప్రభుత్వం నిర్వహిస్తోందని, రైతులు ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని సూచించారు. “చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది” అని స్పష్టం చేశారు.ధాన్యం కొనుగోళ్లలో తాలు, తరుగు, కటింగ్‌లు అసలు ఉండకూడదని ఇప్పటికే కఠిన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఎక్కడైనా రైస్ మిల్లర్లు అక్రమంగా కటింగ్‌లు చేస్తే ఆయా రైస్ మిల్లులను సీజ్ చేస్తామని హెచ్చరించారు.జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ జిల్లాలో 309 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని చెప్పారు.ఇప్పటి వరకు 94,961 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రాగా, అందులో 80 వేల మెట్రిక్ టన్నులను కొనుగోలు చేసి గోదాములకు తరలించినట్లు వివరించారు. ట్యాబ్ ఎంట్రీ పూర్తైన రెండు రోజులలోనే రైతులకు చెల్లింపులు జరుగుతున్నాయని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో 167 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లాలో గన్నీ బ్యాగుల కొరత లేదని స్పష్టం చేశారు. జిల్లాలో పంట కోత ఆలస్యంగా ప్రారంభమైనందున ప్రస్తుతం కొనుగోళ్లు వేగం పుంజుకుంటున్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో ధాన్యం కొనుగోళ్ల పరిమాణం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు.కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ రైతులు ధాన్యం విక్రయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా ధాన్యం సేకరణ జరుగు తోందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో తాలు, తరుగు పేరుతో ఎలాంటి కోతలు విధించకుండా అధికారులు కఠినంగా వ్యవహరించాలని సూచించారు. రైతుల నుంచి ఎవరైనా అక్రమంగా డబ్బులు వసూలు చేస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ రైతులకు కనీస మద్దతు ధరతో పాటు బోనస్ అందిస్తున్న ప్రభుత్వం ఇదేనని తెలిపారు. ప్రభుత్వం మొక్కజొన్న ను మద్దతు ధరకు కొనుగోలు చేస్తోందని తెలిపారు. ప్రతిపక్షాలు రైతులను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం చివరి గింజ వరకు మొక్కజొన్న కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర, సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి.శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డి, కొత్తగూడెం అదనపు కలెక్టర్ డి. వేణు గోపాల్, కొత్తగూడెం ఎస్పీ బి. రోహిత్ రాజ్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ప్రజాప్రతినిధులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## నీట్ పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం

**ఎన్.టి.ఏ ను రద్దు చేయాలి.జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు విజయ్ నాయక్.**



మరిపెడ (మే 14)నేటి శుభోదయం.:కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నీట్ పరీక్ష 22 లక్షల మంది విద్యార్థుల కలలను చిన్నాభిన్నం చేసిందని,పరీక్షలను పారదర్శకంగా నిర్వహించడంలో విఫలమవుతూ వరుస పేపర్ లీకేజీలకు కారణమవుతున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్.టి.ఏ) ను తక్షణమే రద్దు చేసి,పరీక్షల నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వాలకే అప్పగించాలని మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మేరకు గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ,మే 3న దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ పరీక్షలో జరిగిన లీకేజీల కారణంగా రాత్రింబవళ్లు కష్టపడి చదివిన లక్షలాది మంది విద్యార్థుల శ్రమ వృథా అయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.దేశంలో పరీక్షల నిర్వహణపై రాష్ట్రాల హక్కులను కేంద్ర ప్రభుత్వం హరించి,మొత్తం వ్యవస్థను ఎన్.టి.ఏ చేతుల్లో పెట్టడంతో పారదర్శకత పూర్తిగా దెబ్బతిన్నదని,ఫలితంగా వరుసగా పేపర్ లీకేజీలు జరుగుతున్నాయని విమర్శించారు.గతంలో 2024లో జరిగిన నీట్,నెట్ పరీక్షల పేపర్ లీకుల కారణంగా దేశవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వచ్చినప్పటికీ,ప్రభుత్వం ఎలాంటి సంస్కరణలు చేపట్టకుండా మళ్లీ అదే నిర్లక్ష్యాన్ని కొనసాగిస్తోందని అన్నారు.దీంతో విద్యార్థులు,తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు.తక్షణమే నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర న్యాయ విచారణ జరిపించి,బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని,లీకేజీల వల్ల నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.అలాగే ఎన్.టి.ఏ ను రద్దు చేసి,ప్రవేశ పరీక్షల నిర్వహణ అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## చిన్నంబావి మండల కేంద్రంలో పలు హోటల్లో విచ్చలవిడిగా డొమెస్టిక్ సిలిండర్ల వాడకం

**వనపర్తి జిల్లా నేటి శుభోదయ:చిన్నంబావి మండల కేంద్రంలోని పలు హోటలలో గృహ అవసరాలకు వినియోగించే (డొమెస్టిక్) సిలిండర్లను వ్యాపార సంస్థలకు వినియోగిస్తూన హోటల్ యాజమానులు, గృహ అవసరాలకు వినియోగించే డొమెస్టిక్ సిలిండర్ లను వ్యాపార సంస్థలలో మరియు హోటల్ రెస్టారెంట్లలో వినియోగించడం చట్టం రీత్యా నేరం అని అనేక సందర్భలలో అధికారులు చెబుతున్న హోటల్ యజమానులు పట్టించుకోవడం లేదు. వ్యాపార సంస్థలలో, హోటల్, ధాబాల యజమానుల్లో ఎలాంటి మార్పు రాలేదు. హోటల్ యజమానులు తప్పనిసరిగా వాణిజ్య (కమర్షియల్) సిలిండర్లను మాత్రమే ఉపయోగించాలని నిబంధనలు ఉన్న, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని సివిల్ సప్లై అధికారులు గతంలో ఎన్నోసార్లు హెచ్చరించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్యాస్ సరఫరా వ్యవస్థను సక్రమంగా నిర్వహించేందుకు అధికారులు కట్టుబడి ఉన్నారని పలుమార్లు అధికారులు చెపుతున్నారు. ప్రజలు ఓటీపీలు రాక సిలిండర్లు సకాలంలో అందక నానక ఇబ్బందులు పడుతుంటే అధిక రేట్లకు బ్లాకులో హోటల్ యజమానులు సిలిండర్లు తీసుకొని వాడుకోవడం జరుగుతుంది. అధిక రేట్లకు సిలిండర్లు బ్లాక్ లో కొనుగోలు చేస్తూ వ్యాపారంలో టిఫిన్లపై అధిక రేట్లు వసూలు చేస్తున్న హోటల్ యజమానులు. వాణిజ్య సంస్థలలో వ్యాపార సంస్థలలో హోటలలో బార్లలో రెస్టారెంట్లలో డొమెస్టిక్ సిలిండర్లు వాడుతూ వ్యాపారాలు చేస్తున్న యజమానులపై తగు చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లై అధికారులు తనిఖీలు చేయాలని చిన్నంబాయి మండల ప్రజలు కోరుతున్నారు.**

# ప్రభుత్వ పాఠశాలల విద్యాబోధనలపై తల్లి తండ్రులతో అవగాహన కార్యక్రమం

## ప్రధానోపాధ్యాయులు సునిల్ కుమార్.




మరిపెడ / నేటి శుభోదయ : ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాలు నిర్వహించటం జరుగుతుంది.నాలుగో రోజు మే 14 నాడు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట మరియు పేరెంట్ టీచర్స్ మీటింగ్ పిఎం జడ్పిహెచ్ఎస్ సీతారాంపురం పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు సునీల్ కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది.పేరెంట్ టీచర్స్ మీటింగ్లో ప్రధానోపాధ్యాయులు సునిల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు అనేక సదుపాయాలు కల్పిస్తున్నదని,దానిలో భాగంగానే ఉచిత పాఠ్య పుస్తకాలు,నోటు పుస్తకాలు,ఏకరూప దుస్తులు,మధ్యాహ్న భోజనం తదితర వసతులు ప్రభుత్వం కల్పిస్తున్నదని ఈ సందర్భంగా ఆయన తెలియజేయడం జరిగింది.వీటితో పాటుగా పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్,సైన్స్ ల్యాబ్,అటల్ ల్యాబ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అదే విధంగా పిల్లల సంరక్షణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగినదని,10వ తరగతి పిల్లలకు ప్రత్యేక తరగతులు,మరియు ప్రత్యేక స్టడీ అవర్స్ నిర్వహించడం జరుగుతున్నదన్నారు.పిల్లలపైన ప్రత్యేక దృష్టి సారించి వారికి సాధ్యమైనన్ని గ్రాండ్ టెస్టులు నిర్వహించి పిల్లలకు మనోధైర్యం కల్పిస్తున్నామని తెలియజేశారు.పిల్లలకు ప్రత్యేక స్టడీ అవర్ నిర్వహించి వారికి ఉదయం సాయంత్రం స్నాక్స్ జనవరి నుంచి ఏప్రిల్ వరకు అందజేయడం జరుగుతుందని,కాబట్టి ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలకు మంచి భవిష్యత్తు,అలాగే క్రమ శిక్షణతో కూడిన విద్య ప్రభుత్వ పాఠశాలల్లోనే అందుతుందని విద్యార్థుల తల్లి తండ్రులు సరియైన నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు.పిల్లలకు క్రీడా సామాగ్రిని అందజేసి క్రీడల పట్ల ఆసక్తి కలిగేటట్లు చేస్తున్నమని తెలియజేశారు.వ్యాయామ ఉపాధ్యాయురాలు క్రీడల పట్ల ప్రత్యేక శిక్షణ ఇచ్చి జిల్లా రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు పంపడం జరిగిందన్నారు.యోగ,ఆర్ట్ అండ్ క్రాఫ్ట్,బ్యూటీషియన్,ఎలక్ట్రానిక్స్ తదితర అంశాల పైన పిల్లలకు ప్రత్యేక టీచర్ల ద్వారా విద్యాబోధన చేయటం జరుగుతున్నదని,రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే అనేక కాంపిటేషన్ పోటీల్లో పాల్గొని పిల్లలు బహుమతులు అందుకునే విధంగా మా ఉపాధ్యాయులుకృషి చేస్తున్నారని గుర్తు చేశారు.ప్రభుత్వం ద్వారా సదుపాయాలు కల్పిస్తున్నాము కాబట్టి ఈ పరిసర ప్రాంతాలలో పిల్లలను పీఎం జడ్పీహెచ్ఎస్ సీతారాంపురంలో జాయిన్ అయ్యేవిధంగా సహకరించగలరని కోరడం జరిగింది.విద్యా బోధన పట్ల అంకిత భావంతో ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని,పిల్లల తల్లిదండ్రులు మీ పరిసర ప్రాంతాలలోని పిల్లలను సీతారాంపురం పాఠశాలలో జాయిన్ అయ్యేవిధంగా కృషి చేయాలని కోరడం జరిగింది.మధ్యాహ్న భోజనం నందు వారానికి మూడుసార్లు కోడిగుడ్లు,వారానికి మూడుసార్లు రాగి జావా అందజేయడం జరుగుతుందని తెలియజేశారు.పౌష్టికాహారం అందజేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం తెలియజేసిన మెనూ ప్రకారం భోజనం పెడుతున్నామన్నారు.10వ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన మొదటి ఐదుగురు విద్యార్థులకు తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల సమక్షంలో సన్మానించి విద్యార్థులను ప్రోత్సాహస్తున్నామన్నారు.తల్లిదండ్రులందరూ సహాకరించి మీ మీ పిల్లలను మీ పక్కవారితో చెప్పి వారి పిల్లలను గూడా ప్రభుత్వ పాఠశాలలకు పంపించేలా చేయాలని సమావేశానికి వచ్చిన తల్లి తండ్రుల సహాకారం కోరారు. చిన్నంబావి మండల కేంద్రంలో పలు హోటల్లో విచ్చలవిడిగా డొమెస్టిక్ సిలిండర్ల వాడకం వనపర్తి జిల్లా నేటి శుభోదయ:చిన్నంబావి మండల కేంద్రంలోని పలు హోటలలో గృహ అవసరాలకు వినియోగించే (డొమెస్టిక్) సిలిండర్లను వ్యాపార సంస్థలకు వినియోగిస్తూన హోటల్ యాజమానులు, గృహ అవసరాలకు వినియోగించే డొమెస్టిక్ సిలిండర్ లను వ్యాపార సంస్థలలో మరియు హోటల్ రెస్టారెంట్లలో వినియోగించడం చట్టం రీత్యా నేరం అని అనేక సందర్భలలో అధికారులు చెబుతున్న హోటల్ యజమానులు పట్టించుకోవడం లేదు. వ్యాపార సంస్థలలో, హోటల్, ధాబాల యజమానుల్లో ఎలాంటి మార్పు రాలేదు. హోటల్ యజమానులు తప్పనిసరిగా వాణిజ్య (కమర్షియల్) సిలిండర్లను మాత్రమే ఉపయోగించాలని నిబంధనలు ఉన్న, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని సివిల్ సప్లై అధికారులు గతంలో ఎన్నోసార్లు హెచ్చరించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్యాస్ సరఫరా వ్యవస్థను సక్రమంగా నిర్వహించేందుకు అధికారులు కట్టుబడి ఉన్నారని పలుమార్లు అధికారులు చెపుతున్నారు. ప్రజలు ఓటీపీలు రాక సిలిండర్లు సకాలంలో అందక నానక ఇబ్బందులు పడుతుంటే అధిక రేట్లకు బ్లాకులో హోటల్ యజమానులు సిలిండర్లు తీసుకొని వాడుకోవడం జరుగుతుంది. అధిక రేట్లకు సిలిండర్లు బ్లాక్ లో కొనుగోలు చేస్తూ వ్యాపారంలో టిఫిన్లపై అధిక రేట్లు వసూలు చేస్తున్న హోటల్ యజమానులు. వాణిజ్య సంస్థలలో వ్యాపార సంస్థలలో హోటలలో బార్లలో రెస్టారెంట్లలో డొమెస్టిక్ సిలిండర్లు వాడుతూ వ్యాపారాలు చేస్తున్న యజమానులపై తగు చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లై అధికారులు తనిఖీలు చేయాలని చిన్నంబాయి మండల ప్రజలు కోరుతున్నారు.



## ముగిసిన మరిపెడ వ్యవసాయ కార్మిక సంఘం 10వ మహాసభ

**. అధ్యక్ష కార్యదర్శులుగా బాణాల రాజయ్య ఎండి ఇమామ్ సాబ్.**




మరిపెడ / నేటి శుభోదయ : మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం 10 మహాసభ ఘనంగా ముగిసింది.ఈ మహాసభకు మాజీ వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి గుండ గాని మధుసూదన్ అధ్యక్షత వహించగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అలవాల వీరయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అలవాల వీరయ్య మాట్లాడుతూ గత మహాసభ నుండి ఈ మహాసభ వరకు పనిచేసిన అధ్యక్ష కార్యదర్శులకు మండల కమిటీ సభ్యులకు గ్రామ కార్యదర్శులకు అభినందనలు తెలియాచేశారు.గత మూడు సంవత్సరాల నుండి మండలంలోని అనేక గ్రామాల్లో ఉన్న కూలీల కోసం పనిచేసిన గిరిపురం,బాబోజీ గూడెం,తానంచర్ల,ఎల్లంపేట,అబ్బాయి పాలెం తదితర తండాలలో కూలీల రెట్లను గతం కన్నా పెంచామని తెలియజేశారు.ఈ దేశంలో,రాష్ట్రాల్లో పేదరిక నిర్మూలన జరిగే వరకు కూలీ,భూమి,పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు.మండలంలో పేదరిక నిర్మూలన జరగాలంటే వారి మీద రాష్ట్ర,కేంద్ర,ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి ఖచ్చితమైనటువంటి ప్రణాళిక రూపొందించి అభివృద్ధి చేయాలన్నారు.కొత్తగా ఎన్నికైనటువంటి మండల కార్యవర్గంకూ వీరన్న శుభాకాంక్షలు






తెలిపారు.అధ్యక్ష కార్యదర్శులుగా బాణాల రాజయ్య,ఎండి ఇమామ్ సాబ్,ఉపాధ్యక్షులుగా భయ్యా నీరజ,తాళ్ల ఎల్లమ్మ,కోశాధికారిగా పూలేపాక నవీన్,కమిటీ సభ్యులుగా యామిని నారాయణ,సత్యం,బోడుపట్ల లచ్చమ్మ,వడ్లకొండ ఉప్పలయ్య నూ ఎన్నుకున్నారు.గత మహాసభలో సంఘం మండల ప్రధాన కార్యదర్శిగా ఉన్నటువంటి గుండ గాని మధుసూదన్ ను భవిష్యత్తు అవసరాల నిమిత్తం సంఘం నుండి రిలీవ్ చేయడం జరిగిందని వీరయ్య తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు తాడికొండ అనంత చారి,తూము విజయ్,వీరారం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు సత్యం,సీతా వెంకన్న,అల్లి శ్రీనివాస్ రెడ్డి,ఎస్ కె అమీనా,వడ్లకొండ తిరుపమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మోదీ ప్రకటనల ఖర్చే 5,987 కోట్లు



న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: సామాన్యులకు పొదుపు పాఠాలు చెప్పే ప్రధాని మోదీ తన సొంత డబ్బా కోసం మాత్రం ప్రజాధనాన్ని నీళ్లలా ఖర్చు చేస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ధ్వజమెత్తారు. మోదీ పొదుపు సూత్రాలపై విమర్శలు గుప్పించారు. మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశంలోని వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల పట్ల అత్యంత క్రూరంగా వ్యవహరిస్తోందని ఖర్గే మండిపడ్డారు. గత 12 ఏళ్లుగా పింఛన్లను ఒక్క పైసా కూడా పెంచకుండా వారిని వంచిస్తోందని అన్నారు. దేశంలో పెరిగిన ధరల దృష్ట్యా ప్రజల కొనుగోలు శక్తి గణనీయంగా పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అరకొర పింఛను సొమ్ముతో కనీసం మందులు, ఆహారం కూడా కొనుక్కోలేని స్థితిలో వృద్ధులు ఉన్నారని అన్నారు. పేదల పింఛన్లు పెంచడానికి మనసు రాని ఈ ఎద్దిలేని ప్రభుత్వం. ప్రచారానికి మాత్రం కోట్లు ఖర్చు చేస్తోందని మండిపడ్డారు.2014-15, 2024-25 మధ్య బీజేపీ ప్రభుత్వం కేవలం ప్రకటనల కోసమే ఏకంగా రూ.5,987.46 కోట్లు ఖర్చు చేసిందని వెల్లడించారు. "కోట్లాది మంది వృద్ధులు చాలీచాలని పింఛనుతో ఆకలితో, అనారోగ్యంతో అలమటిస్తుంటే, మోదీ ప్రభుత్వం మాత్రం ఆర్భాటపు ఎన్నికల ప్రచారాలు, భారీ కాన్వాయ్‌లు, అట్టహాసమైన కార్యక్రమాలు, నాన్‌స్టాప్ పబ్లిసిటీతో కాలక్షేపం చేస్తోంది. తన క్రూరమైన విధానాలతో పేదల ఆర్థిక గౌరవాన్ని హరించివేస్తోంది" అని ఖర్గే అన్నారు.

## కుకునూరుపల్లిలో వైభవంగా బొడ్రాయి పండగ ఉత్సవాలు

**పాల్గొన్న డీసీసీ అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి.**



కుకునూరుపల్లి 14 మే 2026 : నేటి శుభోదయ:సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండల కేంద్రంలో బొడ్రాయి (నాభిషిలా) ప్రతిష్ఠ మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామ నడిబొడ్డున ఏర్పాటు చేసిన నాభిషిలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన డీసీసీ అధ్యక్షురాలు తీర్థప్రసాదాలు స్వీకరించారు. గ్రామస్తులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ విరూపాక శ్రీనివాస్ రెడ్డి, స్థానిక గ్రామ సర్పంచ్ మల్లం కనుకవ్వ ఐలయ్య, మాజీ ఎంపీటీసీ ఇంద్ల కనకయ్య ముదిరాజ్ పాల్గొన్నారు. ఉత్సవాల విజయవంతానికి వారు చేసిన ఏర్పాట్లను మంత్రి అభినందించారు. ఈ వేడుకల్లో వివిధ పార్టీల నాయకులు, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, మాజీ సర్పంచులు, వివిధ పార్టీల ముఖ్య నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు, భక్తులు, కుకునూర్ పల్లి గ్రామస్తులు పాల్గొన్నారు. మంగళవాయిద్యాలు, భక్తి కీర్తనలతో కుకునూరుపల్లి పురవీధులన్నీ ఆధ్యాత్మిక శోభతో విరాసిల్లాయి.

## 4 న "బాలు స్వరాలు"



ఖమ్మం, నేటి శుభోదయ ::: దివంగత సినీ నేపథ్య గాయకుడు,స్వరధుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం జయంతిని పురస్కరించుకొని బాలు స్వరాలు ఆధ్వర్యంలో జూన్ 4 న పాల్వంచలో మెగా ఈవెంట్ నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు జి.వసంత్ కుమార్ తెలిపారు.ఆరోజు ఉదయం 9 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు సినీ సంగీత వల్లరి జరుగుతుందని, ఖమ్మం, కొత్తగూడెం, పాల్వంచ, భద్రాచలంకు చెందిన ప్రముఖ గాయనీగాయకులు బాలుకు స్వర నీరాజనం సమర్పించనున్నారని వివరించారు. పాటల ప్రేమికులు అధిక సంఖ్యలో పాల్గని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వసంత్ కోరారు.

## 7 న "బాలు పాటల పల్లకి"



ఖమ్మం, నేటి శుభోదయ ::: సినీ నేపథ్య గాయకుడు శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం 80 వ జయంతి సందర్భంగా జూన్ 7 న పాల్వంచలో ఖాశీం మెగా ఈవెంట్స్,శ్రీ వెంకటేశ్వర కళావేదిక సమర్పణలో సినీ గానాలాపన జరుగుతుందని నిర్వాహకులు ఖాశీం,జూనియర్ గద్దర్ బాషా తెలిపారు.ఆరోజు ఉదయం 8 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు జరిగే కార్యక్రమంలో ప్రముఖ గాయనీ గాయకులు తమ గళాలతో అలరించనున్నారని,తమ పాటలతో బాలుకి స్వరాంజలి ఘటించబోతున్నారని పేర్కొన్నారు.గాయకులు,కళాకారులు,బాలు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధి

**- అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ పాలన**

**- అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు**

**రామన్నపేట క్లస్టర్ ప్రజా దర్బార్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: పేదవాడి ఆత్మగౌరవానికి ప్రతీక అయిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం నుంచి ఆడబిడ్డల ఉచిత ప్రయాణం వరకు ప్రతి హామీని నెర వేరుస్తున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం కార్పొరేషన్ 1, 59, 60 డివిజన్ల ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం రామన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రజల నుంచి స్వయంగా అర్జీలు స్వీకరించి మాట్లాడారు.

### - అర్హతే ప్రామాణికం అండగా ప్రభుత్వం

ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకుని మూడవ ఏట అడుగుపెట్టిన సందర్భంగా 99 రోజుల ప్రత్యేక కార్యాచరణను రూపొందించినట్లు మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో పేదవాడి సొంతింటి కల కలగానే మిగిలిపోయిందని, తమ ప్రభుత్వం వచ్చిన మొదటి ఏడాదే 4.5 లక్షల ఇళ్లను మంజూరు చేసిందని ఆయన గుర్తు చేశారు. కేవలం మంజూరు చేయడమే కాకుండా, ప్రతి సోమవారం పనుల పురోగతిని బట్టి లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని వివరించారు. భూ సమస్యల పరిష్కారం కోసం 'భూభారతి' చట్టం ద్వారా ధరణి కష్టాలను తొలగిస్తున్నామని పేర్కొన్నారు.

### - సమస్యలకు పరిష్కార వేదిక - ప్రజా దర్బార్

నియోజకవర్గ వ్యాప్తంగా 14 క్లస్టర్లుగా విభజించి ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని, ఇది 13వ క్లస్టర్ అని మంత్రి తెలిపారు. చిన్న చిన్న సమస్యలను వేదికపైనే పరిష్కరించేలా అధికారులను ఆదేశించడమే కాకుండా వారం రోజుల్లో పరిష్కరించే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. మూడు నెలల లోపు ప్రతి న్యాయమైన అర్జీని పరిష్కరించి తీరుతామని మంత్రి భరోసా ఇచ్చారు. ప్రజా ప్రభుత్వం పరిపాలనకు సంబంధించి ప్రతి శాఖను విశ్లేషించి, ప్రజలకు మేలు చేయడమే ఈ 99 రోజుల కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని వెల్లడించారు.

### - అభివృద్ధి చూపించి మళ్లీ ఓట్లు అడుగుతా

రెండు ఏళ్ల క్రితం ఈ డివిజన్లలో రోడ్లు, కరెంటు, తాగునీటి పరిస్థితి ఎలా ఉండేదో, ఇప్పుడు ఎలా ఉందో ప్రజలే ఆలోచించాలని మంత్రి అన్నారు. ఇంకా కొన్ని రోడ్లు వేయాల్సి ఉందని, ఆ పనులు కూడా పూర్తి చేశాకే మళ్లీ ప్రజల ముందుకు వచ్చి ఓట్లు అడుగుతానని ఆయన స్పష్టం చేశారు. మాటలు చెప్పడం కాదు.. పని చేసి చూపించడమే తన నైజమని ఉద్ఘాటించారు.

### సంక్షేమ పథకాలపై మాట్లాడుతూ

200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీతో పాటు ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం వంటి పథకాలు ప్రతి పేదవాని ఇంటి గుమ్మానికి చేరుతున్నాయని మంత్రి తెలిపారు. విద్యార్థుల కోసం డైట్ చార్జీలను 40 శాతం, కాస్మొటిక్ చార్జీలను 200 శాతం పెంచిన ఘనత తమ ప్రభుత్వానిదేనని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ, అడిషనల్ డీసీపీ రామానుజం, వివిధ శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ అధికారులు, ఆయా డివిజన్ల మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



## మేడ సుధాకర్ మృతి ప్రజా సంక్షేమానికి తీరని లోటు

**కార్లాయిలో భౌతిక కాయానికి నివాళులర్పించిన కొత్తగూడ కాంగ్రెస్ నాయకులు**



కొత్తగూడ / నేటి శుభోదయ :మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని కార్లాయి గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ మేడ సుధాకర్ ఇటీవల జరిగిన బైక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ ఘటన ప్రాంతంలో విషాదాన్ని నింపింది. సుధాకర్ ప్రమాదానికి గురైన విషయం తెలిసిన వెంటనే తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క స్పందించి, మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి తరలించాలని అధికారులకు ఆదేశించారు. అక్కడ చికిత్స పొందుతున్న సమయంలో ఆయన తుదిశ్వాస విడిచారు. మేడ సుధాకర్ మృతి పట్ల మంత్రి సీతక్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించారు. ఆమె సూచనల మేరకు నేడు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్లాయి గ్రామంలోని వారి స్వగృహానికి చేరుకొని భౌతిక కాయానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య మాట్లాడుతూ, మేడ సుధాకర్ మరణం ప్రజా సంక్షేమానికి తీరని లోటని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కుటుంబానికి అండగా ఉంటుందని, సంక్షేమ పథకాలలో మొదటి ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు రూఫ్ సింగ్, జిల్లా నాయకులు వీరనేని వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య, జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ నోముల ప్రశాంత్ యాదవ్, మాజీ మండల యూత్ అధ్యక్షుడు బోయినేని ప్రశాంత్ రెడ్డి, సర్పంచ్ పెనుక సిరి వెన్నెల కిషోర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు గడ్డం వెంకన్నతో పాటు గ్రామ కమిటీ నాయకులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

## ఎల్లమ్మ గుడి నిర్మాణానికి భూమిపూజ



కేశంపేట, నేటి శుభోదయ:కేశంపేట మండల పరిధిలోని లేమామిడి గ్రామంలో ఎల్లమ్మ గుడి నిర్మాణానికి గురువారం ఘనంగా భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ నాలుగో వార్డు కాలనీవాసుల అభ్యర్థన మేరకు ఎన్ఆర్ఐ గోగు వెంకట్ నారాయణ రెడ్డి దేవాలయ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని దాతృత్వంతో అందజేశారు. కాలనీవాసులు దేవాలయ నిర్మాణం కోసం స్థలం కోరగా ఆయన వెంటనే సానుకూలంగా స్పందించి స్థలం కేటాయించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సులోచన శ్రీను మాట్లాడుతూ గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొల్పేందుకు దేవాలయ నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామ ప్రజల ఐక్యతకు, సాంప్రదాయాల పరిరక్షణకు ఇలాంటి ఆలయాలు కేంద్రబిందువుగా నిలుస్తాయని పేర్కొన్నారు. దేవాలయ నిర్మాణానికి సహకరించిన వెంకట్ నారాయణ రెడ్డిని గ్రామ పెద్దలు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్, ఉపసర్పంచ్ ప్రమోద్ రెడ్డి, గ్రామ పెద్దలు జగత్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, శేఖర్ రెడ్డి, జయపాల్ రెడ్డి, సురేష్ రెడ్డి, చాకలి రవి, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, నాలుగో వార్డు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## వడదెబ్బతో కూలీ మృతి

**.. పొగుళ్లపల్లిలో విషాదం**



కొత్తగూడ / నేటి శుభోదయ : మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం పొగుళ్లపల్లి గ్రామంలో విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన పడాల రమేష్ అనే వ్యక్తి వడదెబ్బకు గురై మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని మందగడ్డ వద్ద వడ్లు నింపే పనులకు కూలీగా వెళ్లిన రమేష్‌కు ఒక్కసారిగా తీవ్రమైన తలనొప్పి రావడంతో అస్వస్థతకు గురయ్యారు. వెంటనే ఇంటికి చేరుకున్న , కొద్దిసేపటికే ఆయన మృతి చెందాడు మృతుడికి ఇద్దరు భార్యలు , ముగ్గురు కుమారులు ఉన్నారు. ఈ ఘటనపై ఎస్ఐ రాజ్ కుమార్ ప్రాథమిక సమాచారం సేకరించారు. కూలీ పనులకు వెళ్లి ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## ధాన్యం, మొక్కజొన్నను పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలి

**- తరుగు పేరుతో మిల్లర్ల దోపిడీని నియంత్రించాలి- మొక్కజొన్నల కొనుగోళ్లలో నిబంధనలు ఎత్తివేయాలి- రైతు సంఘం నేత బాగం**

**- సిపిఐ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన, మంత్రికి వినతి**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ధాన్యం, మొక్కజొన్నను తాత్సరం చేయకుండా పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలని కొనుగోలులో ఇబ్బందులను తొలగించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు డిమాండ్ చేశారు. రోజుల తరబడి కల్లాల వద్ద రైతులు పడిగాపులు కాసిన కొనుగోలు చేసే పరిస్థితి లేదని రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని, రైతుల ఖాతాల్లో నగదు జమ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం కలెక్టరేట్ ఎదుట ఆందోళనకు పిలుపునిచ్చారు. ధాన్యం, మొక్కజొన్నల కొనుగోళ్లపై మంత్రులు సమీక్ష నిర్వహిస్తున్న నేపథ్యంలో రైతు సంఘం ఆందోళనకు పిలుపునిచ్చింది. దీనితో పోలీసులు కలెక్టరేట్ వద్ద ఆందోళనకు అనుమతి ఇవ్వకపోగా పలువురు రైతు సంఘం నాయకులను ముందస్తు అరెస్టు చేసేందుకు ప్రయత్నించారు.పెద్ద సంఖ్యలో రైతులు కలెక్టరేట్ సమీపంలోకి చేరుకుని కలెక్టరేట్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శనను ఉద్దేశించి హేమంతరావు మాట్లాడుతూ ఖమ్మంజిల్లాలో మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.ముందస్తు ప్రణాళిక లేకపోవడంతో నిల్వ చేయడానికి అవకాశం లేకుండాపోయిందని దీనితో పాటే గోనె సంచులు, ఇతరత్రా సమస్యలు తలెత్తుతు న్నాయన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల ఆధారంగా గోడౌన్లను ఎంపిక చేసి సిద్ధం చేయడంలో వైఫల్యం కారణంగానే రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికే రైతులు ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించారని వారి ద్వారా కొంత మేర మొక్కజొన్నలు విక్రయించారని మిగిలింది కొనుగోలు చేయడానికి సైతం ప్రభుత్వం సంసిద్ధంగా లేకపోవడం విచారకరమని హేమంతరావు తెలిపారు. ఎకరాకు మొక్కజొన్నల కొనుగోలు విషయంలో 26 క్వింటాళ్ల నిబంధనను తక్షణం ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు.



మొక్కజొన్నలు కొనుగోలు చేసి రెండు మాసాలు గడిచినా ఇంత వరకు రైతుల ఖాతాల్లో నగదు జమ కాలేదని వెంటనే జమ చేయాలని అధికారులను కోరారు. మార్క్ఫెడ్ను రంగంలోకి దించి కొనుగోళ్లను వేగవంతం చేయాలన్నారు. ధాన్యం ఎగుమతి విషయంలో లారీల యజమానులు రైతులను ఇబ్బందులు పెడుతూ ఒక్కో బస్తాకు రూ. 20 నుంచి రూ.80ల వరకు వసూలు చేస్తున్నారని తక్షణం అదనపు వసూళ్లను నిలిపి వేయాలని హేమంతరావు డిమాండ్ చేశారు. మిల్లర్లు రైతులను దోపిడీ చేస్తున్నారని కోతల పేరుతో జరుగుతున్న మోసాలను అరికట్టాలని హేమంతరావు డిమాండ్ చేశారు. ప్రదర్శనను పోలీసులు అడ్డుకున్నారు. అంతకు ముందు రైతు సంఘం నేతలు బాగం హేమంతరావు, గోవిందరావు తదితరులను పోలీసులు అరెస్టు చేసే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, సిపిఐ, రైతు సంఘాల నేతలు జమ్ముల జితేందర్రెడ్డి, ఎస్ కె జానిమియా, ఏపూరి రవీంద్రబాబు, పగడాల మల్లేష్, పావులూరి మల్లిఖార్జున్,కూచిపూడి రవి, ఏనుగు గాంధీ, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, పుచ్చకాయల సుధాకర్, వరదా నర్సింహారావు,దొబ్బల వెంగళరావు, బాగం మాధవరావు, నానబాల రామకృష్ణ, ఇటికాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులను తొలగించండి

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి సిపిఐ వినతి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఉమ్మడి ఖమ్మంజిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించి త్వరితగతిన కొనుగోలు చేయాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి వినతి పత్రం సమర్పించారు. గురువారం ధాన్యం కొనుగోలుపై సమీక్షకు ఖమ్మం కలెక్టరేట్కు వచ్చిన సందర్భంగా శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, బాగం హేమంతరావు నేతృత్వంలో వినతి పత్రం సమర్పించారు. ధాన్యం కొనుగోలులో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. గోనె సంచుల కొరత, కాంటాల్లో జాప్యం రైతులకు శాపంగా మారిందని మంత్రికి వివరించారు. మిల్లర్లు తరుగు పేరుతో రైతులను దోపిడీ చేస్తున్నారని క్వింటాకు ఐదు నుంచి 11కేజీల వరకు కోత విధిస్తున్నారని దీనిని తక్షణం నిరోధించాలని మంత్రిని కోరారు. మొక్కజొన్నల కొనుగోలులో సైతం ఇబ్బందులను అధిగమించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. రైతుల ఖాతాల్లో నగదు జమ చేసేందుకు తీవ్ర జాప్యం జరుగుతుందని నగదు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం సమర్పించిన వారిలో సిపిఐ జిల్లా సహయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, ఎస్కె జానిమియా, ఏపూరి రవీంద్రబాబు, కూచిపూడి రవి, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, పుచ్చకాయల సుధాకర్, దొబ్బల వెంగళరావు, మల్లికార్జున్, వరదా నర్సింహారావు, గోపాలరావు, తదితరులు ఉన్నారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

జనరల్ న్యూస్

శుక్రవారం - 15 -మే -2026

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా "బడి బాట" కార్యక్రమం

**విద్యే భవిష్యత్‌కు బాట అంటూ తల్లిదండ్రులకు పిలుపు**




కేశంపేట, నేటి శుభోదయ:కేశంపేట మండల పరిధిలోని చింతకుంటపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం "బడి బాట" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల చేరికలను పెంచడం, ప్రభుత్వ పాఠశాలల్లో లభించే సౌకర్యాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిలిచింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రమేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అనేక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం, డిజిటల్ క్లాసులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యార్థుల భవిష్యత్తు బలపడుతుందని పేర్కొన్నారు. ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి మంచి విద్యను అందించాలని కోరారు. ఉపాధ్యాయులు సుచరిత, శాహీన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రస్తుతం ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా ఆధునిక సదుపాయాలతో ముందుకు సాగుతున్నాయని వివరించారు. "ప్రభుత్వ పాఠశాల -- ప్రతి పిల్లవాడి హక్కు" అనే నినాదంతో గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రాధ, సీసీ అలువేలు, విద్యార్థులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అంత్యేష్టి భవనం ప్రారంభం

**పద్మశాలి సంఘం సమాజ సేవలో మరో ముందడుగు**



గజ్వేల్, 14 మే 2026 : నేటి శుభోదయ:సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో గురువారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అంత్యేష్టి ( చివరి విడిది భవనం ) ప్రారంభించారు. పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు బోలిబోత్తుల దేవదాస్, పాలకవర్గం సభ్యులు పద్మశాలి సంఘం, యువజన విభాగం, ఆధ్వర్యంలో, రిబ్బన్ కట్ చేసి భవనం ప్రారంభించారు. ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ మాట్లాడుతూ పద్మశాలి కులస్తులకు సొంత ఇల్లు లేని వారు, ప్రమాదవశాత్తు మరణిస్తే, అంతిమ సంస్కారాలకు ఇబ్బంది కలగకుండా, అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించి, సామాజిక సేవా దృక్పథంతో ఈ భవనం నిర్మించడం జరిగిందని ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో 3 వ వార్డ్ కౌన్సిలర్ కాముని మురళి, పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు దుర్గాప్రసాద్, రాజారాం, రాష్ట్ర నాయకులు ఆడెపు బాలచంద్రం, టీ రాజు, గాడిపల్లి శ్రీనివాస్, స్వర్గం రాజేశం, తలకొక్కుల రాజేశం, కోట కిషోర్, పాశికంటి శ్రీనివాస్, నాగరాజు నేత, షేర్ల నర్సింలు, భాస్కర్, రాచకొండ శ్రీనివాస్ మహేష్, పద్మశాలి సంఘం జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు అనూప్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ యువజన విభాగం అధ్యక్షులు ప్రేమ్ కుమార్, లయన్ ఎల్లం రాజు, మధు సూదన్, రాజేందర్, పద్మశాలి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా కొడారి మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా మహావాది సతీష్ కుమార్




మంథని, మే-14,నేటి శుభోదయ:మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా కొడారి మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా మహావాది సతీష్ కుమార్, గౌరవ గౌరవాధ్యక్షులుగా బొల్లవరం విజయానందరావు,ఉపాధ్యక్షులుగా జబ్బార్ ఖాన్, వెల్మ రెడ్డి శ్రీనివాస రెడ్డి, కోశాధికారిగా చేరాల రవీందర్, సహాయ కార్యదర్శులుగా చిప్ప రాజేష్, గిరివేణి రాకేష్, ప్రచార కార్యదర్శి చెలుకల యుగంధర్, కార్యవర్గ సభ్యులుగా కాశీపేట శ్రీకాంత్, నాంపల్లి శ్రీనివాస్, మాదేశి శ్రావణ్, ఆకుల రాజు, రామడుగు సాయి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కొడారి మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మహావాది సతీష్ కుమార్ మాట్లాడుతూ సంవత్సర కాలంలో ఏర్పాటై అంచెలంచెలుగా ఎదుగుతున్న డివిజన్ ప్రెస్ క్లబ్ ఇదే స్థాయిలో మంథని, కమాన్ పూర్, ముత్తారం మండలాల స్థాయిలో గొప్ప పేరుతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సీనియర్ పాత్రికేయులు అక్కల నారాయణ మాట్లాడుతూ నూతన కమిటీ పాత్రికేయులకు స్ఫూర్తిగా నిలవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. సంవత్సర కాలం క్రితం ఏర్పాటైన మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ అందరి సభ్యుల కృషితో ముందుకు సాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఒక సంవత్సరం సమయంలో కొన్ని పొరపాట్లు జరిగినా వాటిని అధిగమించి, ఇంతకు ముందు జరిగిన అటు పోట్లు తట్టుకొని జరిగిన పొరపాట్లు మళ్ళీ జరుగకుండా మెజారిటీ సభ్యుల అభిప్రాయాల మేరకు క్లబ్ సభ్యుల సంక్షేమం కోసం పాటు పడతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్య వర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు మెడగొని రాజమౌళి గౌడ్, మల్యాల దేవేందర్, అనుము వీర స్వామి, ఎగోలపు సంతోష్ గౌడ్, అమ్ము శ్రీనివాస్, కాసర్ల శంకర్, ఎండీ. సుభాన్, రావుల రాజ్ కుమార్, మంథని లక్ష్మణ్, మాటేటి కుమార్, సడవలి, కాసు తిరుపతి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# అభిమానుల మధ్యలో పెళ్లిరోజు జరుపుకున్న పిఎంఆర్.



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:జనం మెచ్చిన నాయకుడు, జన శ్రామికుడు, అన్న అంటే నేను అన్నా అనే నాయకుడు, పెళ్లిరోజు వేడుకలను అభిమానుల మధ్యలో జరుపుకున్న నాయకుడు పీఎంఆర్. పెళ్లిరోజు సందర్భంగా పులి మామిడి రాజు మమత దంపతులకు అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మరియు సంగారెడ్డి నియోజకవర్గం లోని ప్రజలు వివిధ ప్రాంతాలలో పిఎమ్ఆర్ పెళ్లిరోజు వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించుకున్నారు. పీఎంఆర్ అభిమానులు మందిరంలలో పీఎంఆర్ దంపతుల పేరు మీదుగా పూజలు నిర్వహించి అనంతరం వారి పేరు మీదుగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీఎంఆర్ అభిమానులు మాట్లాడుతూ సంగారెడ్డి నియోజకవర్గంలోనేప్రజలకే కాకుండా వివిధ ప్రాంతాల వారికి కూడా ఆర్థిక సహాయ సహకారాలు చేసిన వ్యక్తి పీఎంఆర్ అని, అభిమానుల అండగా ఏ రాత్రిలో ఫోన్ చేసిన కూడా స్పందించే నాయకుడని, అభిమానుల కోసం పరితపించే వ్యక్తి అని అభిమానులు వ్యక్తం చేశారు.

# వాణిజ్య పంటల వైపు రైతులు మొగ్గు చూపాలి

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్. నకిలీ, విత్తనాలు ఎరువులుం విక్రయిస్తే కఠిన చర్యలు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్**




మహబూబాబాద్ / నేటి శుభోదయ : జిల్లాలోని సొసైటీ చైర్మన్లు, వ్యవసాయ శాఖ, సీడ్స్ అండ్ ఫర్టిలైజర్స్ టాస్క్ ఫోర్స్ కమిటీ, డీలర్స్ షాపు యజమానులతో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, ఎరువులు, ఫర్టిలైజర్ వినియోగం, వాడకం, సరఫరా పై గురువారం సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలు 76, ఆగ్రోస్ రైతు కేంద్రాలు 47, హాక 14, ఓడిఎమ్మఎస్ 10, ప్రైవేటు రిటైల్స్ షాపులు 530, మొత్తం 677 ల ద్వారా జిల్లాలోని రైతులకు ఎరువులను సీడ్స్ ను అందించడం జరుగుతుందని అందుకు తగిన ఏర్పాట్లు చేశామని తెలిపారు, జిల్లాలో 4,53,475 ఎకరాలలో ప్యాడి, కాటన్, మిర్చి, మక్కజొన్న, తదితర పంటలు ఉన్నాయని, వానాకాలం 2026 సీజన్ కి సంబంధించి యూరియా, 36026.4, డిఏపి 6092.4, ఎశిజూ 1282.6, ఎస్ఎస్పీ 851.07, అజూని 24776.2, రైతులకు అందించడం కోసం జిల్లా యంత్రాంగం ప్రణాళికలు సిద్ధం చేసుకున్నామని తెలిపారు, ప్రతి ఒక్కరూ ఇతర పంటల వైపు మొగ్గు చూపే విధంగా చర్యలు తీసుకోవాలని అందుకు అవగాహన కల్పించాలని ముందుగా సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు ఆదర్శంగా తీసుకొని ఇతరులకు దారి చూపాలని కలెక్టర్ తెలిపారు, మిల్లెట్స్, ఆయిల్ పామ్, ఇతర వాణిజ్య పంటలు వేస్తే రైతులకు అధిక లాభాలు వస్తాయని, ఆ విధంగా డీలర్లు సైతం వారికి అవగాహన కల్పించాలని అన్నారు, అధిక యూరియా వాడితే నేల సారవంతం పోతుందని తద్వారా రైతులకు నష్టమని, వివరంగా చెప్పాలన్నారు, నానో యూరియా పై ప్రత్యేక దృష్టి పెట్టి ముందుకు సాగాలని తెలిపారు, జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ మాట్లాడుతూ జిల్లాలో కల్తీ ఎరువులు విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుని పిడి యాక్ట్ నమోదు చేస్తామని, కావున అది గమనించి ప్రతి ఒక్కరూ నాణ్యమైన ప్రభుత్వం గుర్తించిన విత్తనాలు ఎరువులు మాత్రమే విక్రయించాలని సూచించారు, నకిలీ ఎరువులు విత్తనాల నివారణ నిమిత్తం జిల్లాలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేశామని, ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి నేతృత్వంలో ఈ కమిటీ విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు, ఏదైనా నకిలీ విత్తనాల ఎరువుల సమాచారం ఉంటే నేరుగా ఇన్స్పెక్టర్ హతిరామ్ 8712656920 నెంబర్లు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుదామని ఎస్పీ తెలిపారు, ఈ సమావేశంలో పాల్గొన్న వారికి అగ్రికల్చర్ ఏవోలు జావేద్, ఛాయా రాజ్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎరువులు, విత్తనాల వాడకం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సమావేశంలో పాల్గొన్న వివిధ సొసైటీల చైర్మన్లు డీలర్స్ వారి యొక్క సూచనలు సలహాలు అందించారు, ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారిని సరిత, డి సి ఓ వెంకటేశ్వర్లు, అన్ని విభాగాల సంబంధిత అధికారులు, సొసైటీ చైర్మన్లు, వ్యవసాయ శాఖ అధికారులు, సీడ్స్ ఫర్టిలైజర్ షాపులు యజమానులు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

**బినిర్ధవెల్లి సర్పంచ్ భాస్కర్ గౌడ్.ఘనంగా ప్రొ. జయశంకర్ బడి బాట కార్యక్రమం**




కేశంపేట, నేటి శుభోదయ:కేశంపేట మండలం నిర్దవెల్లి ప్రభుత్వ పాఠశాలలో గురువారం ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ ప్రజాప్రతినిధులు ఇంటింటికీ వెళ్లి విద్యార్థుల నమోదు, విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ




పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని వసతులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్య, మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు, డిజిటల్ తరగతులు వంటి సౌకర్యాలను తల్లిదండ్రులు వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి మంచి భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్య ప్రతి చిన్నారి హక్కు అని, ప్రతి పిల్లవాడు పాఠశాలకు రావడం సమాజ బాధ్యత అని అన్నారు. అనంతరం పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గ్రామ పాలకవర్గ సభ్యులు శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సఫూరా ఆమేర్, వార్డు సభ్యులు చంద్రయ్య, రమేష్ నాయక్, మంజుల, రిజ్వానాబేగం మోహిజ్, వెంకటమ్మ, మల్లయ్య, ఉపాధ్యాయులు రజిత, విజయ్ కుమార్, రవి, కృష్ణారెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్లు అనిత, ఈశ్వరమ్మ, సుదర్శన్, నాయకులు దిద్దెల జంగయ్య, రాజేందర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర సవరణలో ప్రతీ ఒక్కరూ పాల్గొనాలి

**టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**




నేటి శుభోదయ ,సంగారెడ్డి ప్రతినిధి :కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో లో చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ లో ప్రజలందరూ తప్పక పాల్గొనాలని సూచించారు టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి. సంగారెడ్డి మున్సిపాలిటీ లోని 24 వ వార్డులో పై ఏర్పాటు చేసిన ప్రత్యేక హెల్ప్ డెస్క్ కార్యక్రమం లో ఆమె పాల్గొని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమగ్ర సవరణ పై అపోహాలు వదిలేయాలని కోరారు. దీనివల్ల ఎవరి ఓటు హక్కు కోల్పోరని అన్నారు. రెండు చోట్ల ఓటు హక్కు ఉన్నవారికి ఒకటే దగ్గర ఓటు హక్కు పరిమితం అవుతుంది అన్నారు. సమగ్ర సవరణ వల్ల ఓటర్లలో జవాబుదారీతనం, పారదర్శకత పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హాఫీజ్, సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, కౌన్సిలర్ నవాజ్, సోహైల్, బబ్బు , సంగారెడ్డి తహాశీల్దార్ జైరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యతో విజయాల వైపు విద్యార్థులు

**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**షాద్‌నగర్‌లో విట్ జీ డాక్టర్స్ అకాడమీ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, బీఆర్ఎస్ శ్రేణులు**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 14:షాద్‌నగర్ పట్టణంలోని మహబూబ్‌నగర్ రోడ్డులో ఎస్‌బీఐ బ్యాంక్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన విట్ జీ డాక్టర్స్ అకాడమీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అకాడమీ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేసిన ఆయన, షాద్‌నగర్ ప్రాంత విద్యార్థులకు ఐఐటీ జెఈఈ, నీట్ వంటి పోటీ పరీక్షలకు నాణ్యమైన కోచింగ్ స్థానికంగానే అందుబాటులోకి రావడం ఎంతో సంతోషకరమని అన్నారు. ఇలాంటి విద్యాసంస్థలు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. స్థానిక విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విద్యాసంస్థ నిర్వాహకులు, విద్యార్థులు, పట్టణ కౌన్సిలర్లు పిల్లి శారద శేఖర్, జయలక్ష్మి కిషోర్, అనిత రఘునాథ్ యాదవ్, గౌస్ జానీ, పిన్నమోని గోపాల్, శివ ఎస్పీ, మాజీ కౌన్సిలర్ వెంకట్రాం రెడ్డి, నాయకులు నక్కల వెంకటేష్ గౌడ్, రవి యాదవ్, రామకృష్ణ, లంకాల రాఘవేందర్ రెడ్డి, భువనేశ్వర్ రెడ్డి, గుండు అశోక్, నవీన్, వెంకటేష్, శీలం శ్రీకాంత్, నార్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# బండి భగరథ్ ను వెంటనే ఫోక్సో కేసు మీద అరెస్టు చేయాలి

**- బండి సంజయ్ రాజీనామా చేయాలి- సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు**




ఖమ్మం, నేటి శుభోదయ ::: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రజాస్వామిక విలువలను, చట్టాన్ని, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్నారని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు పేర్కొన్నారు. గురువారం ఖమ్మం నగరంలో గల మాస్ లైన్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అత్యాచారాలను బహిరంగంగా సమర్థిస్తున్నారు. ధర్మం, దేశం అంటూ, మహిళలకు రక్షణ, గౌరవం అంటూ మాట్లాడే బీజేపీ నాయకులు, మంత్రులు తమ కోసం ధర్మాన్ని, దేశాన్ని, చట్టాన్ని అవహేళన చేస్తున్నారు. ధార్మిక సమావేశాలలో, హిందూ సమ్మేళనాలలో బండి సంజయ్ తన కొడుకు భగీరథ్ అరాచకాలను, అత్యాచారాలను, దౌర్జన్యాలను వెనకేసుక వస్తూ, రాజకీయ కుట్ర అంటూ, ఒక్కొక్కరి సంగతి చూస్తానంటూ రెచ్చగొడుతూ, విద్వేషం చిమ్ముతున్నారు. ధర్మరక్షణ, సనాతన ధర్మం, మహిళలకు గౌరవం అని మాట్లాడే బీజేపీ పరివారం ఈ విషయంపై నోరుమెదపకుండా, పరోక్షంగా అత్యాచారాలను సమర్థిస్తున్నారు. పోలీస్ అధికారులు, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ మైనర్ బాలిక అత్యాచారాలను కప్పిపుచ్చడానికి, నీరుకార్చడానికి శత విధాలా ప్రయత్నం చేస్తున్నది. బాధితురాలి మీద, కుటుంబం మీదనే 308 / సెక్షన్ 168 కింద తీవ్రమైన కేసు అన్యాయంగా కరీంనగర్ పోలీస్ స్టేషన్లో నమోదు చేశారు. బాధితురాలు అఘోరిస్తూ, విలపిస్తున్నా- బండి భగీరథ్ పై తగిన కేసు నమోదు చేయకుండా విచారణ పేరుతో సాగదీస్తున్నారు. బండి భగీరథ్ ను అరెస్టు చేయకుండా తమ అధికార రాజకీయాల పట్ల, అమాత్యుల పట్ల ప్రేమను, లొంగుబాటును ప్రదర్శిస్తున్నారు. ఇది చట్టాన్ని రక్షించాల్సిన వారు, చట్టాన్ని అధికారంలోని వారి చుట్టంగా మార్చారు. వెంటనే బండి భగీరథ్ను అరెస్టు చేయాలి. ఫోక్సో కేసు నమోదు చేయాలి. అతని ఇతర అరాచకాలు, దౌర్జన్యాలు, అత్యాచారాలపై విచారించి, కేసు నమోదు చేయాలి. చట్టాన్ని రక్షించాల్సిన కేంద్ర మంత్రి బండి సంజయ్ తన కొడుకు అరాచకాలను, అత్యాచారాలను వెనకేసుక రావడం భారత రాజ్యాంగ చట్టం ప్రకారం ప్రమాణం చేసిన దానికే విరుద్ధం. పైగా ప్రతీకారమంటూ, విద్వేషాన్ని రెచ్చగొట్టడం మరింత చట్ట ఉల్లంఘన. దీనికి బాధ్యత వహించి కేంద్ర హోం శాఖా సహాయ మంత్రి పదవికి రాజీనామా చేయాలి. ఈ కేసును నీరుగార్చే యత్నం చేయడం, బాధితురాలిపైనే 10 సం॥ల శిక్ష పడే, స్టేషన్ బెయిల్ రాకుండా పెట్టిన దుర్మార్గానికి పోలీసు అధికారులు, డీజీపీ నైతిక బాధ్యత వహించాలి. బాధితురాలిపై పెట్టిన కేసును విత్ డ్రా చేసుకోవాలి.

రేవంత్ రెడ్డి ఈ డ్రగ్ మాఫియా, అత్యాచారాల నేరస్థుల పట్ల సాచివేత వైఖరిని విడనాడాలి. కఠినంగా వ్యవహరించాలి. చట్టం ముందు అందరూ సమానులే అనే ధర్మాన్ని పాటించాలి. సామాన్యులకు ఒక న్యాయం, అమాత్యులకు మరొక పక్షపాత న్యాయం అమలు చేయడం సరికాదు. బాధితురాలికి సంఘీభావంగా, భగీరథ్ను అరెస్టు చేయాలని, బండి సంజయ్ రాజీనామా చేయాలని 14, 15 తేదీలలో అన్ని స్థాయిలలో నిరసనలు తెలియజేయాలని పార్టీ శ్రేణులను, ప్రజలను కోరుతున్నాము. మొక్క, వరి ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలి. ఎకరాకు 45 క్వింటాళ్ళ మొక్కజొన్న పండింది. కానీ ప్రభుత్వం ఎకరాకు 20 క్వింటాళ్ళు కొంటున్నది. ఇది అన్యాయం. అలానే గోనె సంచుల కొరతను నివారించలేదు. కొనుగోళ్ళు నత్తనడకన నడుస్తున్నాయి. రైతులు పంటలు ఆరబోసి, వర్షానికి తడిసి అంగోస పడుతున్నారు. కొందరు ఆందోళనతో ఆత్మహత్యల వైపు నెట్టబడుతున్నారు. అలానే వరి పంట కొనుగోళ్ళలో కూడా తీవ్ర జాప్యం జరుగుతున్నది. లోడింగ్, అన్ లోడింగ్, తూకాలలో కూడా నిర్లక్ష్యం కొనసాగి, గంటల, రోజుల తరబడి రైతులు నిరీక్షించాల్సి వస్తున్నది.

ప్రభుత్వం రైతు పంటను మొత్తం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. రైతు పంటనే శీఘ్రంగా తూకాలు వేయాలి. వారి బిల్లులు కూడా తక్షణమే చెల్లించాలి. గోనే సంచులు, హమాలీల కొరతను నివారించాలి. రైతు పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలి. అలానే తడిసిన మొక్క, వరి మొత్తం పంటలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనుగోలు చేయాలి. ఈ విలేకరుల సమావేశంలో మాస్ లైన్ నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు, సి.వై. పుల్లయ్య, జి. రామయ్య, ఆవుల అశోక్, సిహెచ్. శిరోమణి, ఝాన్సీ, శోభ, తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిపై అపోహాలు వద్దు.

-టీబీ నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత.--ప్రభుత్వ వైద్యాధికారి సూచన.



ఏన్మూరు, నేటి శుభోదయ::తెలంగాణ రాష్ట్రాన్ని క్షయ రహిత రాష్ట్రంగా మార్చేందుకు వైద్య సిబ్బందితోపాటు గ్రామీణ ప్రజలు సహకారం కావాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ అన్నారు. ఏన్కూర్ మండల పరిధిలోని లింగన్నపేట గ్రామాలలో టీబీ ముక్తా భారత్ అభియాన్ 2.0 కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.... క్షయ రహిత రాష్ట్రంగా మార్చేందుకు వైద్య సిబ్బంది ఎంతో కృషి చేస్తుందని, దీంతో ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న క్షయ నిర్ధారణ శిబిరాలు, పోర్టబుల్ ఎక్స్ రే సేవలను ఆయన వివరించారు. క్షయ వ్యాధిపై అపోహాలు లేకుండా అవగాహన కలిగి ఉండాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎవరైనా రెండు వారాల పైగా దగ్గు జ్వరం బరువు తగ్గటం రాత్రిపూట చెమటలు పట్టడం ,అలసట మేడ / చంక లో గడ్డలు, దగ్గుతో రక్తం రావడం చాతి నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా మందులు పరీక్షలు అందిస్తున్నామని ఇది పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని ఎవరూ దీనికి భయపడాల్సిన పనిలేదని తెలిపారు. టీబీ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో లింగన్నపేట సర్పంచ్ ప్రవీణ్ , సాయి, శ్రావణ్, నిఖిత, లలిత కుమారి ఆశా వర్కర్లు, కృష్ణవేణి, శారదా తదితరులు పాల్గొన్నారు.



## బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అల్లర్లు జరగకుండా శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు వివిధ కులాలు, మతాలకు చెందిన పెద్దలతో పీస్ కమిటీ సమావేశాలు

పరస్పర సహకారం, సామరస్యంతో పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి: జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.




నేటి శుభోదయ,సంగారెడ్డి ప్రతినిధి: బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా పీస్ కమిటీ సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాలలో పాల్గొన్న వివిధ కులాలు, మతాలకు చెందిన పెద్దలు, మత నాయకులు, ప్రజాప్రతినిధులకు పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసులకు సహకరించాలని సూచించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. జిల్లా నుండి ఎలాంటి పశువుల అక్రమ రవాణా జరగకుండా జిల్లా నలుమూలలా చెక్‌పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. డీఎస్పీ స్థాయి అధికారుల పర్యవేక్షణలో 24ఐ7 చెక్‌పోస్టుల నిర్వహణ కొనసాగుతుందని పేర్కొన్నారు.పండుగ సమయంలో ఎలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయరాదని, సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేయవద్దని, జిల్లా సైబర్ క్రైమ్ విభాగం ద్వారా సోషల్ మీడియాపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంటుందని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టరీత్య కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు, పోలీసు కంట్రోల్ రూమ్ నెంబర్ 8712656739 లేదా డయల్-100కు సమాచారం అందించాలని సూచించారు.జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి పోలీసులకు సహకరించాలని ప్రజలకు సూచించారు.

## శివశంపేటలో నిర్వహించిన సాధారణ మండల సమావేశం పాల్గొన్న చైర్పర్సన్ వైస్ చైర్మన్ అధికారులు



నేటి శుభోదయ,సంగారెడ్డి ప్రతినిధి: సదాశివపేట పురపాలక సంఘంలో నిర్వహించిన సాధారణ మండలి సమావేశం విజయవంతంగా ముగిసినది. సమావేశంలో మొత్తం 11 అజెండా అంశాలు ఆమోదించబడినవి.అందులో ముఖ్యంగా ఖజఖీ (ఖతీఝఅ జష్ఝశ్రీశ్రీవఅ్తవ ఖీబఅం) కింద స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణంతో పాటు 1 వీఔ సోలార్ ప్లాంట్ ఏర్పాటు ప్రతిపాదనకు మండలి ఆమోదం తెలిపినది.ఈ ప్రాజెక్ట్ ద్వారా పట్టణ ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు లభించడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి. అదేవిధంగా సదాశివపేటను స్పోర్ట్స్ హబ్‌గా అభివృద్ధి చేసే దిశగా ఇది ఒక కీలక ముందడుగుగా భావించబడుతున్నది.అలాగే సిద్ధాపూర్ ప్రాంత ప్రజలకు సమీపంలో మార్కెట్ సౌకర్యం అందుబాటులో లేకపోవడంతో, ఆ ప్రాంత ప్రజలు సమీపంలోనే నిత్యావసర వస్తువులు కొనుగోలు చేసుకునే విధంగా సిద్ధాపూర్ ప్రాంతంలో ప్రతి శుక్రవారం మార్కెట్ నిర్వహించేందుకు మండలి తీర్మానం చేసినది.




# కురవి తహసిల్దార్ కార్యాలయంలో వింత పోకడ..

సర్వే నెంబర్ ఉంటే సరిపోదు.. ఖాతా ఉంటేనే పట్టా!
కలెక్టర్‌కు చెప్పినా సరే.., తేల్చిచెబుతున్న రెవెన్యూ అధికారులు. 'భూభారతి' పరిష్కార వేదికల్లో అర్జీలు పెట్టుకున్నా తప్పని తిప్పలు




ఆవేదన వ్యక్తం చేస్తున్న కురవి మండల బాధిత రైతులు

కురవి / నేటి శుభోదయ :తాతముత్తాతల కాలం నుంచి సాగు చేసుకుంటున్న భూమి ఉంది. ప్రభుత్వ రికార్డుల్లో సర్వే నెంబర్ ఉంది. కానీ, ఆ భూమికి వారసత్వ పట్టా మార్పిడి చేయాలంటే మాత్రం తహసిల్దార్ కార్యాలయం నుంచి పొంతనలేని సమాధానాలు వస్తున్నాయి. "మీకు భూమి ఉండి, సర్వే నెంబర్ ఉన్నా మాకు సంబంధం లేదు.. కంప్యూటర్ లో భూభారతి ద్వారా ఖాతా నెంబర్ ఉంటేనే పట్టా చేస్తాం.., లేదంటే ఫైల్ పక్కన పడేస్తాం.., మీరు జిల్లా కలెక్టర్‌కు, ఆర్డీఓకు ఫిర్యాదు చేసినా మేము చేసేదేం లేదు" అంటూ కురవి తహసిల్దార్ కార్యాలయ అధికారులు తెగేసి చెబుతుండటంతో బాధిత రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు.

### కంప్యూటర్ లో చూపడం లేదని కొర్రీలు!

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 'భూభారతి' సమస్యల పరిష్కార కార్యక్రమంలో భాగంగా బాధిత రైతులు తమ భూ సమస్యలపై దరఖాస్తులు చేసుకున్నారు. దీనిపై స్పందించిన అధికారులు బాధితులకు నోటీసులు జారీ చేసి, అభ్యంతరాలు సేకరించి, క్షేత్రస్థాయిలో భూముల సర్వేలు కూడా నిర్వహించారు. అంతా సవ్యంగానే జరిగిందని భావిస్తున్న తరుణంలో, ఇప్పుడు తీరా పట్టా ఇచ్చే సమయానికి అధికారులు ఉల్టా మాట్లాడుతున్నారు. భూభారతి కంప్యూటర్ రికార్డుల్లో సర్వే నెంబర్, ఖాతా నెంబర్ చూపడం లేదనే నెపంతో దరఖాస్తులను పెండింగ్‌లో పెడుతూ కాలయాపన చేస్తున్నారు.

### రైతుల ప్రశ్న.. అధికారుల నిర్లక్ష్యం

"మాకు క్షేత్రస్థాయిలో భూమి ఉంది, సర్వే నెంబర్ ఉంది. మరి ప్రభుత్వ రికార్డుల్లో, భూభారతి కంప్యూటర్ లో మా వివరాలు ఎందుకు నమోదు కాలేదు దానికి బాధ్యులు ఎవరు" అని రైతులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. రెవెన్యూ అధికారుల తప్పిదాల వల్ల ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు కాకపోతే, దానికి తామెలా బాధ్యులమవుతామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ఎవ్వరికి పిర్యాదు చేసిన పర్వాలేదు..,

ఉన్నతాధికారులైన జిల్లా కలెక్టర్, ఆర్డీఓలకు ఫిర్యాదు చేసినా లాభం లేదంటూ కురవి రెవెన్యూ సిబ్బంది ఉక్కుం జారీ చేస్తుండటంతో, "ఇక మా బాధలు ఎవరికి చెప్పుకోవాలి?" అని రైతాంగం కన్నీరుమున్నీరవుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, క్షేత్రస్థాయి పరిశీలన ఆధారంగా భూభారతి రికార్డులను సవరించి, తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# అద్భుతాలు సృష్టించండి.. మిమ్మల్ని ఆపే వారే ఉండరు..

విద్యార్థుల భవిష్యత్తు నిర్మిస్తేనే మీకు భవిష్యత్తు..
షాద్ నగర్ మంచిర్యాంకుల పంట పండాలి..
నా అండ మీకు ఎప్పుడూ ఉంటుంది..
షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..
షాద్ నగర్ లో విట్జీ డాక్టర్స్ అకాడమీ, కళాశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే..



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 14:విద్యార్థులలో విజ్ఞానాన్ని వెలికి తీసి అద్భుతాలు సృష్టించండి..షాద్ నగర్ నియోజకవర్గం నుంచి ర్యాంకుల పంట పండించండి.. అప్పుడు మిమ్మల్ని ఎవరూ ఆపలేరు.. విద్యార్థుల భవిష్యత్తు నిర్మించడం పైనే మీ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది.. అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.షాద్ నగర్ పట్టణంలోని పాత జాతీయ రహదారిపై యమ్మీ బేకరి వెనుక భాగంలో విట్జీ డాక్టర్స్ అకాడమీ ఆధ్వర్యంలో బ్రిడ్జి జూనియర్ కళాశాల సీనియర్ జర్నలిస్టు మారం శ్రీనివాస్, ఇతర డైరెక్టర్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కళాశాలను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు.షాద్ నగర పరిధిలో మొదటిసారిగా ఐఐటీ జేఈఈ, నీట్, సి ఎ లలో శిక్షణ ఇస్తూ ముందుకు తీసుకు వస్తున్న ఈ కళాశాల ప్రారంభోత్సవానికి మంత్రి శ్రీధర్ బాబు రావాల్సి ఉండగా అనివార్య కారణాలవల్ల ఆయన కార్యక్రమం రద్దయింది. ఈ క్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కళాశాలను ప్రారంభించారు. అదేవిధంగా కళాశాలలో జేఈఈ, నీట్, సీఏలకు సంబంధించిన గదులను కూడా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల నిర్వహకులు ఆయనతోపాటు మున్సిపాలిటీ చైర్మన్ అగ్గనూరు బస్వం, వైస్ చైర్మన్ అందెమోహన్, పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్, కౌన్సిలర్ పెంటయ్య, చెంది తిరుపతిరెడ్డి, రఘునాయక్ తదితరులను సత్కరించారు.

### అక్షరంతోనే అభ్యుదయం. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ఆధునిక యుగంలో విద్యను మించింది ఏది లేదని, అక్షరంతోనే అభ్యుదయాన్ని సాధించవచ్చు అని, అద్భుతాలు సృష్టించవచ్చు అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. వీట్జీ కళాశాల ప్రారంభోత్సవం అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యలో మార్పులకు శ్రీకారం చుడుతూ అత్యాధునిక సదుపాయాలతో రాజధాని తరహాలో వివిధ ఉన్నత కోర్సులలో శిక్షణను ఇచ్చేలా కళాశాలను తీర్చిదిద్దడం సంతోషకరమని అన్నారు. విద్యా రంగంలో ఎక్కువ శాతం నారాయణ, చైతన్య లాంటి పేర్లు వినిపిస్తాయని, అలాంటిది స్థానికంగా కూడా విజ్ఞానవంతులైన అధ్యాపకులు ఎలాంటి కళాశాలలు ఏర్పాటు చేసి వాటికి దీటుగా ముందుకు నడిపించడం అభినందనీయమని అన్నారు. ఈ ప్రాంతంలో విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది వారి భవిష్యత్తును నిర్మించే దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచంలో విద్యను సాధిస్తే ఏమైనా సాధించవచ్చని నిరూపించిన అబ్దుల్ కలాం లాంటి వ్యక్తులను విద్యార్థులకు ఆదర్శంగా చూపాలని అన్నారు. కళాశాల నిర్మాణం, సదుపాయాలు బాగున్నాయని, ఫీజులు కూడా అందుబాటులో ఉన్నాయని ప్రశంసించారు. అధ్యాపకులు కష్టపడి ఒక్కసారి మంచి ఫలితాలను సాధించగలిగితే ఆ పేరు ఎప్పటికీ చిరస్థాయిగా ఉండిపోతుందని అన్నారు. మంచి ఆలోచనతో ఒక సంకల్పంతో ముందుకు వచ్చిన అధ్యాపకులు మంచి ఫలితాలు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. విద్యారంగానికి సహకారం అందించేటందుకు తాను ఎప్పుడు ముందుంటానని, ఇక్కడ కూడా నిర్వాహకులకు ఇలాంటి సహకారం అవసరమైన తన నుంచి లభిస్తుందని స్పష్టం చేశారు. పిల్లల చదువుల కోసం తల్లిదండ్రులు బంగారాలు అమ్మడానికి కూడా వెనకాడరని, అలాంటి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాల్సిన బాధ్యత అధ్యాపకుల పై ఉందని స్పష్టం చేశారు. అద్భుతమైన ఫలితాలతో షాద్ నగర్ కు గుర్తింపు తీసుకురావాలని కోరారు.

### అందుబాటులోకి శిక్షణ..

కళాశాల డైరెక్టర్ ,సీనియర్ జర్నలిస్టు మారం శ్రీనివాస్..

ఐఐటి, నీట్ వంటి వాటిలో శిక్షణ పొందేందుకు షాద్ నగర్ వాసులు, ముఖ్యంగా గ్రామీణ విద్యార్థులు ఎంతో దూరంలో ఉన్న హైదరాబాదుకు వెళ్లాల్సి వస్తుందని, అక్కడ హాస్టల్లో భోజనాలు పడక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కళాశాల డైరెక్టర్, సీనియర్ జర్నలిస్టు మారం శ్రీనివాస్ అన్నారు. అలాంటి విద్యార్థుల అవస్థలు గుర్తించి వారి కోసమే ఈ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. బయట మూడు నుంచి నాలుగు లక్షల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారని, ఇక్కడ మాత్రం కేవలం 1,30 వేలకే మెటీరియల్ తో సహా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు. మంచి ఫలితాలను అందించి షాద్ నగర్ వాసులలో కళాశాల పట్ల నమ్మకం కలిగిస్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే 150 అడ్మిషన్లు పూర్తి చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందె మోహన్, సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, రఘునాయక్, రాయికల్ శ్రీనివాస్, చంద్రశేఖర్, నల్లమోని శ్రీధర్, చిట్టెం దామోదర్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, ఎర్రోళ్ల అశోక్, పురుషోత్తం రెడ్డి, జితేందర్ రెడ్డి, ర్యాకల శ్రీను, కళాశాల డైరెక్టర్లు అధ్యాపకులు మారం చందు, మాజీ ఎంపీటీసీ చంద్రపాల్ రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.కళాశాల యజమాన్య సభ్యులు మారం శ్రీనివాస్ , ప్రభాకర్ రెడ్డి , ప్రవీణ్ , దేవేందర్ రెడ్డి , మారం చందు , శ్రీశైలం , యోగేందర్ , ఆంజనేయులు , అహ్మద్ పాషా, నవనీత తదితరులు పాల్గొన్నారు..

# గోదావరి పుష్కరాలకు ఘన ఏర్పాట్లు చేయాలి

: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 14,( నేటి శుభోదయ),భద్రాచలంలో జరిగే గోదావరి పుష్కరాలకు దేశ విదేశాల నుండి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఘన ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. భక్తులు గోదావరి స్నానం ఆచరించి శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకుని సౌకర్యవంతంగా ప్రయాణించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.గురువారం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం వసతి గృహంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య, ఐటీడీఏ పీవో బి.రాహుల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, సర్పంచ్ పూణేం కృష్ణ మరియు వివిధ శాఖల అధికారులతో కలిసి మంత్రి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పట్టణం, పరిసర ప్రాంతాలు, వార్డులు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, శానిటేషన్, రోడ్లు, విద్యుత్, లైటింగ్, కరకట్ట ప్రాంతాల్లో నర్సరీ ప్లాంట్ల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఇంటింటికి సేకరించే తడి, పొడి చెత్తను డంపింగ్ యార్డులకు తరలించి ఎరువులు, గ్యాస్ ఉత్పత్తి చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. చెత్తను రోడ్లపై వేస్తే జరిమానాలు విధించేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గోదావరి వరద ముంపు గ్రామాలను దృష్టిలో పెట్టుకుని ఇరిగేషన్ శాఖ షట్టర్ల మరమ్మతులు, జనరేటర్ల ఏర్పాటు చేపట్టాలని సూచించారు. దేవస్థానం ఈవో దామోదర్ రావు, ఆర్ అండ్ బి సి. నాగేశ్వరరావు, వ్యవసాయ అధికారి నవీన్ కుమార్, ఇరిగేషన్ డీఈ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ ధన్యాల వెంకటేశ్వర్లు, జిపి ఈఓ శ్రీనివాస్ మరియు ఇతర శాఖల అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 14 :నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తుందని మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు అన్నారు. గురువారం కొత్తూరు మండలంలోని మక్తగూడ గ్రామానికి చెందిన కాట్న జగదీశ్వర్ కు సీఎం సహాయనిధి నుంచి రూ. 33,000/- వేల చెక్కును మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు లబ్ధిదారునికి అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు సంజీవని లాంటిదన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల ఆరోగ్య శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం కింద నిధులు మంజూరు చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ రవణీల,మాజీ సర్పంచ్ రాందాస్ నాయక్, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దయ్యాల శ్రీను,నర్సింహా,మల్లేష్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ కొడుకు ను వెంటనే అరెస్ట్ చెయ్యాలి


పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 14 నేటి శుభోదయ :బండి భగీరథ్ ద్వారా లైంగికంగా వేధింపులకు గురైన మహిళా వారంరోజుల క్రితం న్యాయం చేయాలని హైదరాబాద్ లోని పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కిన పట్టించుకోని పోలీసులు తెలంగాణ సమాజం నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అయ్యాక పోక్సోకేసు నమోదు చేసిన పోలీసులు అరెస్టు చెయ్యకుండా అడ్డుపడుతున్న బండి సంజయ్ కొడుకుని కాపాడుకునేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నాడు అని పిడిఎస్యు రాష్ట్ర కార్యదర్శి ఎస్.అనిల్ అన్నారు.మహిళాకు న్యాయం జరగకుండా అధికార ప్రోత్బలంతో మ్యానేజ్ చేసేందుకు కృషి చేస్తున్న బండి సంజయ్ తన కొడుకు వైఖరి పట్ల నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.పోలీస్ లు పోక్సో కేసు నమోదు చేసినప్పటికీ నత్తనడక చేపడుతున్న విచారణ రాష్ట్ర ప్రభుత్వం యొక్క ద్వంద్వ వైఖరి తెలంగాణ సమాజం గమనిస్తోంది అని అన్నారు.చట్టం అందరికీ సమానమే అని మాట్లాడిన పాలకులు వారి పిల్లల విషయానికి వచ్చే అందరి వైఖరి ఒకే విధంగా ఉందని పేర్కొన్నారు.చట్టాలు పేద ప్రజలపై ప్రయోగిస్తారు తప్ప ఉన్నోళ్లకి వర్తించడం లేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు.సిట్ ఏర్పాటు చేసిన పోలీసులు హాజరుకావాలని కోరిన చట్టాన్ని గౌరవించకుండా తలదాచుకున్న బండి భగీరథ్ ను వెంటనే అరెస్ట్ చేసి విచారణ జరపాలని పిడిఎస్యు విద్యార్థి నేతలు డిమాండ్ చేశారు.ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ద్వంద్వ వైఖరి ప్రదర్శించకుండా నిష్పక్షపాతంగా సిట్ విచారణ జరిపేందుకు పోలీస్ లకు అధికారాలు ఇవ్వాలని తెలిపారు.చట్టం తన పని తాను చేసుకోవడానికి కేంద్ర సహాయశాఖ మంత్రి బండి సంజయ్ సహకరించాలని కోరారు.లేని పక్షంలో బాధిత మహిళకు అండగా ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నిజామాబాద్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కర్క గణేష్,ఎల్.అనిల్,జిల్లా ఉపాధ్యక్షులు వైష్ణవి,నసీర్,నితిన్,జిల్లా సహాయ కార్యదర్శి సృజన్,జిల్లా నాయకులు దీపిక,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా గోవులను తరలిస్తే చర్యలు తప్పవు

అక్రమ గో రవాణా జరిగితే పోలీసులకు సమాచారం అందించాలి
గో వద్ చేయవద్దుబక్రీద్ సందర్భంగా మత పెద్దలతో
కొత్తూరు సీఐ నర్సయ్య పీస్ కమిటీ సమావేశం



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 14 :గోవులను అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవని కొత్తూరు సిఐ నర్సయ్య చెప్పారు.ఈనెల 27న బక్రీద్ పండగ సందర్భంగా వివిధ మతాలకు చెందిన మత పెద్దలతో రెండు పీస్ కమిటీ సమావేశాలను వేరువేరుగా సిఐ నర్సయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ..అక్రమంగా తరలించే గోవులను పట్టుకునేందుకు చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని చెప్పారు. ఎవరైనా అక్రమంగా రవాణా చేస్తే పోలీసులకు సమాచారం అందించాలని కానీ చట్టాన్ని చేతిలోకి తీసుకొని వారిపై దాడి చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.అనంతరం ముస్లిం మత పెద్దలతో మాట్లాడుతూ..అక్రమ గో రవాణా గోవధ చేయవద్దని చెప్పారు.చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.పీస్ కమిటీ సమావేశంలో ఎమ్మార్వో ముంతాజ్ బేగం,భజరంగదళ్,విశ్వహిందూ పరిషత్,హిందూ వాహిని గోరక్షణ దళం,ముస్లిం మత పెద్దలు,ఖురేషి సిస్టం వారు,ఎస్సైలు సత్యశిల్లారెడ్డి, గోపాలకృష్ణ,సిబ్బంది, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు,ఈ పీస్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు.